అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 30-11-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 329
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
10 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల : 6.50

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

రైతు బంధు
ఎకరాకు ఏటా రూ. 16,000 కు పెంచబడుతుంది

కేసీఆర్ బీమా
దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ₹5 లక్షల బీమా

కేసీఆర్ భరోసా



రెసిడెన్షియల్ స్కూళ్లు
అగ్రవర్ణ పేదలకు
అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున

ఆసరా పింఛను
నెలకు ₹5,016కు పెంచబడుతుంది

భారత రాష్ట్ర సమితి

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

అసైన్డ్ భూములు
ఆంక్షలు ఎత్తివేత

గ్యాస్ సిలిండర్
అర్హులైన పేద కుటుంబాలకు ₹400 కే

సౌభాగ్యలక్ష్మి
₹3,000 నెలకు పేద మహిళలకు

కేసీఆర్ ఆరోగ్య రక్ష
ఆరోగ్య బీమా పరిమితి ₹15 లక్షలకు పెంపు

సొంత భవనాలు
మహిళా స్వశక్తి గ్రూపులకు

అన్నపూర్ణ పథకం
సన్నబియ్యం సరఫరా
రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి

పింఛన్ దివ్యాంగులకు
నెలకు ₹6,016 కు పెంపు

యూజీసీ అత్యుత్సాహం

ఆర్ఎస్ఎస్ నాయకుడి జయంతి శతాబ్ది ఉత్సవాలను జరపాలంటూ మహారాష్ట్ర యూనివర్శిటీలకు ఆదేశాలు

- యూజీసీ తీరుపై సర్వత్రా విమర్శలు

న్యూఢిల్లీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉండే బీజేపీ 'డబుల్ ఇంజిన్' సర్కార్.. విద్యా వ్యవస్థను కాషాయీకరించే ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. పాఠ్యాంశాలలో మార్పులు, చేర్పులు వంటి పనులతో ఇప్పటికే తన చర్యలను కొనసాగిస్తున్నది. రాజ్యాంగబద్ధ సంస్థలను తనకు అనుకూలంగా మలుచుకుంటున్నది. ఇలాంటి వివాదాస్పద చర్యలపై విద్యావేత్తలు, నిపుణుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. బీజేపీ తీరులో మాత్రం మార్పు కనిపించటం లేదు. తాజాగా, మహారాష్ట్రలోని యూనివర్సిటీలు, కాలేజీలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వివాదాస్పద ఉత్తర్వులు జారీ చేసింది. ఆరెస్సెస్ నాయకుడు దత్తాజీ దిదోల్కర్ జయంతి శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ఆదేశించింది. ఈ మేరకు 21న లేఖ రాసింది. అయితే, యూజీసీ అత్యుత్సాహంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆరెస్సెస్ విద్యార్థి విభాగం ఏబీవీపీ వ్యవస్థాపక సభ్యుడు కూడా అయిన దిదోల్కర్‌ను స్మరించుకోవడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు లేఖ రాసిన తర్వాత విద్యా సంస్థలకు యూజీసీ నుంచి ఆదేశాలు రావటం గమనార్హం.

శివసేన(యూబీటీ) అభ్యంతరం

యూజీసీ లేఖపై శివసేన (యూబీటీ) యువజన విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది. దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. యువసేన ముంబై యూనివర్శిటీ మాజీ సెనేట్ సభ్యుడు ప్రదీప్ సావంత్ మాట్లాడుతూ " జయంతి ఉత్సవాలను రాజకీయ పార్టీలు, ఆరెస్సెస్ వారి స్వంత నిధులతో చేయాలి. కాలేజీలు, యూనివర్సిటీలపై దీన్ని విధించకూడదు. ఈ కార్యక్రమం నాగ్‌పూర్‌లో జరగనుంది. అలాంటప్పుడు మహారాష్ట్రలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలకు లేఖలు ఎందుకు జారీ చేస్తారు?" అని ప్రశ్నించారు.

ఖనిజ బ్లాకుల వేలం ప్రక్రియ ప్రారంభం

న్యూఢిల్లీ : దేశంలో కీలకమైన, వ్యూహాత్మకమైన ఇరవై ఖనిజ బ్లాకులను మోడీ ప్రభుత్వం వేలం వేస్తోంది. ఈ ప్రక్రియకు సంబంధించిన టెండర్ పత్రాల అమ్మకం బుధవారం ప్రారంభమైంది. ఖనిజ బ్లాకులను రెండు దశలుగా ఆన్‌లైన్‌లో వేలం వేస్తారు. పునరుద్పాదక ఇంధనం, రక్షణ, వ్యవసాయ రంగాల అవసరాలకు ఈ ఖనిజాలు కీలకంగా ఉన్నాయి. వేలం వేసే ఖనిజ బ్లాకులు, వేలం నిబంధనలు, సమయం తదితర వివరాలు ఎంఎస్‌టీసీ వేలం వేదికలో పొందవచ్చునని గనుల మంత్రిత్వ శాఖ ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది. వేలం ద్వారా లభించే సొమ్మును ఆయా రాష్ట్రాలకు అందజేస్తారు. ఖనిజ బ్లాకుల వేలం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, దేశ భద్రత పెరుగుతుందని, భవిష్యత్తులో స్వచ్ఛమైన ఇంధనం కోసం చేసే ప్రయాణానికి మద్దతు లభిస్తుందని గనుల మంత్రిత్వ శాఖ వివరించింది. 'కీలక, వ్యూహాత్మక ఖనిజాలకు చాలా డిమాండ్ ఉంది. ప్రస్తుతం దిగుమతుల ద్వారా ఆ డిమాండ్‌ను తీర్చుకుంటున్నాం. దేశంలో ఖనిజాల లభ్యత తక్కువగా ఉంది. కొన్ని దేశాల్లో వాటి తవ్వకాలు, ప్రాసెసింగ్ తక్కువగా జరుగుతున్నాయి. దీంతో సరఫరాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లిథియమ్, గ్రాఫైట్, కోబాల్ట్, టిటానియం వంటి ఖనిజాలపై ఆధారపడిన సాంకేతికత భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో ఉపకరిస్తుంది' అని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

2030 నాటికి విద్యుచ్ఛక్తి స్థాపక సామర్థ్యంలో 50 శాతాన్ని శిలాజ యేతర వనరుల నుండి పొందాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీనివల్ల విద్యుత్ కార్లు, పవన-సౌర విద్యుత్ ప్రాజెక్టులు, బ్యాటరీ నిల్వ వ్యవస్థలకు డిమాండ్ ఏర్పడుతుంది. ఫలితంగా కీలక ఖనిజాలకు గిరాకీ వస్తుంది. మైనింగ్ నిబంధనల్లో సవరణలు చేయడం ద్వారా ప్రభుత్వం ఇటీవల 24 ఖనిజాలను కీలక, వ్యూహాత్మకమైనవిగా నోటిఫై చేసింది.

ఒకటిన్నర సంవత్సరాల శిశువుకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒకటిన్నర సంవత్సరాల వయసు కన్నా తక్కువ వయస్సు కలిగిన శివ్‌కన్యకు చేసిన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స విజయవంతమైనట్టు గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది డిసెంబర్‌లో గాంధీ ఆస్పత్రి ఈఎన్‌టీ విభాగం ఆధ్వర్యంలో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు పలు సర్జరీలు చేసిన వారిలో శివ్‌కన్యది చిన్న వయస్సు. ఆస్పత్రి పీడియాట్రిక్ విభాగంతో కలిసి ఈఎన్‌టీ వైద్యులు యూనివర్సల్ న్యూ బార్న్ హియరింగ్ స్క్రీనింగ్ కింద అతి చిన్న వయస్సులోనే ఈ లోపాన్ని గుర్తిస్తున్నారు. తద్వారా సాధారణ బడుల్లోనే ఇలాంటి పిల్లలు చేరేలా వారికి మాట్లాడటం, భాషను గుర్తించే పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నారు. సంగారెడ్డికి చెందిన శివ్ కన్య శస్త్రచికిత్స విజయంతం కావడం పట్ల ఈఎన్‌టీ విభాగం అధిపతి ప్రొఫెసర్, డాక్టర్ ఎ.శోభన్ బాబు, అనెస్తీషియా విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎ.మురళీధర్ వారి బృందాలకు, ఆడియాలజీ విభాగం సిబ్బంది కె.సాయి కిరణ్, కె.అనూషలకు సూపరింటెండెంట్ అభినందనలు తెలిపారు.

ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవచ్చు

- 'ఆరోగ్య' కార్మికులకు రక్షణపై పార్లమెంటరీ ప్యానెల్

న్యూఢిల్లీ : ఆరోగ్య కార్మికులకు చట్టపరమైన రక్షణ కల్పించే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవచ్చని పార్లమెంటరీ ప్యానెల్ తెలిపింది. కొన్ని సమయాల్లో బంధువులు, రోగుల సంబంధీకుల నుంచి హింసను ఎదుర్కొనే ఆరోగ్య కార్యకర్తలకు తగిన చట్టపరమైన రక్షణలను ప్రవేశపెట్టడాన్ని ప్రభుత్వం పరిగణించవచ్చని స్పష్టం చేసింది.ప్రతిపాదిత మూడు క్రిమినల్ చట్టాలను పరిశీలించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ నేతృత్వంలోని హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 115వ క్లాజ్ కింద నిబంధనలను ప్రవేశపెట్టాలని అభ్యర్థిస్తూ వివిధ వైద్య సంఘాలు సమర్పించిన మెమోరాండంపై చర్చించింది.

ఏ ఇతర వృత్తులలో కాకుండా, చికిత్స సమయంలో రోగులు మరణించిన సందర్భాల్లో ఆరోగ్య సంరక్షణ నిపుణులు రోగుల బంధువుల ద్వారా హింసాత్మక దాడులకు గురవుతారని ప్యానెల్ ముందు సమర్పించినట్టు కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. ఆరోగ్య సంరక్షణ సిబ్బందిపై ఇటువంటి హింసాత్మక దాడులు దేశవ్యాప్తంగా ప్రబలంగా ఉన్నాయనీ, ఆరోగ్య కార్యకర్తల ప్రయోజనాల కోసం కొన్ని చట్టపరమైన రక్షణలను అందించాల్సిన అవసరం ఉన్నదని వైద్య సంఘాలు కమిటీకి తెలిపాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తన ప్రతిస్పందనలో.. సాధారణ శిక్షా నిబంధనలు అందరికీ వర్తిస్తాయనీ, ఏ తరగతి వ్యక్తికి శిక్షా చట్టాలలో ఎటువంటి వ్యత్యాసం చూపబడదని పేర్కొన్నది. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని హోం మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. వైద్యులు, ఇతర ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం ప్రత్యేక సదుపాయం కల్పించడం వలన మీడియా వ్యక్తులు, న్యాయవాదులు, బ్యాంకర్లు, చార్టెడ్ అకౌంటెంట్లు వంటి ఇతర నిపుణుల నుంచి ఇలాంటి డిమాండ్లు తలెత్తవచ్చని హోం మంత్రిత్వ శాఖ గమనించింది.

ఓటేయనున్న సినీ ప్రముఖులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు సినిమాకు చెందిన ప్రముఖులు అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటును నగరంలోని పలు పాంతాల్లో వినియోగించుకోనున్నారు. జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ పోలింగ్ బూత్ 165లో మహేశ్‌బాబు, నమ్రత ,మంచు మోహన్‌బాబు, విష్ణు, లక్ష్మి, మనోజ్, పోలింగ్ బూత్ 164లో విజయ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, శ్రీకాంత్, ఎఫ్ఎన్‌సీసీ పోలింగ్ బూత్ 164లో జీవిత, రాజశేఖర్, పోలింగ్ బూత్ 160లో విశ్వక్‌సేన్, పోలింగ్ బూత్ 166లో దగ్గుబాటి రాణా, సురేశ్ బాబు ఓటు వేయనున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ పోలింగ్ బూత్ 149లో చిరంజీవి, సురేఖ, రాంచరణ్, ఉపాసన, నితిన్, ఎమ్మెల్యే కాలనీ పోలింగ్ బూత్ 157లో రవితేజ, ఓబుల్‌రెడ్డి స్కూల్‌పోలింగ్ బూత్ 150లో జూనియర్ ఎన్టీఆర్, ప్రణతి బీఎస్ఎన్ఎల్ సెంటర్ పోలింగ్ బూత్ 153లో అల్లు అర్జున్, స్నేహారెడ్డి ,అల్లు అరవింద్, అల్లు శిరీష్ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పోలింగ్ బూత్ 151లో నాగార్జున, అమల, నాగచైతన్య, అఖిల్, మణికొండ హైస్కూల్‌లో ప్రభాస్, అనుష్క, వెంకటేశ్, బ్రహ్మానందం, షేక్ పేట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రాజమౌళి, రమా రాజమౌళి, జూబ్లీహిల్స్ రోడ్ నెం.45 ఆర్థిక సహకార సంస్థలో అల్లరి నరేశ్, యూసఫ్‌గూడ చెక్‌పోస్ట్ ప్రభుత్వ పాఠశాలలో తనికెళ్ల భరణి తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

యుకో బ్యాంక్ (A Govt. of India Undertaking) Honours Your Trust — UCO BANK
5-8-600 నుండి 604, 1వ అంతస్తు, ముబారక్ బజార్, అబిడ్ సర్కిల్ బ్రాంచి, హైదరాబాద్-500 001. ఫోన్ నం: 040-23201404/23205756 & 23200294, ఐఎఫ్ఎస్ కోడ్: యుసిబిఎ 000 1441, www.ucobank.com Email: abidci@ucobank.co.in

తేది: 29.11.2023
అక్నాలెడ్జి డ్యూతో రిజిస్టర్డు

(రూల్-8(11))

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు)

ఏదైతే,
క్రింది సంతకందారు యుకొ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (నం.54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **27.09.2023** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత మెసర్స్ సునితా బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ.నం.5-2-184/63, సౌత్ సాహెబ్ నగర్ కలాన్, గాంధీనగర్ కాలనీ, వనస్థలిపురం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500070 మరియు: మెసర్స్ సునిత బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ/ యూనిట్: ఇ.నం.3-92/1, సర్వే నం.49, సదాశివ్ నగర్, నారపల్లి గ్రామం, హైదరాబాద్-88 (14410510000854)(శ్రీ సిద్దం సర్వేశ్వర్ రెడ్డి (డైరెక్టర్/ హామీదారు), శ్రీమతి సిద్దం సునీతా (డైరెక్టర్/ హామీదారు), శ్రీ గంట మహేశ్ రెడ్డి (హామీదారు), మిస్ మల్‌రెడ్డి మేఘన (హామీదారు) అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 18.09.2023నాటికి గాను రూ.2,52,50,818.21 పై.లు (రూపాయలు రెండు కోట్ల యాభై రెండు లక్షల యాభై వేల ఎనిమిది వందల పద్దెనిమిది మరియు ఇరువై ఒక పైసలు మాత్రమే)(31.08.2023 వరకు వడ్డీతో కలుపుకొని)లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మరియు/ లేదా హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత& సకలజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు 29 నవంబర్, 2023న స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారు మరియు సకల జనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, యుకో బ్యాంక్, అబిడ్ సర్కిల్ బ్రాంచికి మొత్తాలు 18.09.2023 నాటికిగల మొత్తాలు రూ.2,52,50,818.21పై.లు (రూపాయలు రెండు కోట్ల యాభై రెండు లక్షల యాభై వేల ఎనిమిది వందల పద్దెనిమిది మరియు ఇరువై ఒక పైసలు మాత్రమే)(31.08.2023 వరకు వడ్డీతో కలుపుకొని)లను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత/హామీదారు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ
తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. వద్ద ఎవి నగర్, ఫేజ్-1 వద్దగల ఆర్.సి.సి. రూఫ్‌తో 162.00చ.గ.లు లేదా 135.44చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం, ఫ్లింత్ ఏరియా: 960చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్), 960చ.అ.లు (మొదటి అంతస్తు), మొత్తం 1920చ.అ.లుతో సర్వే నం.34,35,44,46,47,48,49&50, ప్లాట్ నం.421 తూర్పు భాగంలోగల కొత్తగా నిర్మించిన భవనముగల ఆస్తి యొక్క మొత్తం భాగం.
సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.475, దక్షిణం: ప్లాట్ నం.420, పడమర: ప్లాట్ నం.421 పడమర భాగం యొక్క ఉత్తరం వైపు & ప్లాట్ నం.421 పడమర భాగం యొక్క దక్షిణ భాగం, ఉత్తరం: 30.00' వెడల్పు రోడ్డు.

సం/-
అధీకృత అధికారి, యుకో బ్యాంక్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 29.11.2023

ఫారం నం. ఐఎన్‌సి-26
(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసును ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రంకు మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన.
కేంద్ర ప్రభుత్వం, ఆగ్నేయ విభాగం వారి సమక్షంలో కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్-రూల్ (5) యొక్క క్లాజ్ (ఎ) విషయంలో
మరియు
కోరికంపెని ప్రైవేట్ లిమిటెడ్
(సిఐఎన్: యు72200టిజి2013పిటిసి087245)
విషయంలో
దీని రిజిస్టర్డు ఆఫీసు:
4వ అంతస్తు, కపిల్ టవర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, ఇండియా, పిటీషనర్
ఇందుమూలంగా సకలజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డు ఆఫీసును **"తెలంగాణ రాష్ట్రం"** నుండి **"మహారాష్ట్ర రాష్ట్రం"**కి మార్చుటకు కంపెనీకి వీలుగా **10 నవంబర్, 2023**న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద చేసిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలలో కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు ఆమోదం కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వంనకు కంపెనీ దరఖాస్తుచేయ ప్రతిపాదిస్తుంది.
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరైనా వ్యక్తికి ఏవేని ఆసక్తి కలిగియున్న వారు, **ఇన్వెస్టర్ కాంప్లెయింట్ ఫారం** నింపుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in)పై కాని డెలివర్‌చేయవచ్చును లేదా డెలివర్‌కు కారకులు కాగలరు లేదా దిగువ ఇవ్వబడిన పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి పద్నాలుగు (14) రోజుల్లోగా, **రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500 068**, తెలంగాణ వారికి అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలు చూపుతూ ఒక అఫిడెవిట్ ద్వారా మద్దతుగా అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా పంపించుటలో కారకులు కాగలరు.
చిరునామా: రిజిస్టర్డు ఆఫీసు: 4వ అంతస్తు, కపిల్ టవర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, ఇండియా

దరఖాస్తుదారు తరఫున
సం/-
రాజీవ్ ఛోప్రా
డైరెక్టర్
డిఐఎన్: 02215843
(బిల్డింగ్ 8, టవర్ బి, 1వ అంతస్తు, డిఎల్ఎఫ్ సైబర్‌సిటీ, ఫేజ్-2, గుర్గాం-122002 హర్యానా)

తేది: 28.11.2023
ప్రదేశం: గురుగ్రాం

ఫారం నం. ఐఎన్‌సి-26
(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసును ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రంకు మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన.
కేంద్ర ప్రభుత్వం, ఆగ్నేయ విభాగం వారి సమక్షంలో కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 యొక్క సబ్-రూల్ (5) యొక్క క్లాజ్ (ఎ) విషయంలో
మరియు
ప్రమతి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
(సిఐఎన్: యు72200టిజి1998పిటిసి029263)
విషయంలో
దీని రిజిస్టర్డు ఆఫీసు: 4వ అంతస్తు, కపిల్ టవర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇండియా, పిటీషనర్
ఇందుమూలంగా సకలజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డు ఆఫీసును **"తెలంగాణ రాష్ట్రం"** నుండి **"మహారాష్ట్ర రాష్ట్రం"**కి మార్చుటకు కంపెనీకి వీలుగా **10 నవంబర్, 2023**న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశం వద్ద చేసిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలలో కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు ఆమోదం కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వంనకు కంపెనీ దరఖాస్తుచేయ ప్రతిపాదిస్తుంది.
కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరైనా వ్యక్తికి ఏవేని ఆసక్తి కలిగియున్న వారు, **ఇన్వెస్టర్ కాంప్లెయింట్ ఫారం** నింపుట ద్వారా ఎంసిఏ-21 **పోర్టల్ (www.mca.gov.in)**పై కాని డెలివర్ చేయవచ్చును లేదా డెలివర్‌కు కారకులు కాగలరు లేదా దిగువ ఇవ్వబడిన పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి పద్నాలుగు (14) రోజుల్లోగా, **రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068**, తెలంగాణ వారికి అతని/ ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలు చూపుతూ ఒక అఫిడెవిట్ ద్వారా మద్దతుగా అతని/ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా పంపించుటలో కారకులు కాగలరు.
చిరునామా:
రిజిస్టర్డు ఆఫీసు: 4వ అంతస్తు, కపిల్ టవర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇండియా

దరఖాస్తుదారు తరఫున
సం/-
అజయ్ విజ్
డైరెక్టర్
డిఐఎన్: 08988088
(ప్రెస్టేజ్ ఆర్ఎంజెడ్ స్టార్ టెక్, టవర్ ఎ & బి, నెం. 138 ఇండస్ట్రియల్ లే అవుట్ కొరమంగల, హోసూర్ రోడ్, బెంగళూరు-560095

తేది: 28.11.2023
ప్రదేశం: బెంగళూరు

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ — ORIX
(గతంలో ఓయిస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పేరుగలది) (ప్రత్యామ్నాయంగా ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.94, మరోల్ కొ-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400 059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

(ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ లోన్స్‌ను పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతల రుణాలకు వారి సదరు ఆస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హామీచూపారు. ఆ విధంగా వారు సదరు రుణ ఒప్పందాల యొక్క నియమాలు& నిబంధనలను పాటించుటలో విఫలం చెందినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏ గా వర్గీకరించబడినవి. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ కు వారిచే బాకీయున్న మొత్తాలు, దిగువ పట్టికలో మరింత ప్రత్యేకంగా వివరించిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు వారి సదరు తేదీల నుండి వర్తిస్తూ, కాంట్రాక్చువల్ రేటున అవి చార్జిచేయబడతాయి.

క్ర. సం.	రుణ ఖాతా సం.	రుణం రకం	రుణగ్రహీతల పేరు	13(2) నోటీసు ప్రకారం బకాయి	నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్ వివరాలు
1	LN0000000012265	ఎస్ఎంఇ సెక్యూర్డ్ లోన్	మహ్మద్ అహ్మద్, 2. మెరాజున్నీసా, 3. మెసర్స్ షాలిమార్ టింబర్ డిపో	INR 75,57,761.92/-	23.11.2023	ఘౌసియా బాగ్, కార్వాన్, హైదరాబాద్, ఎ.పి.-500006 వద్దగల 543.00చ.గ.లకుగాను 180.00చ.గ.లు లేదా 150.50చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి మున్సిపల్ నం.13-5-41/14 యొక్క భాగం యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఇంటి భాగం, ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: ఇంటి భాగం.

ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ కు బకాయి మొత్తాలను వారి సదరు తేదీల నుండి కాంట్రాక్చువల్ రేటున దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొదలగువాటితో చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్మలను కోరబడుచున్నది. విఫలం చెందిన ఏడైతే, ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ కు బకాయివున్న మొత్తాల రియలైజేషన్‌చేయుటకు ఇందు పై పేర్కొన్న ఆస్తుల పై, సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను క్రింది సంతకందారు ప్రారంభిస్తారు. తదుపరి మీరు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద సదరు సెక్యూర్డ్ అసెట్‌ను అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా కాని బదిలీచేయుట నుండి నిషేధించబడినారు.

తేది: 23.11.2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్.

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ — CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS, Translating Dreams into Reality
బ్రాంచ్ ఆఫీసు : # 5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500092, మొబైల్: 7625079230
ఇ-మెయిల్: ghatkesar@canfinhomes.com (CIN : L85110KA1987PLC008699)

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత /సహ-ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.
సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

క్ర సం	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తుల వివరములు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది.
1)	శ్రీ పాముకుంట్ల రవిచంద్ర, తండ్రి : పి. సరసయ్య (దరఖాస్తుదారు) & శ్రీమతి పాముకుంట్ల సుగుణ, భర్త : పి. సరసయ్య (సహ-దరఖాస్తుదారు)	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి పరిధిలో, కొత్తపేట, మోహన్ నగర్, సర్వే నెం.లు.128, 130, 131లో ప్లాటు నెం.6లో, పడమర భాగంలో (మొత్తం 174.5 చ॥గ॥లు)లో 87.25 చ॥గ॥లు లేదా 72.94 చ.మీ॥ల భూమి అవిభాజ్యమైన వాటా కలిగి, 1500 చ॥అ॥లు ప్లింత్ ఏరియా నిర్మించిన ఆర్‌సిసి, బ్లాక్ నెం.1, మొదటి అంతస్తు, సెమి ఫినిష్డ్ ఇల్లు నందు 400 చ॥అ॥లు కార్ పార్కింగ్ స్పేస్ స్టిల్ట్ ఫ్లోర్ కలిగిన యావత్తు ఆస్తికు హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.1, దక్షిణం : 25 వెడల్పు గల రోడ్, తూర్పు : ప్లాటు నెం.6 తూర్పు భాగం, పడమర : ప్లాటు నెం.5.	31.08.2023	రూ. 63,31,615/- (అక్షరాలా అరవై మూడు లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)	28.11.2023
2)	శ్రీ ఎస్. విద్యాసాగర్, తండ్రి : రాజు మున్న స్వామి శ్రీగుమల & శ్రీ ఎస్. రాజు మున్న స్వామి, తండ్రి : శ్రీగుల అంతయ్య (సహ-దరఖాస్తుదారు-1) & శ్రీమతి గుండు షిరిల, భర్త : ఎస్. విద్యాసాగర్ (సహ-దరఖాస్తుదారు-2) & శ్రీమతి ఎస్. సుజాత, భర్త : ఎస్ రాజు మున్నస్వామి (సహ-దరఖాస్తుదారు-3) & శ్రీ ఎస్. విజయ్ భరద్వాజ్, తండ్రి : రాజు మున్న స్వామి శ్రీగుమల (సహ-దరఖాస్తుదారు-4)	షెడ్యూల్-1 : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మూసారాంబాగ్, మున్సిపల్ డోర్ నెం.16-11-150 (GHMC PTIN No 1061602247) లో ప్లింత్ ఏరియా 550 చ॥అ॥లులో 62.2 చ॥గ॥లు లేదా 51.83 చ॥మీ॥ల నందు ఉన్న ఎసిసి యావత్తు ఆస్తి. హద్దులు: ఉత్తరం : ఇంటి నెం.16-11-149, దక్షిణం : ఇంటి నెం.16-11-152, తూర్పు : లేన్, పడమర : 15-0 వెడల్పు గల రోడ్. షెడ్యూల్-2 : తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్, ముసారాంబాగ్, మున్సిపల్ డోర్ నెం. 16-11-152 వద్ద ఉన్న 66 చ॥గ॥లు లేదా 55.18 మీటర్లు నందు ఉన్న ఇల్లు యావత్తు ఆస్తి. హద్దులు : ఉత్తరం : రామయ్య గారి ఇల్లు, దక్షిణం : రోడ్, తూర్పు : రోడ్, పడమర : పబ్లిక్ రోడ్.	31.08.2023	రూ. 40,99,983/- (అక్షరాలా నలభై లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)	25.11.2023

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన బకాయి మరియు వడ్డీ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

తేది : 29.11.2023, ప్రదేశం : ఘట్‌కేసర్ — సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

COROMANDEL INTERNATIONAL LIMITED — Coromandel, murugappa
Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 CIN: L24120TG1961PLC000892
E-mail: investorsgrievance@coromandel.murugappa.com web: www.coromandel.biz Tel: 040-66997000 Fax: 040-27844117

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం.	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ల పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు నుండి	వరుస సంఖ్యలు వరకు	వాటాల సంఖ్య
1	CFL153559	సురీందర్ సింగ్ ఛాబ్రా& హెర్‌మోహిందర్ సింగ్ ఛాబ్రా	57086	286228003	286228064	62
2	CFL130660	మౌరీన్ అల్‌బెర్ట్స్	12998	6625413	6625712	300
3	CFL126889	ఘన్‌శ్యామ్ ఈశ్వర్‌భాయి పటేల్	5844	3585801	3586100	300
4	CFL127957	కిరిత్‌భాయి దహ్యాభాయి పటేల్	6958	3991069	3991368	300
5	H 000044	సునంద బాలకృష్ణ హెగ్డే& శ్రీ బానంపల్లి బాల కృష్ణ హెగ్డే	9806	5516761	5518560	1800
6	CFL103685	గీతా ఖండేల్‌వల్	9340	5311743	5311772	30
7	CFL135491	వెంకట త్రిమూర్తులు తలారి	18693	9674735	9675034	300
8	CFL124099	కౌస్తుభ్ ప్రభాకర్ వైశ్నవ్ & త్రిలోచన్ ప్రభాకర్ వైశ్నవ్	2935	2666551	2667450	900

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొన్న చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందితే పై పేర్కొన్న సదరు హక్కుదారుల పేరున డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.
పై సదరు ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయు సమయంలో ఉత్పన్నమయ్యే ఏవేని క్లెయింలు లేదా ఏదైనా నష్టానికి ఎవరికైనాను కంపెనీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
సం/-
బి. శన్ముగ సుందరం
కంపెనీ సెక్రటరీ& కంప్లైన్స్ ఆఫీసర్
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: నవంబర్ 29, 2023

నోటీసు — Global Agrigenetics

వ్యవసాయ శాఖ, సహకార మరియు రైతుల సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన ఆర్డర్ నంబర్. S. O. 2900(E) తేదీ: 24-10-2015 ప్రకారం, మేము ఈ క్రింది 100% నీటిలో కరిగే NPK మిశ్రమాన్ని విక్రయించాలనుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎరువులు (ద్రవ/ఘనీక రూపంలో).

నెం.	ఎరువులు పేరు	మొత్తం N(%)	మొత్తం P(%)	మొత్తం K(%)
1	19:19:19	19	19	19
2	13:00:45	13	00	45
3	12:61:00	12	61	00
4	05:00:36	05	00	36
5	32:00:00	32	00	00
6	18:46:00	18	46	00
7	00:52:34	00	52	34
8	11:11:08	11	11	08
9	07:21:00	07	21	00
10	06:00:18	06	00	18
11	08:08:08	08	08	08
12	12:41:08	12	41	08
13	03:18:35	03	18	35

విశిష్ట లక్షణాలు
1. 100% నీటిలో కరుగుతుంది.
2. ఉత్పత్తుల నాణ్యత మరియు దిగుబడిని మెరుగుపరుస్తుంది.
3. డ్రిప్ ఇరిగేషన్ మరియు ఫోలియర్ అప్లికేషన్ ద్వారా ఉపయోగించడానికి అనుకూలం.

ప్యాకింగ్: 100ml నుండి 5lts వరకు లభిస్తుంది.
పై గ్రేడ్‌ల సరఫరా మరియు విక్రయాలు 15 రోజుల తర్వాత జరుగుతాయి

GLOBAL AGREGENITICS INDIA PRIVATE LIMITED
(A Subsidiary of Nuziveedu Seeds Limited) Regd ఆఫీస్: Sy. నెం 51/LUU, బండ్లమైలారం, ములుగు (మం), సిద్దిపేట - 502336, తెలంగాణ, భారతదేశం

యుకో బ్యాంక్ (A Govt. of India Undertaking) Honours Your Trust — UCO BANK
5-8-600 నుండి 604, 1వ అంతస్తు, ముబారక్ బజార్, అబిడ్ సర్కిల్ బ్రాంచి, హైదరాబాద్-500 001. ఫోన్ నం: 040-23201404/23205756 & 23200294, IFS Code: UCBA 000 1441, www.ucobank.com Email: abidci@ucobank.co.in

తేది: 29.11.2023
అక్నాలెడ్జి డ్యూతో రిజిస్టర్డు

(రూల్-8(11))

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు)

ఏదైతే,
క్రింది సంతకందారు యుకొ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (నం.54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **27.09.2023** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత మెసర్స్ సునితా బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ.నం.5-2-184/63, సౌత్ సాహెబ్ నగర్ కలాన్, గాంధీనగర్ కాలనీ, వనస్థలిపురం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500070 మరియు: మెసర్స్ సునిత బేవరేజస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ/ యూనిట్: ఇ.నం.3-92/1, సర్వే నం.49, సదాశివ్ నగర్, నారపల్లి గ్రామం, హైదరాబాద్-88 (14410510000854)(శ్రీ సిద్దం సర్వేశ్వర్ రెడ్డి (డైరెక్టర్/ హామీదారు), శ్రీమతి సిద్దం సునీతా (డైరెక్టర్/ హామీదారు), శ్రీ గంట మహేశ్ రెడ్డి (హామీదారు), మిస్ మల్‌రెడ్డి మేఘన (హామీదారు) అనువారిని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 18.09.2023నాటికి గాను రూ.2,52,50,818.21 పై.లు (రూపాయలు రెండు కోట్ల యాభై రెండు లక్షల యాభై వేల ఎనిమిది వందల పద్దెనిమిది మరియు ఇరువై ఒక పైసలు మాత్రమే)(31.08.2023 వరకు వడ్డీతో కలుపుకొని)లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మరియు/ లేదా హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత& సకలజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు 29 నవంబర్, 2023న స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారు మరియు సకల జనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, యుకో బ్యాంక్, అబిడ్ సర్కిల్ బ్రాంచికి మొత్తాలు 18.09.2023 నాటికిగల మొత్తాలు రూ.2,52,50,818.21పై.లు (రూపాయలు రెండు కోట్ల యాభై రెండు లక్షల యాభై వేల ఎనిమిది వందల పద్దెనిమిది మరియు ఇరువై ఒక పైసలు మాత్రమే)(31.08.2023 వరకు వడ్డీతో కలుపుకొని)లను మరియు దానిపై వడ్డీని చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత/హామీదారు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ
తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్. వద్ద ఎవి నగర్, ఫేజ్-1 వద్దగల ఆర్.సి.సి. రూఫ్‌తో 162.00చ.గ.లు లేదా 135.44చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం, ఫ్లింత్ ఏరియా: 960చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్), 960చ.అ.లు (మొదటి అంతస్తు), మొత్తం 1920చ.అ.లుతో సర్వే నం.34,35,44,46,47,48,49&50, ప్లాట్ నం.421 తూర్పు భాగంలోగల కొత్తగా నిర్మించిన భవనముగల ఆస్తి యొక్క మొత్తం భాగం.
సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.475, దక్షిణం: ప్లాట్ నం.420, పడమర: ప్లాట్ నం.421 పడమర భాగం యొక్క ఉత్తరం వైపు & ప్లాట్ నం.421 పడమర భాగం యొక్క దక్షిణ భాగం, ఉత్తరం: 30.00' వెడల్పు రోడ్డు.

సం/-
అధీకృత అధికారి, యుకో బ్యాంక్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 29.11.2023

SUVEN LIFE SCIENCES LIMITED
Regd Off: 8-2-334, SDE Serene Chambers, 6th Floor, Road No. 5, Avenue 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India CIN: L24110TG1989PLC009713
Tel: 91 40 2354 1142 / 3311 / 3315 Fax: 91 40 2354 1152
email: investorservices@suven.com website: www.suven.com

కంపెనీ యొక్క వాటాదారులకు ప్రకటన

విషయం: (1) చెల్లించని/క్లెయిం చేయకుండా మిగిలిన డివిడెండ్స్ క్లెయించేయుటకు రిమైండర్.
(2) ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్) కంపెనీ యొక్క క్లెయించేయని ఈక్విటీ వాటాల బదిలీ.

ఐఇపిఎఫ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రీఫండ్) రూల్స్, 2016 ('ది రూల్స్')తో చదవగల కంపెనీల చట్టం, 2013 ('ది యాక్ట్')లోని సెక్షన్ 124(6) సవరణ ను నియమాలు అనుసరించి ఇందుమూలంగా ఈ ప్రకటన ఇవ్వబడుచున్నది.
వరుసగా ఏడు సంవత్సరాల కాలవ్యవధి కొరకు చెల్లించని/ క్లెయించేయకుండా మిగిలిన **ఆర్థిక సంవత్సరం 2016-17 కొరకు ప్రకటించిన ఇంటెరిం డివిడెండ్** మరియు సదరు డివిడెండ్ క్రింద అంతర్లీన ఈక్విటీ వాటాలు, రెండింటిని చట్టం మరియు రూల్స్‌లో ఏర్కొన్న విధానాన్ని అనుసరించి **మార్చి 07, 2024**న ఐఇపిఎఫ్ అథారిటీకి బదిలీ చేయవలసి ఉంది.
రూల్స్‌తో అనుసరించి, పై సదరు రూల్స్ ప్రకారం ఐఇపిఎఫ్‌కు ఎవరి వాటాలైతే, బదిలీచేయాల్సిన ఆస్కారం ఉన్నవో, అట్టి సంబంధిత వాటాదారులందరికీ కంపెనీ వ్యక్తిగతంగా నోటీసులను జారీచేసింది మరియు వారి సదరు క్లెయిం చేయని డివిడెండ్స్‌ను క్లెయించేసుకొనుటకు వారికి ఒక అవకాశం ఇస్తుంది. **ఫిబ్రవరి 29, 2024** వరకు సంబంధిత వాటాదారుల నుండి వాలిడ్ క్లెయింలు అందని విషయంలో, కంపెనీ సదరు చట్టం& రూల్స్ యొక్క అవసరాల దృష్ట్యా, ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే ఈ విషయంలో రూల్స్‌లోని నిర్ణీత విధానాలను పాటించుట ద్వారా 'ఐఇపిఎఫ్' అథారిటీకి సంబంధిత వాటాలు బదిలీచేస్తుంది. వాటాదారులు గమనించవలసింది ఏమనగా, ఐఇపిఎఫ్ అథారిటీకి వాటాలు బదిలీచేసిన తరువాత, ఇక మీదట వారు ఏవేని తదుపరి డివిడెండ్స్, తదుపరి ప్రయోజనాలు అన్నింటి విషయాలకు సంబంధించి ఐఇపిఎఫ్ అథారిటీతో సంప్రదించవలసి ఉంటుంది. కంపెనీ యొక్క చెల్లించని/క్లెయించేయని డివిడెండ్ పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.suven.com/unpaiddividend.aspx పై ఉంచింది.
సదరు రూల్స్ అనుసరించి ఐఇపిఎఫ్ అథారిటీకి బదిలీచేయు వాటాలు& క్లెయించేయని డివిడెండ్‌కు సంబంధించి కంపెనీవి తప్పుడు అబద్ధపు క్లెయిం అయి ఉండరాదని దయచేసి గమనించగలరు. అయితే, వెబ్‌సైట్.www.iepf.gov.in పై అందుబాటులోగల ఐఇపిఎఫ్-5 అను సిఫారసుచేసిన ఫారం నుండి వాటాలను మరియు డివిడెండ్స్‌ను సంబంధిత వాటాదారులు క్లెయించేసుకవచ్చునని దయచేసి గమనించగలరు మరియు భౌతిక కాపీని ఫారం ఐఇపిఎఫ్-5లో కోరిన పత్రాలతోపాటు కంపెనీ యొక్క నోడల్ అధికారికి పంపవలెను..
భౌతిక వాటాలను డిమాట్ విధానంలోకి మార్చమని (ఎలక్ట్రానిక్ మోడ్-ఇప్పటికే మార్చకపోతే) మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము మరియు మీ డిపితో ఇమెయిల్ ఐడి, సంప్రదించు నెంబరు మరియు పిన్ కోడ్‌తో బ్యాంకు యొక్క పాన్, బ్యాంకు ఖాతా నెం, ఎంఐసిఆర్ నెంబరు, పేరు మరియు చిరునామా అప్‌డేట్ చేయాలని కూడా మిమ్మల్ని కోరుతున్నాము. డివిడెండ్ యొక్క ఇసిఎస్ క్రెడిట్‌ను ఎంపిక చేసుకోండి. ఇది మీబ్యాంకు ఖాతాలోకి నేరుగా డివిడెండ్ మొత్తాలన సకాలంలో క్రెడిట్ చేయడానికి వీలు కల్పిస్తుంది.
సదరు విషయంలో ఏదేని ప్రశ్నలు మరియు రూల్స్ కొరకు దయచేసి సంప్రదించండి: కంపెనీస్ రిజిస్ట్రార్స్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్ (ఆర్‌టిఏ), కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, శ్రీమతి సి.శోభ ఆనంద్, డిపివి, కార్వీ సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి ఫైనాన్షియల్ జిల్లా, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032, టోల్ ఫ్రీ నెంబరు: 1800-309-4001, ఇమెయిల్ ఐడి: einward.ris@kfintech.com లేదా కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద క్రింది సంతకందారుని సంప్రదించవచ్చు,ఇమెయిల్: investorservices@suven.com

For Suven Life Sciences Ltd
సం/-
శ్రేనిక్ సోని
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: నవంబర్ 29, 2023

కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ — kotak
రిజిస్టర్డు ఆఫీసు: 27 బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051
రీజనల్ ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధ నోటీసు. క్రింది సంతకందారు కొటక్ మహీంద్ర లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 యొక్క అర్థంతో ఒక బ్యాంకింగ్ కంపెనీగా దీని రిజిస్టర్డు ఆఫీసు 27 బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051 వద్ద కలిగియుండి మరియు దీని బ్రాంచి ఆఫీసు అనునది దీని రీజనల్ ఆఫీసు 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 (ఇందు తదుపరి "ది బ్యాంక్/కెఎంబిఎల్/కెఎంబిఎల్"గా పేర్కొనబడును) వద్దనే కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నియామకం జరిపి దిగువ నోటీసును మీకు జారీచేయబడినది. సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింది నియమాలలో ఈ నోటీసు జారీచేయబడినది.

వినియోగదారులు/రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు, రుణఖాతా నం.లతోసహా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
రుణ ఖాతా సం. హెచ్ఎఫ్39508950; సిఆర్ఎన్ సం.688390636 1. శ్రీ మహేశ్ దేవ్‌నాని, తండ్రి శ్రీ చందన్‌మల్ దేవ్‌నాని, వేంకటేశ్వర హైట్స్, ఫ్లాట్ నం.101, ఇ.నం.4-1-77/బి-101, 1వ అంతస్తు, భారతి బ్లాక్, హెచ్ఎంటి నగర్, నాచారం, హైదరాబాద్-500076. మరియు: 1. శ్రీ మహేశ్ దేవ్‌నాని, కేరాఫ్ మెసర్స్ అల్ఫా ట్రేడర్& బ్యాగ్స్, షాపు నం.ఎల్‌బి-5, 6వద్ద, ఆర్.వి.కవసల్యా అనెక్స్, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, నాచారం, హైదరాబాద్-500076 (రుణగ్రహీత). 2. శ్రీ కుమార్ దేవ్‌నాని తండ్రి శ్రీ చందన్‌మల్ దేవ్‌నాని, వేంకటేశ్వర హైట్స్, ఫ్లాట్ నం.101, ఇ.నం.4-1-77/బి-101, 1వ అంతస్తు, భారతి బ్లాక్, హెచ్ఎంటి నగర్, నాచారం, హైదరాబాద్-500076 (సహ-రుణగ్రహీత).	డిమాండ్ నోటీసు తేది: 23-నవంబర్-2023, ఎన్‌పిఏ తేది: 16-నవంబర్-2023. పూర్తి బకాయి మొత్తాలు: 23-నవంబర్-2023 నాటికి రూ.42,45,134.56 పై.లు (రూపాయలు నలభై రెండు లక్షల నలభై ఐదు వేల నూట ముప్పై నాలుగు మరియు యాభై ఆరు పైసలు మాత్రమే).

తాకట్టుపై ఉన్న ఆస్తులు దిగువ విధంగా: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ క్రింద నాచారం గ్రామం యొక్క లక్ష్మి స్వార్ప్ కాలనీ వద్దగల సర్వే నం.208/1 లో "వేంకటేశ్వర హైట్స్"గా పేరుగల 3800చ.గ.ల విస్తీర్ణం పూర్తి ల్యాండ్‌నకుగాను 39చ.గ.ల సరాసరి విడదీయలేని భాగంతోపాటు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తోసహా ఇ.నం.4-1-77/1 ఆవరణలో భారతి బ్లాక్‌లోని మొదటి అంతస్తులో ఉమ్మడి ఏరియా& బాల్కనీతో కలిపి 1085చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో నం.4-1-77/బి-101 గల నివాసిత ఫ్లాట్ నం.101 ఇల్లు మొత్తం. ఫ్లాట్ కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్& ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్. ల్యాండ్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: 5200చ.గ.ల మిగతా ల్యాండ్, పడమర: సర్వే నం.208/1లో మిగతా ల్యాండ్.

తేది: 30.11.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
10 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల: 6.50
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం 30-11-2023
సంపుటి: 9 సంచిక: 329 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

ఆమెకు వేధింపులు
ప్రపంచవ్యాప్తంగా మూడో వంతు స్త్రీలకు ఇదే బాధ

- తమ జీవిత కాలంలో శారీరక, లైంగిక హింస : డబ్ల్యూహెచ్ఓ



వివరాలు 9లో..

నేడే పోలింగ్
7 గంటల నుంచి ఓటింగ్ షురూ

- 119 అసెంబ్లీ స్థానాలు...2,290 మంది అభ్యర్థులు
- 3,26,18,205 మంది ఓటర్లు
- భారీ బందోబస్తు
- నలుగురు పోలీస్ అధికారులపై వేటు
- దేగకన్నుతో ఎన్నికల సంఘం నిఘా




నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాల పోలింగ్‌కు సర్వం సిద్ధం అయ్యింది. బుధవారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఎన్నికల సామాగ్రితో సిబ్బంది పోలింగ్ స్టేషన్లకు చేరారు. గురువారం ఉదయం 5.30 గంటలకు రాజకీయపార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుంచి జనరల్ పోలింగ్ ప్రారంభమవుతుంది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బూత్‌ల్లో ఎంతమంది ఉంటే, వారందరూ ఓటు హక్కు వినియోగించుకొనే వరకు పోలింగ్ కొనసాగుతుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. 119 అసెంబ్లీ స్థానాలకు 2,290 మంది ...6లో

హరీశ్ తప్పుగా మాట్లాడితే...
ఆయనకే నోటీసులివ్వాలి కదా..?



- రైతుల్ని శిక్షిస్తే ఏం లాభం...?
- 88 సీట్లతో అధికారంలోకి రాబోతున్నాం
- బీజేపీకి 110 సీట్లలో డిపాజిట్ గల్లంతు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 9లో..

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు
తొలి క్యాబినెట్‌లోనే చట్టబద్ధత : టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి మంత్రివర్గ సమావేశంలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో, నాంపల్లి దర్గాలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ఆరు గ్యారంటీల కార్డు ఉంచి ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీనియర్ నాయకులు అంజన్ కుమార్ యాదవ్, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ...9లో

పల్లెకు పోదాం..ఓటేద్దాం
సొంతూళ్లకు ఓటరన్న...కిక్కిరిసిన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు

- విజయవాడ హైవేపై బారులు తీరిన వాహనాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు భాగ్యనగరం పల్లెబాట పట్టింది. హైదరాబాద్‌లో ఉంటూ స్వగ్రామంలో ఓటు ఉన్నవారు కుటుంబ సభ్యులతో కలిసి సొంత గ్రామాల బాట పట్టడంతో మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్‌స్టాండ్‌లతో పాటు సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. రైళ్లు, బస్సులు ప్రయాణీకులతో నిండి పోయాయి. ఎలాగైనా ఓటు వేయాలనే తపనతో రిజర్వేషన్ లేకున్నా ఇబ్బందులు పడుతూనే ఓటర్లంతా పల్లె బాట పట్టారు. ప్రయాణీకుల రద్దీని బట్టి అదనపు బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నప్పటికి నగరంలోని అన్ని ప్రధాన బస్ స్టేషన్లలో ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. సాధారణ రోజుల్లో ఎంజీబీఎస్ నుంచి 3,500 బస్సులు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు...9లో

గవర్నర్ ఏం చేస్తున్నారు?
రెండేండ్లుగా బిల్లులపై నిర్ణయమెందుకు తీసుకోలేదు?




- అధికారాలను దుర్వినియోగం చేయరాదు : కేరళ గవర్నర్‌పై సుప్రీం ఆగ్రహం

9లో..

ఉన్నత విద్యలో ముస్లింలు వెనుకంజ

- ఎస్సీ,ఎస్టీల కంటే పడిపోయిన విద్యారేటు : కేంద్రం నివేదిక


వివరాలు 9లో..

అన్నదాతలే నిర్ణేతలు!
ఐదు రాష్ట్రాల ఫలితాలను శాసించేది వారే

తెలంగాణ మినహా నాలుగు రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. తెలంగాణలో నేడు పోలింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో తలపడుతున్న పార్టీల తలరాతలను మార్చే శక్తి ఎవరికి ఉన్నదని ప్రశ్నించుకుంటే ఒకే ఒక సమాధానం వస్తుంది. అదే అన్నదాత. ప్రధాన రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో అధిక సంఖ్యలో ఉన్న రైతన్నకు ఫలితాలను ప్రభావితం చేసే సత్తా ఉంది. అదెలా అంటే...

నేతల తలరాతలు మార్చేదీ రైతన్నలే

ఎంఎస్‌పీ, ఆహారధాన్యాల సేకరణ విధానాలే కీలకం

వివరాలు 6లో..




ప్రధాన ఎన్నికల అధికారి
తెలంగాణ

ఎన్నికల రోజు కాదు.. సెలవు దినం

VOTE
బాధ్యతగా ఓటేసే పర్వదినం


ప్రియదర్శి, సినీ యాక్టర్

నేడే
తెలంగాణ శాసనసభ ఎన్నికలు,
పోలింగ్ : ఉ॥7.00 గం॥ల నుండి ప్రారంభం

మీ పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసా?

వివరాలకు స్కాన్ చేయండి
Voter Helpline App
electoralsearch.eci.gov.in
www.ceotelangana.nic.in లోని "Voter Sahaya Mithra" చాట్‌బాట్ ద్వారా తెలుసుకోండి

పోలింగ్ కేంద్రాల వద్ద మీ యొక్క గుర్తింపుకు పత్రాలు

ఎపిక్ కార్డు లేని ఓటర్లు ఈ క్రింది తెలిపిన ఏదైనా గుర్తింపు పత్రాన్ని తీసుకెళ్లవచ్చు.

1 ఓటరు గుర్తింపు కార్డు
2 ఆధార్ కార్డు
3 MNREGA జాబ్ కార్డ్
4 పాస్‌బుక్ బ్యాంక్ / పోస్టాఫీస్ వారు ఫోటోతో జారీచేసినవి)
5 హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్ కార్డు కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీచేయబడినది
6 డ్రైవింగ్ లైసెన్స్
7 పాన్‌కార్డు
8 స్మార్ట్ కార్డు కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీచేయబడినది
9 పాస్‌పోర్ట్
10 ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్
11 సర్వీస్ ఐడి కార్డు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ/పిఎస్‌యులు/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలచే ఉద్యోగులకు ఇవ్వబడిన కార్డు
12 MPs/MLAs/MLCs లకు జారీచేయబడిన అధికారిక గుర్తింపు కార్డు
13 యునిక్ డిసేబిలిటీ ఐడి

గమనిక : ఓటరు సమాచార స్లిప్ మరియు e-EPIC పోలింగ్ స్టేషన్‌లో గుర్తింపు ప్రూఫ్‌గా ఉపయోగించబడదు. అవి మార్గదర్శకత్వం కోసం మాత్రమే. పోలింగ్ బూత్‌లోకి సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.

కాల్ 1950 టోల్‌ఫ్రీ

ఓటు హక్కు ద్వారా పోరాడి రాజులవుతారో, అమ్ముడుపోయి బానిసలవుతారో
నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది - డా|| బి.ఆర్. అంబేద్కర్

చార్‌ధామ్‌లో అసలు విషయం..

"అపజయం అనాథ కాగా, విజయానికి తండ్రులు చాలా మంది"ని ఒక ఆంగ్ల సామెత! నవంబర్ 12 నుండి 28 వరకు పదిహేడు రోజులు కటిక చీకట్లో, అది పగలో రాత్రో తెలియకుండా కూలిన కొండల్లో, టన్నుల బండల మాటున మృత్యువుతో పోరాడి గెలిచారా కార్మికులు. తమతో పాటు ఆ కలుగులో ఇరుక్కున్న సోదర కార్మికుల్లో ఎందరు బతికున్నారో ఎందరు విగతజీవులుగా మిగిలారో తెలీదు వారికి. పొట్ట చేత పట్టుకుని బయల్దేరిన 8 రాష్ట్రాల వలస కార్మికులు వారు. వారంతా సజీవంగా బయటికి రావడమొకెత్తయితే తేగలగడం మరొక ఎత్తు. రకరకాల ప్రయత్నాలు చేసిన ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే.

ఎన్నికల క్యాంపెయిన్‌లో నిమగ్నమైయున్నా ఎప్పటికప్పుడు ప్రధాని తనకి ఫోన్ చేసి వాకబు చేస్తూనే ఉన్నారని ముఖ్యమంత్రి ధామి సెలవిచ్చారు. తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కార్మికులందరినీ రక్షించిన ఏజెన్సీలకు ధన్యవాదాలు చెప్పారు. యూపీకి చెందిన 8 మంది వలస కార్మికులు దాన్లో చిక్కుకున్నా, ఉత్తర ప్రదేశ్ సి.ఎమ్. గారికి బహుశా ఇతర 'దైవ' సంబంధ కార్యాలుండటం వల్ల, తమ పక్కనే ఉత్తరాఖండ్ ఉన్నా, హెలికాప్టర్లెక్కడం, ఫోన్‌లు చేసి వాకబు చేయడం వంటి ఇహపరమైన చర్యలు చేపట్టలేదు. మొదట పక్క నుండి, ఆ తర్వాత పై నుండి డ్రిల్లింగ్ చేపట్టినా మొత్తం తవ్వకం పూర్తిగాక నిషేధిత ర్యాట్ హోల్ డ్రిల్లింగ్ పద్ధతిలో మాన్యువల్ డ్రిల్లింగే ఉపయోగపడింది. అమెరికా నుండి తెచ్చిన ఆగర్ డ్రిల్లింగ్ యంత్రం విరిగిపోవడంతో ఇతర పద్ధతులన్నీ ఉపయోగించారు. ఆస్ట్రేలియా నుండి భూగర్భ టన్నెల్స్ నిర్మాణంలో నిష్ణాతుల్ని పిలిపించారు. మొత్తం మీద ఈ కృషి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది కావచ్చు. ఆ మేరకు వాటిని అభినందించాల్సిందే. కాని కీలక విషయం తమ తోటి కార్మికుల్ని కాపాడుకునేందుకు కార్మికులు మొక్కవోని దీక్షతో అహోరాత్రులూ చేసిన శ్రమ! గట్టు మీదున్న వారు యోగా చేయ మన్నారు. ధ్యానం చేయమన్నారు. దీపావళి ముందు రోజు నవంబర్ 12న లోనికి పోయిన వారు 17 రోజుల నిరీక్షణ తర్వాత సజీవంగా బయటికి రావడంతో ఆ కార్మికుల కుటుంబాల్లో నిజమైన దీపావళి వచ్చింది.

వేడుకల మధ్య అసలు విషయాలను విస్మరించకూడదు. నిన్న ఈ 41మంది కార్మికుల్ని బయటికి తేవడంలో ఒక దాంతో ఒకటి సహకరించుకుంటూ పని చేసిన ఓఎన్‌జీసీ, సట్లెజ్ జల్ విద్యుత్ నిగమ్, రైల్ వికాస్ నిగమ్, నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లకు నితిన్ గడ్కరీ ధన్యవాదాలు చెప్పారు. అవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలే. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీలు, సైన్యం అందరూ ప్రభుత్వ ఆధ్వర్యంలోని వారే.

హిమాలయాల్లో ఇంత భారీ నిర్మాణాలు జరపరాదన్నా ఈ 900 కి.మీ. చార్‌ధామ్ రోడ్డు నిర్మాణం చేపట్టడమే ఈ ప్రభుత్వం చేసిన తీవ్ర పొరబాటు. అన్ని రకాల పర్యావరణ ఆంక్షలను తోసిరాజని తలపెట్టిన చార్‌ధామ్ రోడ్డుతో భవిష్యత్‌లో మరిన్ని విలువైన మానవ జీవితాలు ప్రమాదంలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే పుణ్యక్షేత్రాల పేరున బీజేపీకి ఓట్లు రాలొచ్చేమోగాని పర్యావరణం నాశనమై, మానవ జీవితాలు ప్రమాదంలో పడ్తాయి.




అయితే ఈ నవయుగ ఇంజనీరింగ్ కంపెనీతో బీజేపీ నేతలకున్న బాదరాయణ సంబంధమేమిటో తెలియదు కానీ నాగపూర్ - ముంబయి సమృద్ధి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం ఈ నవయుగా ఇంజనీరింగ్ కంపెనీకే కట్టబెడ్తూ 2022లో మోడీ మొదటి దశ ప్రారంభోత్సవం చేశారు. ఉత్తర కాశీ టన్నెల్ కూలడానికి సరిగా 3 నెల్ల ముందు పెద్ద క్రేన్ సాయంతో పైకెత్తిన పెద్ద సిమెంట్ వయాడక్ట్ (దారి లాంటిది) పైన పడి 20 మంది కార్మికులు ఇంజనీర్లు చనిపోయారు. అయినా ఈ నవయుగా కంపెనీకే రిషీకేష్ - కర్న ప్రయాగ్ రైల్ మార్గ నిర్మాణం కూడా బంగారు పళ్ళెంలో పెట్టి అదే ఉత్తరాఖండ్ ప్రభుత్వం అందించింది. డబుల్ ఇంజన్ సర్కారా, మజా కానా? ప్రస్తుతం ఏ.పి.లో చంద్రబాబు, జగన్ రెడ్డిల మధ్య దోబూచులాడుతోంది ఈ నవయుగా కంపెనీ.

నెల్లూరులోని క్రిష్ణపట్నం పోర్టు చంద్రబాబు కాలంలో నవయుగ చేతిలోకిపోగా 2020లో కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని కాంపిటీషన్ కమిషన్ మొదట 75శాతం వాటా అదానీకి కట్టబెట్టి 2021లో మిగిలిన 25 శాతం వాటాతో సహా మొత్తంపోర్టు అదానీ పరమయ్యేలా చేసింది. కొందరు రాజకీయ నాయకుల పెట్టుబడిదారులను పెంచడం, ఆ పెట్టుబడిదార్ల నిధులతో లేదా నల్లడబ్బుతో బీజేపీని పోషిస్తున్న తీరు గమనిస్తున్నాం కదా! 'కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి!" అన్నట్లుగానే రూ. 12 వేల కోట్ల చార్‌ధామ్ ప్రాజెక్టులో ఒక భారీ ముక్క సంపాదించింది ఈ నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ. దాన్లోదే ఈ టన్నెల్ నిర్మాణం.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒక ఆశ్చర్యకరమైన విషయం చెప్పారు "ఈ ఘటన మాకు కనువిప్పు కల్గించింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు ఎదురుకాలేదు (2019లో ఇదే టన్నెల్‌లో మరో ప్రమాదం జరిగిన విషయం ఆయన 'మర్చిపోయి'నట్లున్నాడు) ఈ టన్నెల్‌పై సేఫ్టీ ఆడిట్ జరిపిస్తాం. సాంకేతికతను మరింత వినియోగించడం నేర్చుకుంటాం." కనీసం ప్రతి కి.మీ.కు ఒక ఎస్కేప్ రూట్ నిర్మించాలన్న దాన్ని ఈ నవయుగ కంపెనీ ఎందుకు అమలు చేయలేదో తేల్చమని అనేక మంది సైంటిస్టులు మొత్తుకుంటున్నారు. హిమాలయాల్లో ఇంత భారీ నిర్మాణాలు జరపరాదన్నా ఈ 900 కి.మీ. చార్‌ధామ్ రోడ్డు నిర్మాణం చేపట్టడమే ఈ ప్రభుత్వం చేసిన తీవ్ర పొరబాటు. అన్ని రకాల పర్యావరణ ఆంక్షలను తోసిరాజని తలపెట్టిన చార్‌ధామ్ రోడ్డుతో భవిష్యత్‌లో మరిన్ని విలువైన మానవ జీవితాలు ప్రమాదంలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే పుణ్యక్షేత్రాల పేరున బీజేపీకి ఓట్లు రాలొచ్చేమోగాని పర్యావరణం నాశనమై, మానవ జీవితాలు ప్రమాదంలో పడ్తాయి.

ఒక రోడ్ నిర్మాణమో, టన్నెల్ నిర్మాణమో జరిగేటపుడు, ముఖ్యంగా మానవ విషాదాల గురించి ఆలోచించేటపుడు ప్రభుత్వ రంగ ప్రాధాన్యత, ప్రయివేటు రంగ దుర్మార్గాలు ఈ సందర్భంగా గమనించడం అవసరం.

సంపాదకీయం



'ఆధునికతకు ఆద్యుడు గురజాడ'

తెలుగు భాషా సాహిత్యాలను, సామాజిక చైతన్యాన్ని గొప్ప ముందంజ వేయించిన సంస్కర్త-మహాకవి గురజాడ అప్పారావు. రాజు నుంచి రోజు కూలీ దాకా సమకాలీనులను అమితంగా ప్రభావితం చేసిన నవయుగ వైతాళికుడు. స్త్రీలను తొక్కిపెట్టే నాటి శిథిల సమాజంపై 'కన్యాశుల్కం' నాటకంతో అగ్నివర్షం కురిపించిన కలం యోధుడు గురజాడ. 'బ్రతికిచచ్చియు ప్రజలకెవ్వరు బ్రీతి కూర్చునో వాడే ధన్యుడు' అంటారు ఆయనే ఒకానొక సందర్భంలో! ఆయన రచనలూ నేటికీ సమకాలీనతను, ప్రాసంగికతను కలిగివుంటాయి. కేవలం 52 సంవత్సరాల జీవితంలోనే అనల్పమైన దార్శనికతతో కాలాన్ని ముందుకు నడిపిన ప్రతిభామూర్తి, కలం యోధుడు గురజాడ అప్పా రావు. దేశభక్తి, ఆధునిక కవిత్వం, ప్రేమ, స్త్రీ సంస్కరణ: సంఘ చైతన్యం-వంటివెన్నో ఉదాత్త వినూత్న భావాలను నిర్వచించి, నిర్వహించిన - కార్యకర్త గురజాడ. నెలలు నిండకుండానే పుట్టి (21-9-1862) షష్టి పూర్తి కాకుండానే క(పె)న్ను మూసి 30-నవంబర్ 1915 తెలుగుజాతి హృదయాల్లో శాశ్వతంగా జీవిస్తున్న ధన్యుడు గురజాడ. మరణించిన తర్వాతే జీవించడం మొదలు పెట్టాడు. సృజనాత్మకత- సాహిత్యభాషగా వాడుక భాషకై తపించిన గురజాడ సర్వ ప్రపంచ దేశాలు తమ దేశగేయంగా పాడుకొనే స్థాయిలో 'దేశమును ప్రేమించుమన్న' అంటూ దేశభక్తి గేయం (9 ఆగస్టు 1913లో) రాసారు.

1892లోనే కన్యాశుల్కం-1906లో కొండుభట్టీయం - రాసినా... వ్యవహారిక భాషోద్యమంకై బలమైన పోరాటం నాటి కాలం పండింతులపై చేసాడు. సాంప్రదాయ వాదుల్ని మట్టి కరిపించాడు. భిన్నకులాల సహపంక్తి భోజనం పెట్టించడం - కన్యలకన్నీటిని కన్యక-పూర్ణమ్మ గేయాల్తో తుడిచి పరామర్శిచి ముత్యాలసరాల మాలకట్టి.... "మీ పేరేమిటి" అంటూ దైవాన్ని ప్రశ్నించిన హేతువాది అతడు.. ఆధునిక కథకు "దిద్దుబాటు" జరిపి: సుభద్ర లాంటి పద్యకావ్యం రాయగలను అన్న భాషా శాస్త్రవేత్త గురజాడ...'మంచి అన్నది మాల అయితే, మాలనేన గుదున్' అని సామాజిక సంస్కరణకు గొంతిచ్చాడు.

'అలనాటి అగ్రేసర భాషా పండితులైన కాశీభట్ల బ్రహ్మయ్య, కాశీ కృష్ణమాచార్యులు, కొక్కొండ వెంకటరత్నం, వావిల కొలను సుబ్బారావు, కూచి నరసింహ, మోచర్ల రామచంద్రా రావులు జయంతి రామయ్య, వేదం వెంకట్రామ శాస్త్రి, పానుగంటి లక్ష్మీనరసింహ, కొమర్రాజీ లక్ష్మణరావు లాంటి కరుడు కట్టిన గ్రాంధిక భాషా వాదులు పన్నిన వ్యూహాలు ఛేదించుకొని ప్రజల భాషయైన వాడుక భాషకోసం గిడుగు రామ్మూర్తి నీడలో పోరాడిన మహా యోధుడు గురజాడ" అంటారు పురిపండా అప్పలస్వామి, సాంప్రదాయ కుటుంబంలో పుట్టి "దేవుళ్లారా మీ పేరేమిటి"? అని కథ రాయడం మామూలు విషయంకాదు. రాచరికపు హద్దులు బద్దలు కొట్టి రాజభక్తిని, దైవభక్తిని వీడి దేశభక్తి వరకు నడిపించిన దార్శినిక అక్షర యోధ గురజాడ అప్పారావు. రేపటి తరానికి నిత్య మార్గదర్శి, జన పక్షపాతి, అభ్యుదయ పథగామి.

(నేడు గురజాడ 108వ వర్ధంతి)

- తంగిరాల చక్రవర్తి, 9393804472

భారతదేశం-విస్తరిస్తున్న పేదరికం




ప్రభాత్ పట్నాయక్

భారతదేశంలో పేదరికం నికరంగా విస్తరించిన వైనాన్ని ఇటీవల జరిపిన బీహార్ కులగణన సర్వే వెల్లడించింది. అధికారం చెలాయించిన ఆయా పార్టీలు పేదరికం తగ్గిపోయిందని చెప్పినదంతా వాస్తవం కాదని ఈ సర్వే ధృవీకరించింది. ఈ అంశం మీద వామపక్ష పార్టీలు ఎప్పటి నుంచో మొత్తుకుంటూనే వున్నాయి. ఈ సర్వే ప్రకారం బీహార్‌లో 34.1 శాతం ప్రజానీకం కుటుంబ నెలవారీ ఆదాయం రూ.6 వేల కన్నా తక్కువగానే ఉంది. ప్రభుత్వం పెట్టుకున్న ప్రమాణం ప్రకారం చూసినా నెలకు రూ.6వేల కన్నా తక్కువ ఆదాయం వస్తూంటే అటువంటి కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు లెక్క. అయితే ఈ మధ్యకాలంలో ప్రభుత్వం దారిద్ర్యరేఖ ఊసే ఎత్తడం లేదనుకోండి. వేరే ఏదో ఒక అంతర్జాతీయ సంస్థ "బహుళ ప్రమాణ" దారిద్ర్యరేఖ అన్న భావనను ముందుకు తెచ్చింది. దానిని పట్టుకుని మన ప్రభుత్వాలు నాటకం ఆడుతున్నాయి. ఆ ప్రాతిపదిక ప్రకారం మనదేశంలో కేవలం 15 శాతమే దారిద్ర్యరేఖ కన్నా దిగువన ఉన్నారు! దరిద్రం అనేది ఒక్క బీహార్ సర్వే ప్రకారమే నిర్ధారించదగ్గది కాదనుకోండి. కాని ఆ సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం దారిద్ర్యం ఎంత ఎక్కువగా ఉన్నదంటే దానిని బట్టి దేశం మొత్తంగా దారిద్ర్యం విస్తరించిందని నిర్ధారించవచ్చు.

దారిద్ర్య రేఖ నిర్ధారణ కోసం రూ.6వేలు కుటుంబ ఆదాయం అనే ప్రమాణాన్ని ఎందుకు ఎంచుకున్నామో ఇప్పుడు చెప్పాలి. 2011-12 సంవత్సరానికి గాను గ్రామీణ భారతంలో రోజుకు తలసరి ఆదాయం రూ.29 కనీసం వచ్చేవారంతా దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నట్టే పరిగణించాలని ప్రభుత్వం నియమించిన టెండూల్కర్ కమిటీ సిఫార్సు చేసింది. 2011-12 నుంచి 2021-22 మధ్య కాలంలో వ్యవసాయ కార్మికులకు సంబంధించిన ధరల సూచీ 77.5 శాతం పెరిగింది. ఆ లెక్కన సవరించితే 2021-22 నాటికి రోజువారీ కనీస తలసరి ఆదాయ ప్రమాణం రూ.51.475 అవుతుంది. నలుగురు కుటుంబ సభ్యులు ఉంటారనుకుంటే అప్పుడు వారి కనీస కుటుంబ ఆదాయ ప్రమాణం రూ.6,177 అవుతుంది. అందుచేత ప్రభుత్వం నిర్ణయించుకున్న కనీస ప్రమాణాల ప్రకారమే చూసినా రూ.6వేలు కనీస కుటుంబ ఆదాయం అనేది సమర్థించుకోవచ్చు.

ఇక పట్టణ ప్రాంతాలవరకు చూస్తే ఈ కనీస ప్రమాణం బాగా ఎక్కువగానే ఉండాలి. అయినప్పటికీ మొత్తం గ్రామీణ, పట్టణ ప్రాంతాలను రెండింటినీ కలిపి రూ.6వేలు కనీస కుటుంబ ఆదాయ ప్రమాణంగా తీసుకుందాం. వాస్తవానికి ఇది దారిద్ర్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి చాలదు. ఉన్న వాస్తవ దారిద్ర్యం కన్నా తక్కువే ఉన్నట్టు చూపుతుంది. ఐనా మనం రూ.6వేలు ప్రమాణాన్నే ఎంచుకున్నాం. మనం లేని దరిద్రాన్ని ఉన్నట్టుగా అతిగా చిత్రిస్తున్నామంటూ మన మీద ఎవరూ విమర్శలు గుప్పించడానికి అవకాశం లేకుండా చేయడం కోసమే ఇలా చేస్తున్నాం.

అధికారంలో ఉండే ప్రభుత్వానికి ఉండే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని టెండూల్కర్ కమిటీ ఆ దారిద్ర్య రేఖ ప్రమాణాన్ని ప్రతిపాదించింది. మనం మరో కోణం నుండి ఈ విషయాన్ని పరిశీలిద్దాం. ప్రణాళికా సంఘం మొదట్లో గ్రామీణ భారతంలో పేదరికాన్ని నిర్ధారించడానికి తలసరి ఆహార ధాన్యాల లభ్యతను ప్రాతిపదికగా అంగీకరించింది. గ్రామాల్లో రోజుకు తలసరి 2200 కేలరీల కన్నా తక్కువ శక్తినిచ్చే ఆహారం మాత్రమే పొందగలుగుతున్నవారంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టేనని ఒప్పుకుంది. 2017-18లో జరిగిన జాతీయ శాంపిల్ సర్వే బట్టి చూస్తే ఆ ఏడాదిలో తలసరి రోజువారీ ఆదాయం రూ.70 కన్నా తక్కువ ఉంటే వారు 2200 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని కొనుగోలు చేయలేరు. ఆ లెక్కన కుటుంబంలో సగటున నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఆ కుటుంబ నెలసరి ఆదాయం రూ.8400 కన్నా తక్కువ ఉంటే వారు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు భావించాలి. 2017-18 నుంచి 2021-22 మధ్య కాలంలో వ్యవసాయ కార్మికుల ధరల సూచీ 21 శాతం పెరుగుదల నమోదు చేసింది. ఆ ప్రకారం లెక్కిస్తే కనీస కుటుంబ ఆదాయం నెలకు రూ. 10,164 కన్నా తక్కువ ఉంటే అట్టి కుటుంబాలన్నీ దారిద్ర్య రేఖకన్నా దిగువన ఉన్నట్టే. ఇక దానికన్నా పట్టణ ప్రాంతాలలో ప్రమాణం ఇంకా బాగా ఎక్కువగా ఉండాలి. ఐనప్పటికీ మనం ఎవరికీ విమర్శించే అవకాశం లేకుండా చేయడానికి రూ.6వేలు ప్రమాణాన్నే పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు కలిపి ఉమ్మడిగా తీసుకుంటున్నాం.

ఈ ప్రమాణం ప్రకారం చూస్తే బీహార్‌లో 64 శాతం ప్రజానీకం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు అక్కడ చేపట్టిన కులగణన సర్వే వెల్లడించింది. 2022-23 సంవత్సరానికి ఒక పెద్ద రాష్ట్రం అయిన బీహార్‌లో ఏకంగా 64 శాతం జనాభా దారిద్ర్యంలో మగ్గుతున్నారంటే అది ఎంత తీవ్రమైన విషయం!

ఒకవైపు ప్రభుత్వ అధికార ప్రతినిధులేమో దేశంలో జీడీపీ వృద్ధిరేటు పెరుగుతూ వుంటే చాలునని, దానివల్లనే అన్ని ఆర్థిక సమస్యలూ తీరిపోతాయని తెగ చెప్పుకుంటున్నారు. పైగా త్వరలోనే మన దేశ జీడీపీ 5 లక్షల కోట్ల డాలర్లకు చేరబోతోందని అదే సర్వరోగ నివారణి ఔతుందని పదే పదే డబ్బా కొట్టుకుంటున్నారు. కాని ఈ ప్రచారం ఎంత పనికిమాలినదో బీహార్ సర్వే వెల్లడించింది. బీహార్ సర్వే ఫలితాలనే దేశం మొత్తానికి గనుక వర్తిస్తే దేశంలో మూడింట రెండొంతుల జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు భావించాలి.

కొన్ని ఇతర సూచికలు సైతం మనదేశంలోని దారిద్ర్య తీవ్రతను నిర్ధారిస్తున్నాయి. ప్రపంచ ఆకలి సూచిక ప్రకారం 125 దేశాలను పరిశీలిస్తే వాటిలో మన దేశం ప్రజల ఆకలి తీర్చే విషయంలో 111వ స్థానంలో ఉంది. అటువంటి సర్వేలన్నీ అర్థం లేనివిగా పరిగణిస్తూ ప్రభుత్వం వాటిని పక్కన పెడుతోంది. బీహార్ కులగణన సర్వే వేరే అవసరం కోసం చేపట్టినా, అది దారిద్ర్య తీవ్రతను ధృవీకరిస్తోంది.

దేశ ఆర్థిక వ్యవస్థ విషయంలో బీజేపీ అనుసరిస్తున్న అర్థం లేని వైఖరిని ఈ చేదు వాస్తవాలు బట్టబయలు చేస్తున్నాయి. ఆర్థిక విషయాలలో బీజేపీ వాస్తవాలను కప్పిపెట్టే విధంగా ఎందుకు వ్యవహరిస్తోంది? బీజేపీ గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలను, అందునా ముఖ్యంగా ఆశ్రిత గుత్త పెట్టుబడిదారుల ప్రయోజనాలను నెరవేర్చే పనిలోనే ఉందన్న వాస్తవాన్ని ఇప్పుడు అందరూ గ్రహిస్తున్నారు. వాస్తవానికి అన్ని తరహాల ఫాసిస్టు రాజకీయ శక్తులూ ఇదే విధంగా ఉంటాయి. అయితే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ తన విధానాన్ని సమర్థించుకోడానికి " జీడీపీ వృద్ధి" మంత్రాన్ని జపిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధికి జీడీపీ వృద్ధి ఒక్కటే కీలకంఅని, ఆ వృద్ధి సాధించడానికి పెట్టుబడిదారులే కీలకం అని, అందునా గుత్త పెట్టుబడిదారులు మరీ కీలకం అని చెప్తోంది. అందుకోసమే ఆ గుత్త పెట్టుబడిదారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలనూ అందించడం అవసరం అని, అది కేవలం దేశ ప్రయోజనాల కోసమే చేస్తున్నాం అని చెప్పుకుంటోంది. ప్రపంచంలోనే అతివేగంగా జిడిపి వృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ముందుపీఠిన ఉందని గొప్పలు చెప్పుకుంటోంది. అటువంటి దేశంలో మూడింట రెండొంతుల జనాభా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారన్న వాస్తవం బీజేపీ వాదనల డొల్లతనాన్ని, మోసకారితనాన్ని బట్టబయలు చేస్తోంది.

మరి ఈ బహుళ ప్రమాణ దారిద్ర్య సూచిక సంగతేమిటి? ఈ సూచిక ఒక మేధోపరమైన గందరగోళం మీద ఆధారపడి రూపొందింది. ప్రతీ ఉత్పత్తి విధానంలోనూ పేదలుంటారు. ప్రతీ ఉత్పత్తి విధానంలోనూ వారు ప్రత్యేక తరహాలో ప్రవర్తిస్తారు. కాబట్టి ప్రతీ ఉత్పత్తి విధానానికీ దానికే ప్రత్యేకమైన ప్రాతిపదికను రూపొందిస్తేనే ఆ విధానంలోని పేదరికాన్ని నిర్ధారించగలుగుతాం. ఉదాహరణకు : భూస్వామ్య సమాజంలో పేద పిల్లలు ఆకలితో మాడుతారు. వారికి చదువు దూరం. పైగా చిన్న తనంలోనే శారీరక శ్రమలోకి బలవంతంగా ఈడ్చబడతారు. అదే పెట్టుబడిదారీ విధానంలో, ముఖ్యంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ విధానంలో బాల కార్మికులు ఉండరు. వారికి పేద పిల్లలు చదివే నాసిరకం స్కూళ్ళు అందుబాటులో ఉంటాయి. పేదలకు వైద్యం అందించే నాసిరకం ఆరోగ్య వ్యవస్థ అందుబాటులో ఉంటుంది. వారిదగ్గర నాసిరకం ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంటాయి. వాళ్ళ ఇళ్ళల్లో విరిగిపోయిన ఫర్నిచర్ ఉంటుంది. వారిలో చాలా మంది నేరాలు చేయడానికి తయారౌతారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికానికి, నేరాలకు సన్నిహిత సంబంధం ఉంటుంది. అందుచేత జైళ్ళలో మగ్గేవారిని మినహాయిస్తూ చేసే సర్వేలు వాస్తవ పరిస్థితుల్ని సంతృప్తికరంగా వివరించలేవు.

పిల్లలు స్కూళ్ళకి పోతున్నారా లేదా అన్న కొలబద్ద ప్రకారం ఒక భూస్వామ్య సమాజంలోని పేదరికాన్ని అంచనా వేయవచ్చు. కాని అదే ప్రమాణం అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజానికి వర్తించదు. అక్కడ చాలా నాసిరకంగా నడిచే స్కూళ్ళకు పేదపిల్లలు పోతారు. స్కూళ్ళకు పోతున్నారు గనుక వాళ్లు పేదరికాన్ని అధిగమించినట్టే అని అనుకోలేం. కాబట్టి పేదరికాన్ని ఆ సమాజపు ఉత్పత్తి విధానం బట్టి నిర్ణయించాలి. ఒక్కో ఉత్పత్తి విధానానికీ ఒక్కోవిధంగా ప్రమాణాలు ఉంటాయి. మన దేశం మాదిరిగా వివిధ ఉత్పత్తి విధానాలన్నీ కలగలిసిపోయి వున్న చోట ఇక కనీస ఆదాయం ఒక్కటే మనకి ఉన్న ప్రమాణం.

ఈ ఆదాయాన్ని లెక్కించడం కూడా అంత సులువేమీ కాదు. అందుచేత ఇతర ప్రమాణాలను తెరమీదకు తెచ్చారు. పోషకాహార లభ్యత అన్న ప్రమాణం అటువంటిదే. పోషకాహారస్థాయి దానంతటదే ఒక కీలకమైన అంశం అయినా, దారిద్ర్యాన్ని కొలవడానికి అది పరోక్షంగా ఉపయోగపడుతుంది. ఒక భూస్వామ్య వ్యవస్థలో స్కూలుకు పోకుండా బాలకార్మికుడిగా ఉన్న పిల్లవాడైనా, ఒక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థలో నాసిరకం స్కూల్లో చదువుతున్న పిల్లవాడైనా పేదరికంలో ఉంటే తగినంత పోషకాహారం అతడికి లభించదు. ఈ బహుళ ప్రమాణ పేదరిక అంచనాతో వచ్చిన సమస్య ఏమంటే అది పోషకాహార లభ్యత అన్న అంశానికి చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తుంది. అది నాసిరకం స్కూలా లేక ప్రమాణాలు ఉన్న స్కూలా అన్న తేడాను అది చూడదు. ఎలక్ట్రానిక్ వస్తువులు (స్మార్ట్ ఫోన్ లేదా ట్యాబ్ వంటివి) అందుబాటులో ఉన్నాయా లేవా అన్నదానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. ఈ ఎలక్ట్రానిక్ పరికరాలు పేదరికాన్ని తొలగించవు. మహా అయితే భూస్వామ్యవిధానం నుంచి పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం వైపు జరుగుతున్నమార్పుకు అవి సంకేతాలుగా ఉంటాయి అంతే.

ఇటువంటి అస్పష్టమైన ప్రమాణాలతో ఉన్న బహుళ ప్రమాణ దారిద్ర్యరేఖనే బీజేపీ సాధికారమైనదిగా ఎంచుకుంది. దాని ప్రకారమే దేశంలో జీడీపీ పెరుగుతున్నకొద్దీ పేదరికం ఆటో మేటిక్‌గా తగ్గిపోతోందని ప్రచారం చేసుకుంటోంది. ఇటువంటి తప్పుడు ప్రచారం ప్రభావంలో పడి కొట్టుకుపోయే వారి కళ్లు బీహార్ కులగణన సర్వే వెల్లడించిన వాస్తవాలతో తెరుచుకుంటాయని ఆశిద్దాం.

(స్వేచ్ఛానుసరణ)

పిల్లలు స్కూళ్ళకి పోతున్నారా లేదా అన్న కొలబద్ద ప్రకారం ఒక భూస్వామ్య సమాజంలోని పేదరికాన్ని అంచనా వేయవచ్చు. కాని అదే ప్రమాణం అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజానికి వర్తించదు. అక్కడ చాలా నాసిరకంగా నడిచే స్కూళ్ళకు పేదపిల్లలు పోతారు. స్కూళ్ళకు పోతున్నారు గనుక వాళ్లు పేదరికాన్ని అధిగమించినట్టే అని అనుకోలేం. కాబట్టి పేదరికాన్ని ఆ సమాజపు ఉత్పత్తి విధానం బట్టి నిర్ణయించాలి. ఒక్కో ఉత్పత్తి విధానానికీ ఒక్కోవిధంగా ప్రమాణాలు ఉంటాయి. మన దేశం మాదిరిగా వివిధ ఉత్పత్తి విధానాలన్నీ కలగలిసిపోయి వున్న చోట ఇక కనీస ఆదాయం ఒక్కటే మనకి ఉన్న ప్రమాణం.

ఒకవైపు ప్రభుత్వ అధికార ప్రతినిధులేమో దేశంలో జీడీపీ వృద్ధిరేటు పెరుగుతూ వుంటే చాలునని, దానివల్లనే అన్ని ఆర్థిక సమస్యలూ తీరిపోతాయని తెగ చెప్పుకుం టున్నారు. పైగా త్వరలోనే మన దేశ జీడీపీ 5 లక్షల కోట్ల దాలర్లకు చేరబోతోందని అదే సర్వరోగ నివారణి ఔతుందని పదే పదే దబ్బా కొట్టుకుంటున్నారు. కాని ఈ ప్రచారం ఎంత పనికిమాలినదో బీహార్ సర్వే వెల్లడించింది. బీహార్ సర్వే ఫలితాలనే దేశం మొత్తానికి గనుక వర్తిస్తే దేశంలో మూడింట రెండొంతుల జనాభా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు భావించాలి.

యువత చేతిలోనే పార్టీల భవితవ్యం!


నాదెండ్ల శ్రీనివాస్

నీళ్ల, నిధులు, నియామకాలు. ఈ మూడు లక్ష్యాలపై ఏర్పాటైంది తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి పదేళ్ల కావొస్తున్న తరుణంలో నియామకాల అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. తెలంగాణలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఈ సమస్యనే ప్రధాన అజెండాగా తీసుకున్నాయి. గత నెల రోజులుగా ప్రతిపక్షాలు సైతం ఇదే అంశంలో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. నేడు జరగనున్న పోలింగ్‌లోనూ నిరుద్యోగమే ప్రభావితం చేయనుంది. ఇప్పుడు యువతను ఆకట్టుకునే పనిలో ఎవరు ఛాంపి యన్ అవుతారనేది కీలకం? దాదాపు 80 వేల ఉద్యో గాలను భర్తీ చేస్తామని ఏడాది కిందట రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వరుస నోటిఫికేషన్లను టీఎస్పీఎస్సీ, పోలీసు నియామక మండలి విడుదల చేశాయి. ఈ క్రమంలో రెండు నెలల కిందట వెలుగు చూసిన టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారం నియామకాల ప్రక్రియను కీలక మలుపు తిప్పింది. దీని తర్వాత రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు నిరుద్యోగుల అంశం మీద ప్రభుత్వంపై గళమెత్తడం ప్రారంభించాయి.

కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించింది. జూన్ రెండు నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబరు17లోపు నియామకాలు పూర్తి చేసి, సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజస్ట్రేషన్ పోర్టల్ ఏర్పాటు, ప్రతి జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రయివేటు కంపెనీల్లో తెలంగాణ యువతకు 75శాతం ఉద్యోగాలు ఇలా వివిధ అంశాలతో డిక్లరేషన్ ప్రకటించింది. అయితే నిరుద్యోగుల డిక్లరేషన్ వెనుక ఓట్లు ఒక్కటే కాదు, నిరుద్యోగుల సమస్యలను ఎత్తి చూపాలనే అజెండా ఉంది. తెలంగాణ ఏర్పాటు వెనుక మూడు ఉద్దేశాలున్నాయనుకుంటే నిధులన్నీ నీళ్ల కోసమే ప్రభుత్వం ఖర్చు చేసింది. కానీ నియామకాలను పట్టించుకోలేదు. దీని వల్ల నిరుద్యోగ యువత ఆందోళనలో ఉన్న మాట వాస్తవం. వారికి భరోసా కల్పించడం కోసమే అంటూ తీసుకొచ్చిన యూత్ డిక్లరేషన్‌తో అన్ని పార్టీలు నిరుద్యోగులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటం రాజకీయంగానే వేడి రాజేస్తోంది. అసలు ఎందుకు ఇంతలా నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి? దీని వెనుక ఓట్లు సాధించాలనే వ్యూహం ప్రధానంగా కనిపిస్తోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ తరపున 2019లో జరిపిన సర్వే ప్రకారం 20 లక్షల మంది గ్రాడ్యుయేట్లు తెలంగాణలో ఉన్నట్లు సమాచారం. ఇప్పుడు ఆ సంఖ్య 25లక్షలకు చేరిందని రాజకీయ పార్టీల అంచనా. వీరితో పాటు ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ దశలో మరో ఐదు లక్షల మంది ఉంటారు. వీరిలో చాలా మంది కొత్తగా నమోదైన ఓటర్లే ఉంటారు. కనుక వారి ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీలు నిరుద్యోగుల అంశాన్ని ఎత్తుకున్నాయి.

రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2022 గణాంకాల ప్రకారం తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు 34 శాతంగా ఉంది. ఈ విషయంలో తెలంగాణ కంటే ఏపీ సహా 13 రాష్ట్రాలలో నిరుద్యోగ రేటు తక్కువగా ఉంది. తెలంగాణలో పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి నిరుద్యోగ రేటు 65 శాతంగా ఉన్నట్లు ఆర్బీఐ అంచనా వేసింది. అంతకు ముందు 2019-20 ఏడాదిలో 97 శాతంతో పోల్చితే ఇది తక్కువగా ఉంది. తెలం గాణ కంటే 16 రాష్ట్రాల్లో నిరుద్యోగ రేటు తక్కువగానే ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ 80,039 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు గతేడాది మార్చి 9న అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. మరో 11,103 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ఫైలుపై ఇటీవల కొత్త సెక్రటేరియట్ ప్రారంభోత్సవం రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేశారు. ప్రకటించిన 80,039 ఉద్యోగాలల్లో ఏ మేరకు భర్తీ చేశారన్నది ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన రాలేదు. 'ప్రభుత్వ రంగంలో 2లక్షల 20వేల ఉద్యో గాలు, ప్రయివేటు రంగంలో 22 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. గత తొమ్మిదేళ్లలో తెలంగాణను ఉపాధి కల్పనలో నంబర్ వన్ స్థానంలో నిలిపాం.నిరుద్యోగాన్ని పెంచి పోషించినందుకు కాంగ్రెస్, బీజేపీలే క్షమాపణలు చెప్పాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. టీఎస్పీఎస్సీలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం కారణంగా గ్రూప్-1 ప్రిలిమ్స్, ఎఈ, డిఎఓ పరీక్షలను రద్దు చేయగా మరికొన్ని పరీక్షలను ప్రభుత్వం వాయిదా వేసింది. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులందరూ అప్పట్లో భాగస్వాములైంది నియామకాల కోసమే. ఏండ్ల తర్వాత జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చినా లీకేజీ వ్యవహారంతో నియామకాలు సరిగా జరగలేదు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో ప్రతి నిరుద్యోగికి రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి అదీ అమలు చేయలేదు. తల్లిదండ్రులు అప్పులు తెచ్చి పిల్లలను కోచింగ్‌లకు పంపిస్తున్నారు. నిరుడు ప్రకటించిన ఉద్యోగ నియామక ప్రకటనల్లో దాదాపు 17వేల ఉద్యోగాలు పోలీసుశాఖవే ఉన్నాయి. నిరుద్యోగులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ బీఆర్ఎస్ వీరిని పూర్తిగా విస్మరించింది. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్రధాన పార్టీలకు నిరుద్యోగం ప్రధాన ఎజెండాగా మారింది. ఈ నేపథ్యంలో జరిగే ఎన్నికల్లో యువత ఓట్లే కీలకంగా మారే పరిస్థితి కనిపిస్తుంది. వారు ఎటువైపు మొగ్గుచూపుతారో వారినే విజయం వరించే అవకాశముంది.

సెల్ : 9676407140



'ప్రభుత్వ రంగంలో 2లక్షల 20వేల ఉద్యోగాలు, ప్రయివేటు రంగంలో 22 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. గత తొమ్మిదేళ్లలో తెలంగాణను ఉపాధి కల్పనలో నంబర్‌వన్ స్థానంలో నిలిపాం. నిరుద్యోగాన్ని పెంచి పోషించినందుకు కాంగ్రెస్, బీజేపీలే క్షమాపణలు చెప్పాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. టీఎస్పీఎస్సీలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం కారణంగా గ్రూప్-1 ప్రిలిమ్స్, ఎఈ, డిఎఓ పరీక్షలను రద్దు చేయగా మరికొన్ని పరీక్షలను ప్రభుత్వం వాయిదా వేసింది. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులందరూ అప్పట్లో భాగస్వాములైంది నియామకాల కోసమే.



గాజాలోని అల్లరి పిల్లల్లారా!
మీరుప్రతి రోజూ నా కిటికీ వద్ద
అరుపులూ కేకలతో నన్ను విసిగించేవారు!
నా బాల్కనీలోని పూలకుండీని పగులగొట్టి
ఉన్న ఒక్క పువ్వునూ పట్టుకుపోయారు!
అప్పుడు చిరాకుపడ్డా..
ఇపుడు దయచేసి తిరిగి రండర్రా!
ఎంతైనా గోల చేసుకోండి!
అన్ని కుండీలు పగులగొట్టుకోండి,
అన్ని పూలూ తెంపుకు పోండర్రా!
మీరు తిరిగి రండి!
అంతేచాలు!
తిరిగి రండర్రా

- ఖలీద్ జుమా (పాలస్తీనా కవి)

పోలింగ్‌పై డేగ కన్ను

- ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- గురువారం సాయంత్రం వరకు 144 సెక్షన్ : రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పరిధిలోని మూడు జిల్లాల్లో పోలింగ్‌పై పోలీసులు డేగ కన్ను వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని, భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా బయటకొచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు తదితర అంశాలపై బుధవారం సీపీ మీడియాతో మాట్లాడారు.

రాచకొండ పరిధిలో 8వేల నుంచి 9వేల మంది వరకు పోలీస్ సిబ్బందితోపాటు 25 కంపెనీల కేంద్ర బలగాలను రంగంలోకి దించామన్నారు. రాచకొండ పరిధిలో యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చేల్ మూడు జిల్లాల ఉండటంతో పోలింగ్ అనంతరం కట్టుదిట్టమై భద్రతతో ఈవీఎంలను తరలిస్తామని తెలిపారు. మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని, ఈవీఎంల తరలింపు సమయంలో మొదట కేంద్ర

రంగంలోకి కేంద్ర బలగాలు

బలగాలు ఉంటాయని, వారికి సహాయంగా సివిల్ పోలీసులు పని చేస్తారన్నారు. ప్రతి రూట్‌లో 20 మందికిపైగా పోలీస్ సిబ్బందిని ఉపయోగిస్తున్నామని తెలిపారు. 3411పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగుతుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీసీ టీవీ కెమెరాల నిఘా ఉందన్నారు. 30వ తేదీ సాయంత్రం వరకు 144 సెక్షన్ అమల్లో వుంటుందని, ఐదుగురు కంటే ఎక్కువ మంది గుమికూడొద్దన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమన్నారు.

మద్యం దుకాణాలు మూసేశారని, మంగళవారం సాయంత్రం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిని నుంచి రూ.2000వేల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని సీపీ చెప్పారు. మద్యం, డబ్బుల పంపిణీపై ప్రత్యేక నిఘా వేశామన్నారు. క్యూఆర్టీ బృందాలు, సివిల్, ఎస్ఓటీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ప్రత్యేక నిఘా వేశాయన్నారు. ఎప్పటికప్పుడూ పరిస్థితులను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా ఆందోళనకు దిగినా, బెదిరింపులు, ఒత్తిళ్లకు పాల్పడినా ప్రజలు డయల్ 100ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన సీపీ

అసెంబ్లీ పోలింగ్ సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఇబ్రహింపట్నం సీవీఆర్ కళాశాలలో చేపట్టిన భద్రతాఏర్పాట్లను సీపీ పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించినట్టు చెప్పారు. పలుచోట్ల ప్రత్యేక చెక్ పోస్టులుఏర్పాటు చేశామన్నారు. నగదు అక్రమ తరలింపును అడ్డుకోవడానికి చేపట్టినట్టు కమిషనర్ తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వదంతులు షేష్టించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు

వివాదాస్పద వ్యాఖ్యలపై ఎంపీడీవో ఫిర్యాదు



నవతెలంగాణ-కమలాపూర్

హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైనట్టు సీఐ సంజీవ్ తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి "నన్ను గెలిపిస్తే విజయోత్సవ యాత్రకు వస్తా.. ఓడిస్తే నా శవయాత్రకు రండి" అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దాంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఎంపీడీవో ఫిర్యాదు చేయడంతో కమలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన కింద కేసు నమోదు చేసినట్టు సీఐ సంజీవ్ తెలిపారు. మరోవైపు కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. విచారణ జరిపి నివేదిక అందించాలని రిటర్నింగ్ అధికారిని ఈసీ ఆదేశించింది.

మహ్మద్ అజారుద్దీన్‌పై కేసు నమోదు

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి..



నవతెలంగాణ - బంజారాహిల్స్

కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదైంది. ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోలిచౌకి బృందావన్ కాలనీ ఫ్లాట్ 100లో మంగళవారం సాయంత్రం మహ్మద్ అజారుద్దీన్‌తోపాటు మరికొందరు సమావేశం నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారంతో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు సమాచారం అందింది.

అధికారి అభిషేక్ తివారీ, ఫిల్మ్‌నగర్ పెట్రోలింగ్ అధికారులు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ.గణేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మహ్మద్ అజారుద్దీన్, డాక్టర్ మొహమ్మద్ ఖలీల్, సయ్యద్ అఫ్రోజ్, షౌకత్ అలీ, సయ్యద్ రషీద్ హుస్సేనీ, రెహమాన్, జునై ఖాసీం అక్కడే ఉన్నారు. 5 గంటల తర్వాత నిశ్శబ్ద సమయంలో నిర్వహించిన సమావేశంగా భావించి కేసు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

నిమ్స్ వైద్య బృందానికి మంత్రి కేటీఆర్ సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2009లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు వైద్య సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందాన్ని బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు బుధవారం సన్మానించి, వారు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేసీఆర్ చేసిన దీక్ష ఫలితంగా తెలంగాణ ఏర్పాటుకు బీజం పడిందని అన్నారు. ఆరోజు అమరన నిరాహార దీక్షను మొండిగా కొనసాగించడం వల్లనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని చెప్పారు. 11 రోజులపాటు కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించి అనేక సార్లు ఆందోళన చెందామని ఆయన ప్రాణానికి ముప్పు కలుగుతుందన్న భయాందోళన తమను వెంటాడేదని విషయాన్ని ఈ సందర్భంగా డాక్టర్లు ప్రస్తావించారు. ఒకవైపు ఆయన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మరోవైపు అప్పటి ప్రభుత్వ అధికారులు, పోలీసులు, ఉన్నతాధికారులు, కేంద్ర ప్రభుత్వ పెద్దల నుంచి వచ్చిన అనేక రకాల ఒత్తిడిలను తట్టుకోవడం తమకు ఒక సవాలుగా ఉండేదన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు శేషగిరి రావు, మంథ శ్రీనివాస్, దక్షిణ మూర్తి, అజితలకు మంత్రి కేటీఆర్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

పెద్దపల్లిలో రూ.31లక్షలు పట్టివేత

పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు బంధువుల ఇంట్లో మంగళవారం రాత్రి ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహించారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో విజయరమణరావుకు సంబంధించిన కుటుంబసభ్యులు ఆనందరావు ఇంటిపై దాడులు నిర్వహించి రూ.31లక్షలు పట్టుకున్నారు. ఈ డబ్బు ఓటర్లకు పంచేందుకు దాచారని ప్రాథమిక నిర్ధారణకు రావడంతో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. నగదును పెద్దపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలించారు.

కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని తిరుపతిలో మొక్కులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తిరుమలలో ఏపీ బీఆర్ఎస్ నేత ఆర్కట్ కృష్ణ ప్రసాద్ మొక్కులు మొక్కారు. బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ ఆదేశానుసారం పార్టీ శ్రేణులు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు మొక్కారు . ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గురువారం జరగనున్న ఎన్నికల్లో తెలంగాణలో స్థిరపడ్డ ఆంధ్ర ప్రాంత ప్రజలు, తెలంగాణ ప్రజానీకం యావత్తు బిఆర్ఎస్ పార్టీకి తప్పకుండా మద్దతు తెలిపి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి : ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విచ్చలవిడి దోపిడీ, నిరంకుశత్వం పోవడానికి బీఆర్ఎస్‌ను ఓడించాలని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం చేసుకునే దిశగా కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తమ ఆకాంక్షలు నెరవేరక ఇబ్బందుల పాలయ్యారని తెలిపారు.

ఏజెన్సీలో హై అలర్ట్

- యాక్షన్ టీం కదలికల నేపథ్యంలో.. డ్రోన్ కెమెరాలు
- ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లో జల్లెడ





నవతెలంగాణ-వెంకటాపురం

తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో ఏజెన్సీలో హై అలర్ట్ నెలకొంది. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టారు. ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో విస్తృత తనిఖీలు జరుపుతున్నారు. తెలంగాణ ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏజెన్సీలోకి మావోయిస్టు యాక్షన్ టీం ప్రవేశించిందని నిఘా వర్గాల సూచనలతో ఎటువంటి అవాంఛనీయ సంకటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. యాక్షన్ టీం కదిలికలపై నిఘా పెట్టారు.

తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాలపై పోలీసులు డేగ కన్ను వేశారు. ప్రధాన రహదారులపై నిత్యం ఏదో ఒకచోట పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాల నుంచి మావోయిస్టులు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం చేశారు. భద్రాద్రి జిల్లా చర్ల మండలం పూసుకుప్ప అటవీ ప్రాంతాల్లో మంగళవారం రాత్రి సమయంలో మావోయిస్టులు ధాన్యం లారీని దగ్ధం చేసిన విషయం విదితమే. ఇది మావోయిస్టు పార్టీ యాక్షన్ టీం పని అని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెంతోపాటు ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ములుగు జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం ఆదేశాల మేరకు.. ఎటునాగారం ఏఎస్పీ సంకీర్త్ సూచనల మేరకు వెంకటాపురం సీఐ ఆధ్వర్యంలో వెంకటాపురం, వాజేడు, పేరూరు ఎస్ఐలు ఆర్.అశోక్, వెంకటేశ్వర్లు, రమేష్ తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వాహనదారుల లైసెన్సులు, ఆధార్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఎన్నికల సందర్భంగా పోలీసు శాఖ అన్ని రకాల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.

ప్రత్యేక దృష్టి

తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఏజెన్సీ మావోయిస్టు ప్రాంతం ములుగు జిల్లాలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ప్రత్యేక దృష్టి పెట్టారు. జిల్లాలో 307 పోలింగ్ కేంద్రాలు, 202 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయి. వీటిలో సాధారణ, సమస్యాత్మక, మావోయిస్టు ప్రభాత ప్రాంతాలుగా గుర్తించారు. ఇప్పటికే 19 కంపెనీలకు చెందిన 1300 మంది సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్‌ఫోర్సు బలగాలను రప్పించారు. జిల్లాకు చెందిన 650 మంది హెూంగార్డులతోపాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 300 మంది హెూంగార్డులు, 78 మంది వివిధ రకాల ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గ్రేహౌండ్స్, జిల్లా స్పెషల్ పార్టీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ రిజర్వ్ పార్టీలను సిద్ధం చేశారు.

నాలుగు రోజులు వర్షసూచన

- పోలింగ్‌కు ముందు టెన్షన్
- వాతావరణ శాఖ హెచ్చరిక

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధిత యంత్రాంగం సన్నాహాలు పూర్తి చేసింది. కొన్ని గంటల్లో పోలింగ్ జరగనుంది. ఇక ఓటింగ్ మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికే ఆయా పార్టీలు భారీస్థాయిలో ప్రచారం చేశాయి. ఓటింగ్‌పై ఎవరి అంచనాల్లో వారికి ఉన్నాయి. ఈ సమయంలో ఊహించని రీతిలో వాతావరణ శాఖ కుండబద్దలు కొట్టింది. షాక్‌కు గురయ్యే వార్త చెప్పింది. అల్పపీడనం కారణంగా తెలంగాణలో పలుప్రాంతాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది.

రాష్ట్రంలో నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు అధికారులు హెచ్చరికలు జారీచేశారు. తాజా సమాచారంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకింత ఆందోళన చెందుతున్నాయి. వానలు పడి.. పోలింగ్ సరిగ్గా జరగపోతే పరిస్థితి ఏంటనే విషయమై టెన్షన్ పడుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు వస్తాయోనని పార్టీలు భయాందోళనకు గురవుతున్నాయి.

పది జిల్లాల్లో...

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం వాయు గుండంగా బలపడనున్నట్టు సమాచారం. బంగాళాఖాతంలో వాయవ్య దిశగా పయనించి 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే పరిస్థితి ఉందని ఉన్నట్టు తెలియజేసింది. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో భారీగా వానలు పడతాయని కూడా అధికారిక సమాచారం. ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి సంగారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, నల్లగొండ, భద్రాద్రి-కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు వర్ష సూచన ఉన్నట్టు వాతావరణ శాఖ బుధవారం ప్రకటించింది.

సాగునీటి శాఖ కొత్త కార్యదర్శిగా స్మితాసభర్వాల్

- నేడు రజత్‌కుమార్ ఉద్యోగ విరమణ
- ఈఎస్ఎఫ్‌టీ కార్యదర్శిగా శాంతికుమారి
- సర్కారు జీవో జారీ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ సాగునీటిపారుదల అభివృద్ధి,ఆయకట్టు శాఖ కార్యదర్శిగా సీఎంవో కార్యదర్శి స్మితాసభర్వాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో నెంబరు 1582ను ఇటీవల విడుదల చేసింది.

అలాగే రెవెన్యూ రికవరి శాఖ బాధ్యతలు సైతం స్మితాసభర్వాలే చూస్తారు. ఇకపోతే పర్యావరణం, సైన్స్, సాంకేతిక శాఖ కార్యదర్శిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పూర్తి అదనపు బాధ్యతలు చేపడతారు. మళ్లీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చేవరకు ఈ జీవో అమల్లో ఉండనుంది. ఇప్పటివరకు ఈ రెండు శాఖల విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రజత్‌కుమార్ గురువారం ఉద్యోగ విరమణ చేయనున్నారు.

1991బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రజత్‌కుమార్ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రయివేటు కంపెనీలకు అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఆయన కూతురి పెండ్లికి ఒక ప్రయివేటు కంపెనీ ఆర్థిక సహకారం అందుకున్నారనే విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఈ విమర్శలను రజత్‌కుమార్ ఖండించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్ ప్రభుత్వం ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందనే ప్రచారం సాగునీటి శాఖలో ఇప్పటికే ఉన్నది.

50 రోజుల్లో.. తాగేశారు

- సిరిసిల్ల జిల్లాలో రూ.60.55కోట్ల మద్యం విక్రయం
- మద్యం, డబ్బు ఎరగా ప్రలోభాలు



నవతెలంగాణ - సిరిసిల్ల

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల జిల్లాలో మద్యం ఏరులై పారింది. నగదు సైతం విచ్చలవిడిగా పంపిణీ జరిగింది. ఓవైపు ఎక్సైజ్ పోలీస్ అధికారులు పటిష్టమైన నిఘా ఉంచినా.. మద్యం, నగదు పంపిణీ ఆగలేదు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి బుధవారం సాయంత్రం వరకు జిల్లా వ్యాప్తంగా అధికారికంగా ఎన్నికల కోడ్ విధించిన 50 రోజుల్లో సుమారు రూ.60.55కోట్ల మద్యం అమ్మకాలు జరగడం ఇందుకు నిదర్శనం. అనాధికారికంగా మద్యం అమ్మకాలు ఇందుకు రెట్టింపు ఉంటుంది.

ఓటర్లను ప్రభావితం చేసేందుకు..

అధికారుల పటిష్ట నిఘా, నిరంతరం తనిఖీలను తప్పించుకుంటూ నాయకులు తమ అనుచరుల నివాసాల్లో పెద్ద మొత్తంలో మద్యం నిల్వలు చేసినట్టు తెలిసింది. రాత్రి వేళల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్టు సమాచారం. సిరిసిల్ల వేములవాడ ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 48మద్యం దుకాణాలు, 8బార్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ విధించినప్పటి నుంచి అంటే.. 9 అక్టోబర్ నుంచి నవంబర్ 29వరకు సుమారు రూ.60.55 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. వీటిలో 52462 లిక్కర్ పెట్టెలు, 1,20,700 బీర్ల పెట్టెలు అమ్మినట్టు తెలిపారు. బెల్ట్ షాపులతోపాటు అనధికారికంగా మద్యం అమ్మకాలు జరిగాయి. అనుమతి లేని విక్రయాలపై అబ్కారీ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో పోలింగ్ నిర్వహించే ప్రాంతాల్లో పటిష్టంగా నిఘా, భద్రతా ఏర్పాట్లు చేసినట్టు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

జిల్లాలో 320లీటర్ల లిక్కర్, 223లీటర్ల బీర్లు, 11వాహనాలు సీజ్ చేసి 43మందిపై కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బెల్టు షాపులు, అనధికారిక మద్యం అమ్మకాలపై 43 కేసులు నమోదు చేశారు. బెల్టు షాపుల నిర్వహణతోపాటు నాటుసారా, గుడుంబా మద్యం తయారు చేస్తారని అనుమానంతో సుమారు 82 మందిని తహసీల్దారుల ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు.

బిజినెస్

ఎల్ఐసీ బంఫర్ పాలసీ ఆవిష్కరణ

- కొత్తగా జీవన్ ఉత్సవ్ ప్లాన్
- ఐదేళ్లు చెల్లిస్తే చాలు..
- ప్రతీ ఏడాది గ్యారంటీ ఆదాయం



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసీ పాలసీదారులను మరింత ఆకర్షించడానికి మరో వినూత్న పాలసీని ఆవిష్కరించింది. పొదుపు బీమాతో పాటు గ్యారంటీ రాబడిని ఇచ్చే జీవన్ ఉత్సవ్ ప్లాన్‌ను బుధవారం విడుదల చేసింది. ప్లాన్ నెంబర్ 871తో ఆవిష్కరించిన ఈ నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, వ్యక్తిగత, పొదుపు, జీవితాంతం బీమా అందించే పాలసీని అందుబాటులోకి తెచ్చినట్టు ఎల్ఐసీ వెల్లడించింది. ఈ పరిమిత ప్లాన్‌లో 5 ఏండ్ల నుంచి 16 ఏండ్ల వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. కనిష్ఠ బీమా మొత్తం రూ.5 లక్షలుగా నిర్ణయించింది. ప్రీమియం చెల్లింపు, వెయిటింగ్ పీరియడ్ ముగిసిన తర్వాత పాలసీదారుడికి జీవితాంతం ఈ ప్లాన్ కింద ప్రయోజనాలు లభిస్తాయి. ఈ పాలసీపై రుణం తీసుకునే సౌలభ్యం కూడా కల్పించింది. ఈ పాలసీని ముంబయి సెంట్రల్ ఆఫీస్‌లో ఆవిష్కరించగా.. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను హైదరాబాద్‌లోనూ అధికారులు విడుదల చేశారు.

జీవన్ ఉత్సవ్ ప్లాన్ వివరాలు.. ప్రీమియం చెల్లింపు వ్యవధి ముగిసిన తర్వాత జీవితాంతం ఆదాయం పొందడానికి వీలుంది. ప్రీమియం టర్మ్, వెయిటింగ్ పీరియడ్ తర్వాత ఏటా ఆదాయాన్ని పొందవచ్చు. రెగ్యులర్ ఆదాయం వద్దనుకుంటే పాలసీదారు ఫ్లెక్సీ విధానం ఎంచుకోవచ్చు. దీనికి చక్రవడ్డీ అందిస్తుంది. పాలసీ ప్రారంభమైన ఏడాది నుంచి జీవించి ఉన్నంత వరకు బీమా సదుపాయం కల్పించింది. ఈ ప్లాన్‌లో మూడు నెలల చిన్నారుల నుంచి 65 ఏండ్ల లోపు వారు చేరవచ్చు. కనీసం 5 ఏండ్ల నుంచి 16 ఏండ్ల వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పాలసీదారు ఐదేండ్ల పాటు ప్రీమియం చెల్లింపు వ్యవధి ఎంచుకుంటే 5 సంవత్సరాలు ఆగాల్సి ఉంటుంది. ఒకవేళ 6 ఏండ్ల ప్రీమియం ఎంచుకుంటే 4 సంవత్సరాలు, 7 సంవత్సరాలు ఎంచుకుంటే 3 సంవత్సరాలు, 8-16 సంవత్సరాలు ప్రీమియం చెల్లింపు వ్యవధి ఎంచుకుంటే 2 ఏళ్ల తర్వాత బీమా హామీ మొత్తంలో ఏటా 10 శాతం చొప్పున జీవితాంతం ఆదాయం పొందేలా ఈ పాలసీలో ఆకర్షణీయ ఫీచర్లను రూపొందించారు. ఒకవేళ పాలసీదారుడు మరణిస్తే చెందితే డెత్ బీమా మొత్తం లేదా వార్షిక ప్రీమియానికి 7 రెట్లు ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని నామినీకి చెల్లిస్తుంది. ఈ పాలసీని ఎల్ఐసి ఏజెంట్ లేదా ఆన్‌లైన్‌లో గాని కొనుగోలు చేయవచ్చని ఆ సంస్థ తెలిపింది. హైదరాబాద్‌లో జీవన్ ఉత్సవ్ ప్లాన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యామ్ సుందర్, సీనియర్ డివిజనల్ మేనేజర్ రాజీబ్ బిశ్వాస్, ఎస్‌బిఎ సుబ్బా రావు ఇతర ఉన్నతాధికారులు ఆర్ సతీష్ బాబు, రాజేష్ భరద్వాజ్, ఉతుప్ జోసెఫ్, ఎంఎంపి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

టాప్ 20 కుబేరుల్లోకి మళ్లీ అదాని



న్యూఢిల్లీ : ప్రపంచ సంపన్నుల్లో అదాని మళ్లీ 20వ స్థానంలోకి వచ్చారు. అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడుతుందని ఈ ఏడాది జనవరిలో అమెరికన్ సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌కు అదాని సంపద లక్షల కోట్లు ఆవిరై.. ప్రపంచ కుబేరుల్లో మూడో స్థానంలో ఉన్న అదాని 30వ స్థానానికి పడిపోయారు. కాగా ఇటీవల అదాని గ్రూపు కంపెనీల షేర్లు మళ్లీ పెరగడంతో అదాని ఆస్తి క్రమంగా పెరుగుతోంది. బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ ప్రకారం.. గౌతమ్ అదానీ 66.7 బిలియన్ డాలర్ల సంపదతో 19వ స్థానంలోకి వచ్చారు. టెస్లా అధినేత ఎలన్ మస్క్, జెఫ్ బెజోస్, బెర్నార్డ్ ఆర్నాల్ట్ వరుస అగ్రస్థానాల్లో నిలిచారు. కాగా గతేడాదితో పోల్చితే అదాని సంపద 53.8 బిలియన్ డాలర్లు తక్కువగా ఉంది.

ఎఐలో అమెజాన్ క్యూ వచ్చేసింది..

వాషింగ్టన్ : దిగ్గజ టెక్, ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్ కూడా కృత్రిమ మేధా (ఏఐ) 'చాట్‌బోట్-క్యూ'ను ప్రారంభించింది. చాట్‌జీపిటికి పోటీగా దీన్ని ఆవిష్కరించింది. ఈ విషయాన్ని లాస్‌వేగాస్‌లో జరిగిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) క్లౌడ్ వార్షిక సదస్సులో ఎడబ్ల్యుఎస్ సీఈఓ ఆడం సెలిప్ స్కై వెల్లడించారు. దీన్ని త్వరలోనే వినియోగదారులకు అందుబాటులోకి తేనున్నామన్నారు. కంటెంట్ తయారీ, రోజువారీ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ క్రమబద్ధీకరణ, బ్లాగ్ పోస్టుల రచన వంటి పనులను క్యూ తేలిగ్గా చేస్తుందని ఆడం పేర్కొన్నారు.

జెన్3 నోవా ఎలివేటర్ల కోసం ఓటిస్ బుకింగ్స్

న్యూఢిల్లీ : జెన్3 నోవా శ్రేణీ ఎలివేటర్ల కోసం ఆన్‌లైన్ ఆర్డర్‌బుకింగ్స్‌ను తెరిచినట్లు ఓటిస్ ఇండియా తెలిపింది. వీటిని దేశంలోని భవన యజమానులు, ఫెసిలిటీ మేనేజర్లు ఇప్పుడు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చని ఓటిస్ ఇండియా ప్రెసిడెంట్ సెబి జోసెఫ్ పేర్కొన్నారు. "ఎలివేటర్ల ప్రత్యక్ష విక్రయం కోసం మా ఇ-కామర్స్ పోర్టల్‌కు జెన్3 నోవా శ్రేణిని జోడించడానికి మేం సంతోషిస్తున్నాం" అని జోసెఫ్ అన్నారు.

సర్వోటెక్ పవర్‌కు బీపీసీఎల్ ఆర్డర్

హైదరాబాద్ : బీపీసీఎల్ నుంచి 2649 ఇవి ఛార్జర్‌ల కోసం తమకు ఆర్డర్ దక్కిందని సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ వెల్లడించింది. సర్వోటెక్ ఇవి ఛార్జర్స్ తయారీ, సరఫరా చేయడం, ఇన్‌స్టాల్ చేయడం చేస్తుంది. బిపిసిఎల్ ప్రాజెక్ట్ కోసం ఇవి ఛార్జర్‌ల పరిధిలో 3కె వాట్, 7కెవాట్ ఎసి ఇవి ఉన్నాయి. డిసెంబర్ 15 నుంచి సరఫరాను ప్రారంభించనున్నట్లు తెలిపింది.

హైదరాబాద్‌లో సీ1 గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు



హైదరాబాద్ : సి1 (గతంలో కన్వర్జ్‌వన్) బుధవారం హైదరాబాద్‌లో తన గ్లోబల్ ఇన్నోవేషన్ అండ్ కెపాబిలిటీ సెంటర్ (జిఐసిసి)ని తెరిచింది. అధునాతన సాంకేతికత, పరిష్కారాల సంస్థగా గుర్తింపు పొందిన సి1.. ఇది కస్టమర్ అనుభవం, సహకారం, ఎంటర్‌ప్రైజ్ నెట్‌వర్కింగ్, డేటాసెంటర్, ప్రపంచ స్థాయి ప్రొఫెషనల్ అండ్ మేనేజ్‌డ్ సేవలతో కూడిన భద్రతా సామర్థ్యాలలో విభిన్న పరిష్కారాలను అందిస్తుందని సి1 ఇండియా కంట్రీ హెడ్ చంద్ర బొడ్డోజు తెలిపారు. తమ గ్లోబల్ ఫోర్స్‌లో 20 శాతం భారతీయులేనని పేర్కొన్నారు. వచ్చే కొన్నేళ్లలో ఇక్కడి ఉద్యోగులను రెట్టింపు చేయనున్నామన్నారు.

వంద స్థానాల్లో గులాబీ జెండా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వంద స్థానాల్లో గులాబీ జెండా రెపరెపలాడటం తథ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభలకు వచ్చిన స్పందనే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు డిపాజిట్లు తెచ్చుకోవాలని సవాల్ చేశారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





అన్నదాతలే నిర్ణేతలు !

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడవుతాయి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధిస్తుందని, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగినా...అక్కడ కూడా కాంగ్రెస్‌కే కొంత మొగ్గు ఉన్నదని ఒపీనియన్స్ పోల్స్, మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఎదురు దెబ్బలు తినడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ ప్రధాన కారణం మాత్రం అన్నదాతల ఆగ్రహమే. మధ్యప్రదేశ్‌లో రైతులు అనేక రకాల ఒత్తిడులు, సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా వ్యవసాయ రంగం రానురానూ కుదేలవుతోంది.

ఈ రెండు అంశాలే కీలకం

రైతులు తమ వ్యవసాయోత్పత్తులను విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారా లేదా అనే విషయాన్ని బట్టి వారి ఆర్థిక స్థితిగతులను అంచనా వేయవచ్చు. వరి, గోధుమ వంటి ముఖ్యమైన పంటలకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) నిర్ణయిస్తుంది. అయితే ఇవి రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఇక రెండో విషయమేమంటే ప్రభుత్వ సంస్థలు రైతుల నుండి తగినంత పంట ఉత్పత్తులను సేకరిస్తున్నాయా లేదా అనేది. ఎందుకంటే ప్రైవేటు వ్యక్తులు, వ్యాపారులు ఎంఎస్‌పీ కంటే తక్కువకే వాటిని కొనుగోలు చేస్తారు. కాబట్టి ప్రభుత్వం గరిష్ట స్థాయిలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తే రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు.

ఎన్నికలు జరిగిన నాలుగు ప్రధాన రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అనుసరించిన సేకరణ విధానాలను పరిశీలించడం అవసరం. ఈ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నేరుగా సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాయి. ఆ విధంగా కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం వినియోగిస్తున్నాయి. అల్పాదాయ వర్గాలకు సరఫరా చేయగా మిగిలిన ఆహార ధాన్యాలను ఎఫ్‌సీఐకి అందజేస్తున్నాయి.

మధ్యప్రదేశ్‌లో అలా...

మధ్యప్రదేశ్ విషయానికి వస్తే 2019 -20 వరకూ సగటున సంవత్సరానికి 64-73 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు సేకరించింది. కోవిడ్ సమయంలో అంటే 2020- 21, 2021-22లో రెండు సంవత్సరాల పాటు సేకరించిన గోధుమలు రెట్టింపై 129 లక్షల మెట్రిక్ టన్నుల కు చేరాయి. ఆ సమయం లో అదో సంచలనం. గోధుమ సేకరణలో పంజాబ్ ను సైతం మధ్యప్రదేశ్ దాటేసింది. అయితే 2022-23లో గోధుమల కొనుగోలు ఒక్కసారిగా 56 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. గోధుమలను ఎగుమతి చేస్తే లాభదాయక ధరలు పొందవచ్చు నంటూ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఉన్న బీజేపీ ప్రభుత్వాలు ఊదరగొట్టాయి. దీంతో ఈ మాటలు నమ్మిన రైతులు ప్రభుత్వ సంస్థలకు గోధుమలను విక్రయించేందుకు సుముఖత చూపలేదు. కానీ జరిగిందేమిటి? కేంద్రం గోధుమ ఎగుమతులపై నిషేధం విధించింది. దీంతో రైతులు లేదా వ్యాపారుల వద్ద నిల్వలు పేరుకుపోయాయి.

2023-24లో గోధుమ సేకరణ కొంత మెరుగుపడి 71 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. అయినప్పటికీ రెండు సంవత్సరాల క్రితం జరిగిన సేకరణతో పోలిస్తే ఇప్పటికీ 45% తక్కువగానే ఉంది. ఈ పరిణా మాల కారణంగా ప్రభుత్వ పని తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నా రు. మార్కెట్ ధర, ఎంఎస్‌పీ మధ్య వ్యత్యాసానికి పరిహారంగా ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, కార్యక్రమాల అమలు కూడా ఆశాజనకంగా లేదు.

ఛత్తీస్‌గఢ్‌లో ఇలా...

అదే సమయంలో మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం సేకరణ నిలకడగా పెరిగింది. 2018-19లో 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా 2022-23లో 88 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగింది. దీనికితోడు ధాన్యానికి ప్రకటించిన ఎంఎస్‌పీ కంటే క్వింటాలుకు రూ.600 అదనంగా చెల్లించింది. ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు ఎకరానికి రూ.9,000 అందజేసింది. దీనర్థం రైతుల కష్టాలన్నీ గట్టెక్కాయని కాదు. కానీ వారికి కొంత ఊరట లభించింది. ప్రభుత్వం అనుసరించిన ఈ విధానాల వల్లే రైతన్నలు భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు పలికారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రాజస్థాన్‌లో కనిపించిన అసంతృప్తి

ఇక రాజస్థాన్ విషయానికి వస్తే అక్కడ నీటిపారుదల సౌకర్యాలు బాగా మెరుగుపడ్డాయి. ఫలితంగా దిగుబడులు పెరిగాయి. అయినప్పటికీ తక్కువ నీరు అవసరమయ్యే ముతక తృణ ధాన్యాల పంటల సాగు గణనీయంగా ఉంది. కానీ రాష్ట్రంలో జొన్నలు, పెసలు వంటి తృణధాన్యాల సేకరణ చాలా తక్కువగా జరుగుతోంది. కోవిడ్ సమయంలో కొనుగోళ్లు గరిష్ట స్థాయికి చేరినప్పటికీ ఆ తర్వాత పరిస్థితి షరా మామూలుగానే ఉంది. 2023లో గోధుమ సేకరణ జరగనే లేదు. 2023-24లో మాత్రం కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అనేక ఇతర సానుకూలతలు ఉన్నప్పటికీ రైతులు మాత్రం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అటు పారిశ్రామిక కార్మికులదీ అదే దారి. రాజస్థాన్‌లో పని పరిస్థితులు దారుణంగా ఉన్నాయి.

వేతనాలు కూడా తక్కువే. రాష్ట్రంలో అంతకుముందున్న బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన కార్మిక చట్టాలు గెహ్లాట్ హయాంలో కూడా కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉన్నదని వార్తలు వస్తున్నాయి.

సేకరణ బాగానే ఉంది కానీ...

తెలంగాణ విషయానికి వస్తే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధాన్యం సేకరణ గణనీయంగా పెరిగింది. 2014-15లో కేవలం 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ మాత్రమే జరగ్గా 2022-23 నాటికి 132 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు కూడా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచాయి. అయితే అవినీతి, బంధుప్రీతి, అట్టడుగు వర్గాల పట్ల నిర్లక్ష్యం వంటి అంశాలు ఆ పార్టీ విజయానికి ప్రతిబంధకంగా మారాయి. బీఆర్ఎస్ పాలనలో భూమి లేని పేదలు, కౌలు రైతులు, దళితులు, ఆదివాసీలు నిరాదరణకు గురయ్యారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వానికి మంచి పేరే వస్తున్నప్పటికీ మిగిలిన అంశాల్లో దాని పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంది.

ఏదేమైనా ఆయా రాష్ట్రాల్లో పార్టీల భవితవ్యాన్ని నిర్ణయించడంలో అన్నదాతలు కీలక పాత్ర పోషించారనే చెప్పాలి. ఎంఎస్‌పీని, ఆహారధాన్యాల సేకరణను పెంచాలని, ఉత్పత్తి ఖర్చును తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు చేస్తున్న ఆందోళనలు ప్రజల్లో అవగాహన పెంచాయి. ఇది ఓటింగ్‌లో ప్రతిబింబిస్తుందని అంచనా. రైతు, కార్మిక సంఘాలు మూడు రోజుల పాటు జిల్లా కేంద్రాలు, రాష్ట్రాల రాజధానుల్లో జరిపిన 'మహాపడావ్'లు విజయవంతమయ్యాయి. ప్రజల్లో చైతన్యం కలిగించాయి.

డా ఎం.ఎస్ గోపీనాథ్‌పై ఉపా కేసును ఎత్తివేయాలి : తమ్మినేని

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారత్ బచావ్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు డా ఎం.ఎస్ గోపినాథ్‌తోపాటు ఆయన సహచరులు రమేష్, ఎల్లయ్యపై రాష్ట్రప్రభుత్వం అక్రమంగా 'ఉపా' కేసు నమోదు చేయడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ సర్కారుకు ప్రజాస్వామ్య, అభ్యుదయవాదులపై అక్రమ కేసులు పెట్టి, వారిని వేధించడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు మరికొందరిపై రాష్ట్ర ప్రభుత్వం ఉపా చట్టం కింద కేసు నమోదు చేయగా, తీవ్ర నిరసనలు పెల్లుబుకడంతో ఎత్తివేస్తున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. భారత్ బచావో అనే జాతీయ సంస్థను గోపీనాథ్ ఏర్పాటు చేసి అప్రజాస్వామిక, నియంతత్వ పార్టీలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే దుగ్ధతోనే పేలుడు పదార్థాలు సరఫరా చేసేందుకు రు.10లక్షలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్నీ, పౌరహక్కులను అణచివేయడంలో భాగమేనని వ్యాఖ్యానించారు. తక్షణమే ఉపా చట్టాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రజాస్వామికవాదులంతా ఈ చర్యలను ఖండించాలనీ, పౌరహక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని తమ్మినేని పిలుపునిచ్చారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఘర్షణ

- ఇద్దరిపై చేయి చేసుకున్న మున్సిపల్ చైర్మెన్
- పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



నవతెలంగాణ -కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికలకు ఒక్క రోజు ముందు కల్వకుర్తిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ చెలరేగింది. పట్టణంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారన్న సమాచారం మేరకు బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మెన్ సత్యం అనుచరులతో కలిసి వారి వద్దకు వెళ్లి గొడవపడ్డారు. ఈ క్రమంలో ఇరు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. మున్సిపల్ చైర్మెన్ సత్యం ఆగ్రహంతో ఊగిపోతూ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మ ఆంజనేయులు, రమాకాంత్ రెడ్డిపై చెయ్యి చేసుకోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగంలోకి దిగి ఇరువురినీ శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అకారణంగా మాపై దాడి చేశారంటూ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు వ్యాపార సంస్థలను మూసేసి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. మున్సిపల్ చైర్మెన్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు ప్రకటించారు.

ఎలక్షన్ ఎఫెక్ట్...

- తలసేమియా రోగులకు రక్తం కొరత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తలసేమియా రోగులు రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులు రెగ్యులర్‌గా నిర్దిష్ట సమయంలో రక్తమార్పిడి చేసుకుంటూ జీవితాన్ని కొనసాగించాల్సి ఉంటుంది. రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి వారికి అందజేసేందుకు తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టీఎస్ సీఎస్) కృషి చేస్తున్నది. ఎప్పుడు టీఎస్‌సీఎస్ వద్ద 600 యూనిట్లనుంచి 700 యూనిట్ల వరకు అన్ని బ్లడ్ గ్రూపులకు చెందిన రక్తం నిల్వ ఉంటుంది. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నికల సీజన్ కావడంతో రక్తదాతలు ప్రస్తుతం టీఎస్‌సీఎస్ వద్ద కేవలం 100 యూనిట్ల రక్తం మాత్రమే ఉండటం, అందులో కొన్ని బ్లడ్ గ్రూపులకు చెందిన రక్తం అసలే లేకపోవడంతో ఆందోళన నెలకొన్నది. తలసేమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి. ఈ వ్యాధిగ్రస్తులు మిగిలిన వారి మాదిరిగా సాధారణ జీవితం గడపాలంటే వారికి తరచుగా రక్తమార్పిడి చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సీజన్ లో ఆస్పత్రులు, బ్లడ్ బ్యాంకులు రక్తం కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, తలసేమియా రోగులను ఆదుకునేందుకు స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద ఎత్తున ముందుకు రావాల్సిన అవసరమున్నది.

ఆరోగ్యంపై ప్రభావం...:డాక్టర్ సుమన్ జైన్

తలసేమియా రోగులకు సకాలంలో రక్తమార్పిడి చేయకపోతే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ సీఈవో, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్ తెలిపారు. ఇప్పటికే రక్తం కొరతతో ఉన్న ఇబ్బందికి తోడు ఎన్నికల సీజన్‌లో ఏర్పడిన కొరత సంక్షోభాన్ని తలపించేలా ఉందన్నారు. ఈ పరిస్థితి రోగుల ఆరోగ్యాన్ని మరింత క్షీణింపజేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు.

నేడే పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం ఓటర్లు	3,26,18,205 మంది
పురుష ఓటర్లు	1,63,13,268
మహిళా ఓటర్లు	1,63,02,261
18-19 వయసు కొత్త ఓటర్లు	9,99,667
80 ఏండ్లు పై బడిన ఓటర్లు	4,40,371
విదేశీ ఓటర్లు (ఎన్ఆర్ఐ)	2,944
వికలాంగ ఓటర్లు	5,06,921
మొత్తం పోలింగ్ సిబ్బంది	2,08,000
సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు	12,570
వెబ్‌కాస్టింగ్ పోలింగ్ స్టేషన్లు	27,094
కేంద్ర బలగాలు	375 కంపెనీలు
రాష్ట్ర పోలీసులు	45 వేలు
ఇతర శాఖల భద్రతా సిబ్బంది	3 వేలు
టీఎస్ఎస్‌పీ కంపెనీలు	50
పొరుగు రాష్ట్రాల హెూంగార్డులు, పోలీసులు	23,500

అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 3,26,18,205 మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్, ఐటీ సంస్థలకు సెలవులు ప్రకటించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించింది. ప్రజలందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 3వ తేదీ కౌంటింగ్ జరుగుతుంది. 49 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, పక్షపాతంతో వ్యవహరించారని నలుగురు పోలీస్ అధికారులను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు సస్పెండ్ చేశాయి. వరంగల్ అర్బన్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ ఏ అంజిత్‌రావును ఆ జిల్లా డీసీపీ జీ అంజన్‌రావు సస్పెండ్ చేశారు. మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి తరఫున ఆయన కారులో డబ్బును తరలిస్తున్నారనే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగర శివార్లలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన వాహనాన్ని అడ్డుకొని, నిలదీయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా వరంగల్ హెడ్ క్వార్టర్స్ వదిలి వెళ్లారనే కారణంతో అంజిత్‌రావును సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. మరో కేసులో హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎమ్ వెంకటేశ్వర్లు, చిక్కడపల్లి ఏసీపీ ఏ యాదగిరి, ఇన్స్‌పెక్టర్ ఎస్‌హెచ్ జహంగీర్ యాదవ్‌లను కూడా సస్పెండ్ చేశారు. ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కుమారుడు ముఠా జయసింహ కారులో రూ.18 లక్షల నగదుతో పట్టుబడ్డారు. ఈ కేసులో జయసింహ పేరును తప్పించి, మరో ఇద్దరిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఆరోపణలు రావడంతో పై అధికారులందరినీ సస్పెండ్ చేసినట్టు సమాచారం.

సామ్యవాద భావజాలంవైపు నిలబడ్డ చక్రవర్తి

- తంగిరాల ఉద్యోగ విరమణ సభలో నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్
- వేలాది సమీక్షలు రాసిన బహుముఖ ప్రజ్ఞాశాలి : బుక్‌హౌస్ ఎడిటర్ ఆనందాచారి
- నిబద్ధతతో సేవలందించిన తంగిరాల : న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్
- ఘనంగా వీడ్కోలు పలికిన ఉద్యోగులు, సిబ్బంది



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామ్యవాద భావజాలం వైపు నికరంగా నిలబడ్డ వ్యక్తి తంగిరాల చక్రవర్తి అని నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ అన్నారు. 'బీ ఏ రోమన్.... వెన్ యూ ఆర్ ఇన్ రోమ్...' అన్నట్టుగా తంగిరాల బయట ప్రపంచంలో గడిపిన జీవితం ఎలా ఉన్నా మార్క్సిస్టు ఆర్గనైజేషన్‌లోకి వచ్చిన తర్వాత నిజమైన మార్క్సిస్టుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజాశక్తి, నవతెలంగాణ సంస్థల్లో సుదీర్ఘకాలం సేవలందించిన ప్రూఫ్ రీడర్ తంగిరాల చక్రవర్తి గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో నిర్వహించిన వీడ్కోలు సభకు సుధాభాస్కర్ అధ్యక్షత వహించారు. ప్రజాశక్తి, నవతెలంగాణ సంస్థలకు తంగిరాల అందించిన సేవలను ఆయన కొనియాడారు. బుక్‌హౌస్ సంపాదకులు కె.ఆనందాచారి ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ... తెలుగు సాహితీ, కళా రంగాల్లో తంగిరాల బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. 60కి పైగా పుస్తకాలు రాయడంతోపాటు వేలాది పుస్తకాలకు సమీక్షలు రాశారని తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు, మోటూరి హనుమంతరావు, నండూరి ప్రసాదరావు లాంటి నాటితరం ప్రముఖులు, నేతల నుంచి నేటి తరం వరకూ అందరితో మమేకమైన వ్యక్తి చక్రవర్తి అని ప్రశంసించారు. తెలుగు నాటక రంగాన్ని బతికించాలనే లక్ష్యంతో 25 ఏండ్లుగా తన తండ్రి తంగిరాల కృష్ణ ప్రసాద్ పేరిట పురస్కారాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. కాలంతో పోటీ పడుతూ దారి తప్పని గొప్ప రచయిత, కళాకారుడు, తంగిరాల తన ఉద్యోగ విరమణ తర్వాత కూడా వివిధ రూపాల్లో కళా, సాహిత్య, రాజకీయ రంగాల్లో సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్ మాట్లాడుతూ దశాబ్ద కాలానికి పైగా ప్రజాశక్తి బుక్ హౌస్, నవతెలంగాణ పత్రికల్లో వివిధ హోదాల్లో నిబద్ధతతో చక్రవర్తి తన సేవలను అందించారని తెలిపారు. ప్రజా నాట్య మండలిలో పని చేస్తున్నప్పటి నుంచి గత 25 ఏండ్లుగా ఆయనతో తనకు అనుబంధముందని గుర్తు చేసుకున్నారు. సాహిత్య, కళాకారులతో ఆయనకున్న పరిచయాలు తమకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రముఖ సాహితివేత్త శాంతారావు మాట్లాడుతూ తెలుగు సాహితీ, నాటక రంగాలకు ఆయన చేసిన సేవలు మరవలేనివని అన్నారు. తంగిరాల మాట్లాడుతూ తనకు తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞానభిక్ష పెట్టింది మాత్రం సీపీఐ(ఎం) అని చెప్పారు. తాను ఉద్యోగ విరమణ చేస్తున్నప్పటికీ చివరి వరకూ తెలంగాణ సాహితి సంస్థ కోసం, పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ వెబ్‌సైట్ ఇంచార్జి అనంతోజు మోహన కృష్ణ స్వాగతోపన్యాసం చేయగా, హెచ్ఆర్ మేనేజర్ నరేందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. నవతెలంగాణ స్టేట్ బ్యూరో ఇంచార్జి బివిఎన్ పద్మరాజు, సలీమా తదితరులు తంగిరాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తంగిరాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పత్రిక ఉద్యోగులు, సిబ్బంది చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు పలికారు.

థర్మకోల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం ఎగిసిపడిన మంటలు

- ఆర్పేందుకు ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది
- అదుపులోకి రాని మంటలు, ఇతర కంపెనీలకు వ్యాప్తి
- గగన్ పహాడ్ పారిశ్రామికవాడలో ఘటన



నవతెలంగాణ-శంషాబాద్

హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. థర్మకోల్ ఫ్యాక్టరీలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గగన్‌పహాడ్ పారిశ్రామికవాడలో థర్మకోల్ ఫ్యాక్టరీలో సాయంత్రం వెల్డింగ్ చేస్తుండగా షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చేలరేగాయి. మంటలు ఫ్యాక్టరీ మొత్తం వ్యాపించాయి. వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు.

అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఫ్యాక్టరీ లోపల సిలిండర్లు ఉన్నందున అవి పేలే అవకాశం ఉందని పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అగ్ని ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీలో పెద్దఎత్తున ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. అయితే ప్రాణనష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. థర్మకోల్ ఫ్యాక్టరీ చుట్టూ ఇతర కంపెనీలు కూడా ఉన్నాయి. ఆ కంపెనీలకు కూడా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు ఎగిసి పడుతుండటంతోపాటు దట్టమైన పొగ కమ్ముకుంది. పొగ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు.

వికలాంగుల పెన్షన్ లబ్దిదారుల సమావేశాలు సక్సెస్

- డాక్టర్ కె.వాసుదేవా రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ లబ్దిదారులతో నిర్వహించిన సమావేశాలు విజయవంతమైనట్టు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కె.వాసుదేవ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వికలాంగుల ఎదుగుదలకు బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అక్టోబర్ 19న హైదరాబాద్‌లో ఈ పర్యటన ప్రారంభమైంది. చివరి నాలుగు రోజులు కామారెడ్డి నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించి ముగించారు. బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని అనేక కుటుంబాలు చెప్పాయని తెలిపారు.

యూపీలో దారుణం

దళితుడిపై పెత్తందారీ కులాల దుశ్చర్య

బలవంతంగా మూత్రం తాగించిన వైనం

- ఆపై లైంగిక వేధింపుల అభియోగాల కింద కేసు

లక్నో : యూపీలో దళితులకు రక్షణ కరువైంది. బీజేపీ పాలనలో పెత్తందారీ కులాలు రెచ్చిపోతున్నాయి. యోగి సర్కారు కఠినంగా వ్యవహరించకపోవటంతో దళితులపై దాడులు తీవ్రమవుతున్నాయి.దళితుడిపై పెత్తందార్లు దుశ్చర్యకు పాల్పడిన ఘటన యూపీలో మరొకటి చోటు చేసుకున్నది. బాధితుడితో బలవంతంగా మూత్రం తాగిం చారు. ఇష్టం వచ్చినట్టు కొట్టారు. అంతటితో ఆగకుండా లైంగిక వేధింపుల అభియోగాల కింద సదరు దళిత బాలుడిపై తప్పుడు కేసు నమోదు చేయించారు. జౌన్‌పూర్ జిల్లాలో ఈ అమానవీయ ఘటన చోటు చేసుకున్నది.

బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 23న దళిత బాలుడిపై ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన తండ్రి, కొడుకులు, కొందరు ఇతర గుర్తు తెలియని వ్యక్తులు ఈ అమానుష ఘటనకు దిగారు. ఆ తర్వాతి రోజు బాధితుడి తండ్రి బ్రిజేశ్ గౌతమ్ ఫిర్యాదు మేరకు సుజంగంజ్ పోలీసు స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదైంది. నిందితులు తన కొడుకుపై దాడి చేశారని తన ఫిర్యాదులో బ్రిజేష్ గౌతమ్ ఆరోపించాడు. నిందితులు తన కుమారుడిని కొట్టారనీ, కుల దూషణలతో దుర్భాషలాడా రనీ, గ్లాసులోని మూత్రాన్ని బలవంతంగా తాగించి, ఎడమ కనుబొమ్మను షేవ్ చేశారని గౌతమ్ ఆరోపించారు. దీంతో నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది.

అయితే, దీంతో ఆగ్రహించిన పెత్తందారీ కులస్థులు.. బాధితుడిపై తప్పుడు కేసు బనాయించారు. తమ కూతురు కాలేజీకి వెళ్తున్న సమయంలో దళిత బాలుడు(బాధితుడు) ఆమెపై అసభ్య పదజాలం ఉపయోగించి, వేధింపులకు గురి చేసేవాడనీ, అందుకే బాలుడిపై దాడికి దిగినట్టు నిందితుల్లో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, ఈ ఆరోపణలను బాధితుడి కుటుంబీకులు తోసిపుచ్చారు. తాము చేసిన పిర్యాదుకు కౌంటర్‌గానే వారు(నిందితులు) తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు. కాగా, దళితు బాలుడు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులైన పెత్తందారీ కులస్థులపై కఠిన చర్యలకు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

పెరిగిన రైలు ప్రమాదాలు

కిందటేడాదితో పోలిస్తే 2022లో అధికం

- తొమ్మిది మరణాలు..45 మందికి గాయాలు
- రైల్వే సిబ్బంది వైఫల్యంతోనే అధికం

న్యూఢిల్లీ: తమ పాలనలో భారత రైల్వేలో గణనీయ మైన మార్పు తీసుకొచ్చామని మోడీ సర్కారు చెప్పుకుం టున్నది. అయితే, భారత్‌లో చోటు చేసుకుంటున్న రైల్వే ప్రమాదాలు కేంద్రం వాదనలు తప్పు అని రుజువు చేస్తు న్నాయి. భారత్‌లో గతేడాది కంటే ఈ ఏడాది రైల్వే ప్రమా దాలు పెరగటమే ఇందుకు నిదర్శనం. ఈ విషయాన్ని ఒక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో వివరించింది.ఆంగ్ల వార్తపత్రిక కథనాల ప్రకారం.. గతేడాది కంటే ఈ ఏడాది భారత్‌లో రైలు ప్రమాదాలు పెరిగాయి. ఈ ప్రమాదాలు ప్రాణనష్టం, గాయాలు, రైల్వే ఆస్తి నష్టం, రైలు ట్రాఫిక్‌కు అంతరాయం వంటి తీవ్రమైన పరిణామా లతో కూడిన సంఘటనలు. అధికారిక సమాచారం ప్రకారం.. 2021-22లో రైలు ప్రమాదాల్లో తొమ్మిది మంది మరణించారు. 45 మంది గాయపడ్డారు. 2020 -21లో ఎటువంటి ప్రాణ నష్టం లేదా గాయాలు సంభ వించలేదు. 2021-22లో 35 రైలు ప్రమాదాలు జరి గాయి. 2020-21లో 21గా ఉన్నాయి. వీటిలో 26 పట్టాలు తప్పడం (2020-21లో 16), రెండు ప్రమా దాలు (2020-21లో ఒకటి), నాలుగు అగ్ని ప్రమా దాలు (2020-21లో మూడు) జరిగాయి. సంఘటనలకు గల కారణాలు చూస్తే.. రైల్వే సిబ్బంది వైఫల్యం 20 ప్రమాదాలకు దారితీసింది. పట్టాలు తప్పినవి 2021-22లో పెరిగాయి. 2020-21లో ఇలాంటి పదహారు కేసులు నమోదయ్యాయి. 2021-22లో పరికరాలు విఫలమైన నాలుగు కేసులు కూడా నమోదయ్యాయి. అంతకు ముందు సంవత్సరం ఇలా ఏదీ లేదు. భారతీయ రైల్వే చట్టంలోని సెక్షన్ 124 ప్రకారం ప్రయాణికులు మరణించినందుకు లేదా గాయపడినందుకు రైల్వే రూ. 85.88 కోట్లను పరిహారంగా చెల్లించింది. 2020-21లో చెల్లించిన రూ. 104.38 కోట్ల కంటే ఇది తక్కువ. 2017 నుంచి 2021 మధ్య రైల్వే ప్రమాదాల గురించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విశ్లేషణ ప్రకారం 2017 ప్రమాదాలు ఉన్నాయి. వీటిలో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు (69 శాతం). 'మానవ తప్పిదం' కంటే సంస్థాగత సమస్యలే ఈ సంఘటనలకు కారణమవుతున్నాయని వివరించింది. "భారత రైల్వే నిర్వహణ కార్యకలాపాలను వర్క్ ఫోర్స్‌లోని ఖాళీలతో, నామమాత్రపు అవుట్‌సోర్సింగ్‌తో నిర్వహించింది. భద్రతా కేటగిరీలో తగిన సిబ్బందిని నియమించేందుకు అవసర మైన చర్యలు తీసుకోలేదు. ఇది నిర్వహణ నాణ్యతపై ప్రభావం చూపుతుంది" అని కాగ్ నివేదిక పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్, టెలికాం వంటి భద్రతకు సంబంధించిన కీలకమైన కార్యకలాపాలపై కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయం గత కొన్ని సంవత్సరాలుగా తగ్గిపోయిందని మరొక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో వివరించటం గమనార్హం.

ఈ ఏడాదిలో కొత్త కవాచ్ లైన్లు ప్రారంభం కాలేదు : నివేదిక

న్యూఢిల్లీ: రైల్వే తన భద్రతా వ్యవస్థ కవచ్‌తో ఈ ఏడాది అక్టోబర్ వరకు ఎలాంటి కొత్త లైన్లనూ ప్రారంభించలేదు. ఈ విషయాన్ని భారతీయ రైల్వే పనితీరు నివేదిక పేర్కొన్నది. ది హిందూ బిజినెస్ లైన్ ప్రకారం, గతేడాది ఏప్రిల్-అక్టోబర్‌లో మాత్రం ఈ కవచ్ లైన్లు పది కిలోమీటర్ల మేర ఏర్పాటు కావటం గమనార్హం. ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు రూ. 637 కిలోమీటర్ల లక్ష్యం ఉన్నదని పేర్కొన్నది.

శాశ్వత కాల్పుల విరమణ దిశగా
ప్రయత్నాలు ముమ్మరం

పొడిగింపునకు ఇరుపక్షాలు సుముఖం
రెండు దేశాల ఏర్పాటు దిశగా అంతర్జాతీయ సమాజం కదలాలి : యూఎన్

గాజా : గాజాలో శాశ్వత కాల్పుల విరమణ కోసం జరుగుతున్న చర్చలు, ప్రయత్నాలు ఆచరణాత్మక దశకు చేరుకున్నాయని భావిస్తున్నారు. మధ్యవర్తిత్వం వహిస్తున్న వివిధ పక్షాలు ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఇజ్రాయిల్‌తో పోరులో విరామాన్ని పొడిగించేందుకు హమస్ సుముఖంగానే వుంది. కాగా, తాజా బందీలు, ఖైదీల విడుదల్లో భాగంగా ఇజ్రాయిల్ జైళ్ళ నుండి 30మంది పాలస్తీనియన్లు, పిల్లలు విడుదల కాగా, పది మంది ఇజ్రాయిలీలను, ఇరువురు విదేశీ జాతీయులను హమస్ విడుదల చేసింది. పలువురు రష్యన్ బందీలు బుధవారం విడుదలయ్యే అవకాశం వుందని హమస్ అధికారులు తెలిపారు.

కాగా బ్రస్సెల్స్‌లో పత్రికా సమావేశంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మాట్లాడుతూ, కాల్పుల విరమణను పొడిగించేందుకు చేయాల్సిందంతా చేస్తున్నామని చెప్పారు. ఈ ఘర్షణలు ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా వుండేందుకు, గాజా నుండి అమెరికన్లు సహా ఇతర విదేశీ జాతీయులందరూ సురక్షితంగా బయటపడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరోవైపు హమస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు ఘాజి హమద్ మాట్లాడుతూ, కాల్పుల విరమణ పొడిగింపు కోసం హమస్ తీవ్రంగా కృషి చేస్తోందని చెప్పారు. సద్దుబాటు కోసం మధ్యవర్తిత్వం జరుపుతున్న ఇతర దేశాలతో కలిసి పనిచేస్తోందన్నారు. కాల్పుల విరమణను పొడిగిస్తే మరింత మంది బందీలను విడుదల చేసేందుకు సిద్ధంగా వున్నమన్నారు. కతార్, ఈజిప్ట్‌లోని తమ సోదరులతో నిత్యం సంబంధాలను కలిగివున్నామని చెప్పారు.

సవాలుగా మారిన శిథిలాల నుంచి మృతదేహాల తొలగింపు

గాజాలో ఇజ్రాయిల్ విచక్షణారహితంగా బాంబు దాడులు జరిపిన వారాల తర్వాత శిథిలాల గుట్టల్లో నుండి మృతదేహాలను తవ్వి వెలికితీయడం అత్యంత క్లిష్టంగా, పెను సవాలుగా మారిందని గాజా పౌర రక్షణ దళానికి చెందిన సభ్యుడు ఖలీల్ అబూ షమాలా వ్యాఖ్యానించారు. ఇలాంటి సంక్షోభ సమయాల్లో ఉపయోగించడానికి వీలుండే భారీ యంత్రాలు తమ వద్ద లేవని, అందువల్ల శిథిలాలను తొలగించి మృత దేహాలను వెలికితీయడమే అసాధ్యమైన పనిగా మారిందని ఆయన మీడియాతో వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సమాజం వాస్తవికంగా ఇందులో జోక్యం చేసుకోకపోతే దీన్ని పూర్తి చేయడం కష్టమని అన్నారు. భారీ యంత్రాలు అవసరమవుతాయని, వాటికి ఇంధనం కూడా కావాల్సివస్తుందని చెప్పారు. ఇప్పటివరకు కేవలం 160 మృత దేహాలను మాత్రమే వెలికితీయగలిగామన్నారు. గాజా ఆరోగ్య శాఖ అధికారుల అంచనాల ప్రకారం కనీసం 7వేల మృతదేహాలు శిథిలాల్లో పడి వున్నాయని అంచనా.

రెండు దేశాల ఏర్పాటు దిశగా కదలాలి

ఈ ఘర్షణకు శాశ్వత పరిష్కారం కోసం రెండు దేశాల ఏర్పాటు దిశగా అంతర్జాతీయ సమాజం కదలాల్సి వుందని ఐక్యరాజ్య సమితి కోరింది. రెండు దేశాలకూ జెరూసలమే రాజధానిగా వుండాలని పేర్కొంది. ఐక్యరాజ్య సమితి తీర్మానాలు, అంతర్జాతీయ చట్టాలు ప్రాతిపదికగా ఈ చర్యలు తీసుకోవడం అవసరమని యుఎన్ చీఫ్ ఆంటానియో గుటెరస్ తరపున జెనీవాలోని యుఎన్ కార్యాలయం డైరెక్టర్ జనరల్ తాతియానా వాలోవయా అన్నారు. శాంతి భద్రతలతో ఇజ్రాయిల్, పాలస్తీనా పక్కపక్కనే జీవించాలని అభిలషించారు.

భద్రత కట్టుదిట్టం



పోలింగ్‌కు లక్ష మంది పోలీసులతో మూడెంచెల బందోబస్తు
- పోలీసుల అదుపులో రెండున్నరవేల మందికి పైగా రౌడీలు, గుండాలు
- డీజీపీ కమాండ్ కంట్రోల్ నుంచి 24 గంటల పాటు ఉన్నతాధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో నేడు (గురువారం) జరగనున్న శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి మూడంచెల బందోబస్తుతో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక వ్యూహరచన చేశారు. మొత్తం లక్ష మంది రాష్ట్ర, కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో కలిపి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శాంతి, భద్రతలకు విఘాతం కలుగుతుందనే అనుమానాలున్న సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను రంగంలోకి దించారు.

ముఖ్యంగా, 12,343 అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కోవటానికి సీఆర్పీఎఫ్‌కు చెందిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లను స్టాండ్‌బైగా నియమించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ఎన్నికల ప్రక్రియకు అవాంతరాలు కల్పించే శక్తులు పొంచి ఉన్నాయనే అనుమానిత ప్రాంతాలపై టాస్క్‌ఫోర్స్ బృందాలతో కూడిన పోలీసులు మెరుపుదాడులను నిర్వహిస్తున్నారు. అంతేగాక, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, తాయిళాలు, కానుకలు, డబ్బు ఉన్న ప్రాంతాలపై కూడా పోలీసులు దాడులను కొనసాగిస్తూ పెద్ద మొత్తంలో నగదు, కానుకలను పట్టుకున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ. 732 కోట్ల విలువైన నగదు, బంగారు, మద్యం, మత్తుపదార్థాలు, కానుకలను స్వాధీనపర్చుకున్న అధికారులు తాజాగా.. మరో రూ.100 కోట్ల మేరకు ప్రలోభ వస్తువులను స్వాధీనపర్చుకున్నట్టు సమాచారం.

ముఖ్యంగా, రెండ్రోజుల క్రితం భద్రాచలం కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మావోయిస్టులు బియ్యపు లారీని తగలబెట్టిన ఘటన నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియకు కూడా మావోయిస్టుల అవాంతరాలు సృష్టించకుండా ప్రభావిత ప్రాంతాల్లో అదనపు బలగాలను తరలించారు. ఛత్తీస్‌గఢ్‌ను ఆనుకొని ఉన్న సరిహద్దుల్లో గ్రేహౌండ్స్, సీఆర్పీఎఫ్ బలగాలతో పోలింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్విరామంగా నిర్వహించేలా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, మతవైషమ్యాలు పెచ్చరిల్లే హైదరాబాద్‌లోని పాతబస్తీతో పాటు మిగతా జిల్లాల్లో సైతం స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను ఫ్లాగ్ మార్చ్ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.

ఇక ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద మూడంచెల వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. పోలింగ్ బూత్ వద్ద కేంద్ర బలగాలు.. పోలింగ్‌బూత్ నుంచి కిలోమీటర్ దూరం వరకు రాష్ట్రానికి చెందిన స్పెషల్ పోలీస్ బెటాలియన్ బలగాలు.. తర్వాత రాష్ట్ర పోలీసులతో కూడిన స్పెషల్ టీమ్‌లు పహారా కాసేలా చర్యలు తీసుకున్నారు. వీరికి అదనంగా ఆ ఏరియాను పూర్తిగా గస్తీ తిరగటానికి కూడా మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ బందోబస్తును ఎప్పటికప్పుడు సమీక్షించటానికి డీజీపీ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి రాష్ట్ర శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్ నేతృత్వంలోని అధికారుల బృందం పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకునేలా ఏర్పాట్లను చేశారు.

అదదే..ఇదిదే..

సంక్షేమం, అభివృద్ధి అన్నీ ఓకే...

- కానీ ఓటెయ్యాలంటే ఎంతో కొంత ఇవ్వాల్సిందే
- రాష్ట్ర ఎన్నికల్లో విచిత్ర పరిస్థితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'అదదే.. ఇదిదే...' రాష్ట్ర ఎన్నికల్లో ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవుతున్న డైలాగ్ ఇది. ఇప్పటి వరకూ కొనసాగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ ఒకే.... కానీ ఆ పార్టీ, ఈ పార్టీ, ఆ అభ్యర్థి, ఈ అభ్యర్థనే తేడా లేకుండా ఓటేయాలంటే అందరూ ఎంతో కొంత సమర్పించుకోవాల్సిందే అనే విధంగా పరిస్థితి మారిపోవటం గమనార్హం. 'ఫలానా పార్టీ ఇంతిచ్చింది, మరో పార్టీ ఇంతిచ్చింది... మరి మీరెంతిస్తారో చెప్పండి...' అంటూ అభ్యర్థులను అడుగుతున్న పరిస్థితి అన్ని చోట్లా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. అన్ని పార్టీల తరపున నియోజకవర్గాల బాధ్యులుగా ఉన్న నేతలు... ఈ విషయమైన తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ అడిగింది ఇవ్వకపోతే... 'మీరెందుకు మాకు ఇవ్వలేదు...' అంటూ డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తున్నాయని వారు వాపోతున్నారు. ఇదే సమయంలో ఒక ప్రాంతంలో ఎక్కువిచ్చి.. మరో ప్రాంతంలో తక్కువిస్తే, కోరికోరి సమస్యను కొని తెచ్చుకున్నట్టే ఢిల్లీ నుంచి రాష్ట్రానికి విచ్చేసిన పలు పార్టీల ప్రజా ప్రతినిధులు... 'తెలంగాణలో ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి పెట్టే ఖర్చు...మా దగ్గర నాలుగైదు జిల్లాలు, ఓ 25 నియోజకవర్గాలకు సరిపోతుంది... ఈ ప్రచార హంగామా, హోర్డింగులు, వందల కోట్లతో మీడియాలో ప్రకటనలు.. ఇవన్నీ చూస్తే మా దిమ్మ తిరిగిపోతోంది...' అంటూ వ్యాఖ్యానించారని ఓ సీనియర్ నేత తెలిపారు. ఆ రకంగా ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలు... దేశంలోనే అత్యంత ఖరీదైన ఎలక్షన్లుగా మారిపోవటం గమనార్హం.

దీక్షా దివస్ సందర్భంగా టెన్షన్ టెన్షన్

- తెలంగాణ భవన్‌ను చుట్టు ముట్టిన పోలీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ దీక్ష చేసిన రోజైన నవంబర్ 29ను పురస్కరించుకుని గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అయితే ఎన్నికల నిబంధనలు, 144 సెక్షన్ విధింపు నేపథ్యంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ప్రసంగాలు లేకుండా ఆయా బీఆర్ఎస్ కార్యాలయాల్లో దీక్షా దివస్ పేరిట కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. అయితే ఈ సందర్భంగా అక్కడ టెన్షన్‌తో కూడిన వాతావరణం చోటు చేసుకుంది. ఎన్నికల నియమాల నేపథ్యంలో దీక్షాదివస్ ను చేపట్టం నిబంధనలకు విరుద్ధమని ఎన్నికల అధికారులు అభ్యంతరం చెప్పారు. వారు పోలీసులను వెంటబెట్టుకుని కార్యాలయంలోకి వచ్చారు. అక్కడ పరిస్థితిని పరిశీలించారు. తెలంగాణ భవన్‌కు రెండు వందల మీటర్ల దూరంలో ఎలాంటి పోలింగ్ బూత్ లేనందు వల్ల తాము ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్టు కాదని బీఆర్ఎస్ నేతలు ఈసీ అధికారులకు వివరణ ఇచ్చారు. దాంతో వారక్కడి నుంచి వెళ్లి పోయారు.

చింతమడకలో ఓటు హక్కు వినియోగించుకొనున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ దంపతులు గురువారం సిద్దిపేట నియోజక వర్గంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. చింతమడక గ్రామంలోని కల్వకుంట్ల వెంకటరాఘవరావు జిల్లా పరిషత్ హైస్కూల్ పోలింగ్ బూత్‌లో ఓటు వేయనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరి నేరుగా చింతమడకకు చేరుకుని ఓటింగ్‌లో పాల్గొననున్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఓటు వేయనున్నారు.

ఖాళీచేయు నోటీసు

ICICI Bank | రిజిస్టర్డు ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నెం.4/10, మైత్రి టవర్, హోసూర్ రోడ్, బొమ్మనహళ్లి, బెంగళూరు-560068.

ప్రకటన

ఇందుమూలంగా దరఖాస్తుదారు చందూరు శ్రీనివాస గుప్తా & చుందూరు శ్రీదేవి గుప్తాకు నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద **09.11.2023**న ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారి ద్వారా స్వాధీనంలోకి తీసుకోబడిన **పావని ప్యారడైస్, నెం.58& 63, ఖాతా నెం.124, నెం జి 04, గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం.130, మున్నెకోలా గ్రామం, వర్తూర్ హోబ్లి, బెంగళూరు-560036** కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా ఆస్తిలోని చరా వస్తుసామాగ్రిని ఈ నోటీసు తేది నుండి 7 రోజుల వ్యవధిల్లోపు ఖాళీ చేయాల్సిందిగా కోరుతున్నారు.

ఒకవేళ మీరు చరా వస్తుసామాగ్రిని ఖాళీచేయుటలో విఫలం చెందితే, మీ స్వంత ఖర్చులు మరియు పరిణామాలతో ఆస్తిలోగల చరా వస్తు సామాగ్రితోపాటుగా ఆస్తిని వేలం వేయుటకు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చర్య తీసుకొందురు దయచేసి ఈ విషయాన్ని గమనించగలరు మరియు వాటికి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ బాధ్యత వహించదు.

తేది: నవంబర్ 30, 2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

టీమిండియా హెడ్ కోచ్‌గా మళ్లీ ద్రావిడే



ఆయనతోపాటు ఇతర సహాయక సిబ్బంది... కాంట్రాక్టు కూడా పొడిగింపు

న్యూఢిల్లీ : టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ కాంట్రా క్టును భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) పొడిగించింది. దాంతో వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్ కు కూడా ద్రావిడే కోచ్‌గా కొనసాగుతాడు. వాస్తవానికి కోచ్ గా ద్రావిడ్ పదవీకాలం వరల్డ్ కప్‌తో ముగిసింది. మళ్లీ కోచ్‌గా కొనసాగేందుకు ద్రావిడ్ సుముఖంగా లేడంటూ వార్తలొచ్చాయి. అయితే, పలు సంప్రదింపుల అనంతరం కోచ్‌గా కొనసాగేందుకు ద్రావిడ్ అంగీ కరించడంతో ఈ మేరకు బీసీసీఐపై ప్రకటన చేసింది. టీమిండియా హెడ్ కోచ్ గా రాహుల్ ద్రావిడ్ కొనసాగుతాడని, ఇతర సహాయక సిబ్బంది కాంట్రాక్టును కూడా పొడిగిస్తున్నామని బోర్డు వెల్లడించింది. అలాగే రాహుల్ ద్రావిడ్‌తోపాటు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ కొనసాగనున్నారు. అయితే ఎంతవరకూ వీరు పదవిలో కొనసాగుతారనేది బీసీసీఐ వెల్లడించలేదు. పరిస్థితి గమనిస్తే వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్‌నకు వీరే సేవలందించేలా కనిపిస్తోంది. హెడ్ కోచ్ గా ద్రావిడే ఉండాలని, మాజీ క్రికెటర్లతో పాటు బీసీసీఐ పెద్దలు పదే పదే కోరడంతో చివరకు ఆయన ఓకే చెప్పాడు.

అందరికీ ధన్యవాదాలు : రాహుల్

కాగా, హెడ్ కోచ్‌గా తన కాంట్రాక్ట్ పొడి గించడంపై రాహుల్ ద్రావిడ్ స్పందించారు. తనపై నమ్మకం ఉంచిన అందరికీ ధన్యవాదాలు. నా దార్శనికతను ఆమోదించినందుకు సంతోషంగా ఉంది. గత రెండేండ్లుగా టీమిండియాతో అను బంధాన్ని మాటల్లో చెప్పలేను. ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. డ్రెస్సింగ్ రూమ్‌లో మా బాండింగ్ గొప్పగా ఉంది. నా కుటుంబం త్యాగాలు, మద్దతు సైతం ఎంతో విలువైనది. ప్రపంచ కప్ తర్వాత కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని రాహుల్ ద్రావిడ్ అన్నారు.

శ్రేయాంక పాటిల్ మ్యాజిక్

ఉత్కంఠ పోరులో ఇంగ్లండ్-ఎపై భారత్-ఏ గెలుపు




ముంబయి: మహిళా యువ ఆల్ రౌండర్ శ్రేయాంక పాటిల్ స్పిన్ మ్యాజిక్‌తో ఇంగ్లండ్-ఏతో జరిగిన తొలి టి20లో భారత్-ఎ మహిళల జట్టు సంచలన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ నిర్ణీత 20ఓవర్లలో 131 పరుగులకే పరిమితమైంది. ఆఖరి ఓవర్లో 12 పరుగులు చేయాల్సి ఉండగా శ్రేయాంక బౌలింగ్ మాయతో ఇంగ్లండ్ మూడు పరుగుల తేడాతో విజయానికి దూరమైంది. ఆఖరి ఓవర్లో పొదుపుగా బౌలింగ్ చేయడమే గాక రెండు వికెట్లు కూడా తీయడంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు శ్రేయాంకకు వరించింది. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో మిన్ను మణి సారథ్యంలో బరిలోకి దిగిన భారత్.. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

ఓపెనర్ డి. వృంద(22), డి.డి. కసత్(25), దివ్య(22)లు రాణించడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన ఇంగ్లండ్.. హెూలి అర్మిటెజ్(52, 41 బంతుల్లో 3ఫోర్లు, సిక్సర్), సెరెన్(31)లు రాణించడంతో సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. అర్మిటెజ్‌ను 17వ ఓవర్లో మిన్ను మణి ఔట్ చేయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఆ మరుసటి ఓవర్లోనే సెరెన్‌ను కాశ్వీ గౌతమ్‌ను ఔట్ చేసింది. సెరెన్ నిష్క్రమించే సమయానికి ఇంగ్లండ్ 17.4 ఓవర్లలో 114 పరుగులు చేసింది. అదే ఓవర్లో ఇస్సీ వాంగ్ కూడా ఔట్ కావడంతో ఇంగ్లండ్ కష్టాలు మొదలయ్యాయి. కెప్టెన్ చార్లీ డీన్(10) క్రీజులో ఉన్నా.. ఆఖరి ఓవర్ వేసిన శ్రేయాంక మ్యాజిక్ చేసింది. తొలి నాలుగు బంతుల్లో 9 పరుగులిచ్చిన శ్రేయాంక.. తర్వాత వరుస బంతుల్లో రియానా మాక్‌డొనాల్డ్, చార్లీ డీన్‌ను ఔట్ చేయడంతో ఇంగ్లండ్‌కు పరాజయం తప్పలేదు. ఇరుజట్ల మధ్య జరుగుతు మూడు టి20ల సిరీస్‌లో భారత్-ఎ 1-0 ఆధిక్యతలో నిలువగా.. రెండో టి20 శుక్రవారం జరగనుంది.

న్యూజిలాండ్ 266/8

బంగ్లాదేశ్‌తో తొలిటెస్ట్



సైహెట్(ఢాకా): న్యూజి లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్ బౌలర్లు రాణించారు. ఎడమచేతివాటం స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్(4/89) బౌలింగ్‌లో రాణించడంతో న్యూజిలాండ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 8వికెట్ల నష్టానికి 266పరుగులు చేసింది. కేన్ విలియ్సన్(104) సెంచరీ కదం తొక్కగా.. మిఛెల్(41), ఫిలిప్స్(42) బ్యాటింగ్‌లో రాణించారు. ఆట ముగిసే సమయానికి జేమిసన్(7), కెప్టెన్ టిమ్ సోథీ(1) క్రీజ్‌లో ఉన్నారు. అంతకుముందు బంగ్లాదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేయడంతో న్యూజిలాండ్ జట్టు ఇంకా 44పరుగులు వెనుకబడి ఉంది.

ఆంధ్రకు మరో ఓటమి

రాజస్తాన్ చేతిలో 38పరుగుల తేడాతో పరాజయం

ఛండీగఢ్: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు మరో ఓటమిని చవిచూసింది. మంగళవారం జరిగిన గ్రూప్-డి నాల్గో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 38పరుగుల తేడాతో రాజస్తాన్ చేతిలో ఓడింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 290పరుగులకు ఆలౌటైంది. అభిజిత్ థోమర్(124) సెంచరీకి తోడు రామ్ మోహన్(52) అర్ధసెంచరీతో రాణించారు. తపస్వీకి నాలుగు, శశికాంత్, బి. కుమార్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఆంధ్ర జట్టు 4.4ఓవర్లలో 252పరుగులకు ఆలౌటైంది. అశ్విన్ హెబ్బర్(68), హనుమ విహారి(60) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. అనికిత్ చౌందరికి నాలుగు, రాహుల్ చాహర్, సుతార్‌కు మూడేసి వికెట్లు దక్కాయి.

హైదరాబాద్‌కు నిరాశ..

గ్రూప్-బిలో హైదరాబాద్ జట్టు మళ్లీ నిరాశపరిచింది. సర్వీసెస్ చేతిలో హైదరాబాద్ జట్టు 6వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు 50 ఓవర్లలో 210పరుగులకే కుప్పకూలగా.. ఆ లక్ష్యాన్ని సర్వీసెస్ జట్టు 40.5ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 211పరుగులు చేసి విజయం సాధించింది.

यूनियन बैंक ऑफ़ इंडिया | Union Bank of India | भारत सरकार का उपक्रम | A Government of India Undertaking

అసెట్ రికవరీ బ్రాంచి
249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038.

అమ్మకం (30రోజుల ప్రకటన)కు సంబంధించి రుణగ్రహీతకు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)

రుణగ్రహీత పేరు: మెసర్స్ వెంకట పద్మావతి కన్‌స్ట్రక్షన్స్, (ప్రొప్రైటర్: రాణి వాదకట్టు), ఇ.నం.7-1-209/3, ఫ్లాట్ నం.102, ఎస్‌ఎస్ ఎల్గాన్స్ అపార్టుమెంట్స్, సుబ్బయ్య హెూటల్ లేన్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. **హామీదారు:** శ్రీ కొండల్ రాజ్ వాదకట్టు, ఇ.నం.7-1-209/3, ఫ్లాట్ నం.102, ఎస్‌ఎస్ ఎల్గాన్స్ అపార్టుమెంట్స్, సుబ్బయ్య హెూటల్ లేన్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. **తాకట్టుదారు:** మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్, 7-1-523, విరల్ చాంబర్స్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.1, గురుద్వారా ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016 & ఇ.నం.7-1-234 & 235, సాయిబాబా టెంపుల్ ప్రక్కన, బల్కంపేట్, హైదరాబాద్-500016.

సర్/మేడం,

విషయం- **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002** క్రింద బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాల రియలైజేషన్ కొరకు **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దీని యజమాని శ్రీ వాదకట్టు కొండల్ రాజ్** కు చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూర్డ్ క్రెడిటర్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి,** 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, వారు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది 03.09.2019 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, నిర్ణీత సమయంలోగా బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. నిర్ణీత సమయంలోగా సదరు నోటీసు ను అనుసరించుటలో మీరు విఫలం చెందినందున, అధీకృత అధికారి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద **15.11.2019**న స్థిరాస్తులను స్వాధీనంచేసుకున్నారు.

సెక్యూర్డ్ అసెట్‌ను స్వాధీనం చేసుకొన్నప్పటికీ, మీరు బ్యాంకుకు గల బకాయి మొత్తాలను చెల్లించలేదు. ఇట్టి పరిస్థితుల్లో, ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ ప్రకటన స్వీకరణ తేది నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించుటకు అవశ్యకత ఏర్పడింది. ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది& సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, ఏదైతే ఇ-వేలం నిర్వహణ సమయంలో విడిగా మీకు తెలియజేయబడుతుంది.

కావున, అమ్మకపు ప్రకటన ప్రచురణ తేదికి ముందు తగిన వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు బ్యాంకుచే వెచ్చించిన వ్యయాలతోపాటు బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాలను ఒకవేళ మీరు చెల్లించినట్లైతే, ఆస్తి అమ్మకం కొరకు ఏదేని తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(8)లో పేర్కొన్నట్లు మీ ఆస్తిని విడిపించుకోవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూలు:

ఆస్తి: 1: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 30.22చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 223చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 250+220+220+220+340) 1250 ప్లింత్ ఏరియా కలిగియున్న పూర్తి 5 షాపులు కొరకు) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్** ప్రతినిధియైన **యజమాని శ్రీ వాదకట్టు కొండల్ రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో **లక్ష్మి వాదకట్టు సెంటర్,** సి+జి+5 పై అంతస్తుల నివాసిత మరియు కమర్షియల్ భవనము యొక్క గ్రౌండ్ ఫ్లోర్ పై షాప్ నం.లు1,2,3,4,5 (డీడ్‌లో స్కెచ్ ప్రకారం) కంబైన్డ్ కమర్షియల్ స్పేస్. **షాపు నం.1,2,3,4&5 కు సరిహద్దులు:** ఉత్తరం: పొరుగు వారి ఆస్తి, దక్షిణం: కారిడార్, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్డు.
ఎస్ఆర్ఓ బంజారాహిల్స్ వద్ద అటార్నీ డాక్యుమెంట్ నం.2597/2017, తేది: 29.04.2017 యొక్క డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ మరియు ఇర్రివోకేబుల్ జెనరల్ పవ ర్ ఆఫ్ అటార్నీ యొక్క రిజిస్టర్డు డీడ్ యొక్క కాపీ. **గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.445280, 78.449015.**

ఆస్తి నం.2: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 5.32చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 39.31చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 220చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్ పై షాపు నం.6 మొత్తం. **షాపు నం.6 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: షాపు నం.7, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: కారిడార్.

ఆస్తి నం.3: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 5.32చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 39.31చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 220చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్ పై షాపు నం.7 మొత్తం. **షాపు నం.7 సరిహద్దులు:** ఉత్తరం: షాపు నం.6, దక్షిణం: షాపు నం.8, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: కారిడార్.

ఆస్తి నం.4: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 4.84చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 35.74చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 200చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్ పై షాపు నం.16 మొత్తం. **షాపు నం.16 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: షాపు నం.15, తూర్పు: కారిడార్, పడమర: షాపు నం.17.

ఆస్తి నం.5: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 8.46చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 62.54చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 350చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్ పై షాపు నం.17 మొత్తం. **షాపు నం.17 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: షాపు నం.18, తూర్పు: షాపు నం.16, పడమర: రోడ్డు.

ఆస్తి నం.6: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 7.25చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 53.61చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 300చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్ పై షాపు నం.18 మొత్తం. **షాపు నం.18 సరిహద్దులు:** ఉత్తరం: షాపు నం.17, దక్షిణం: షాపు నం.13, తూర్పు: షాపు నం.15, పడమర: రోడ్డు.

ఆస్తి నం.7: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 32.40చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 239.44చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 1340చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన (5 షాపుల మొత్తం (340+220+220+340 కొరకు) బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తుల నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క మొదటి అంతసు పై షాపు నం.లు1,2,3,4,5 యొక్క స్పేస్‌లో పాక్షిక గదుల నిర్మాణం. **షాపు నం.1,2,3,4&5 సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: కారిడార్, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్డు.
ఎస్ఆర్ఓ బంజారాహిల్స్ వద్ద అటార్నీ డాక్యుమెంట్ నం.2597/2017, తేది: 29.04.2017 యొక్క డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ మరియు ఇర్రివోకేబుల్ జెనరల్ పవ ర్ ఆఫ్ అటార్నీ యొక్క రిజిస్టర్డు డీడ్ యొక్క కాపీ. **గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.445238, 78.449179.**

ఆస్తి నం.8: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 10.64చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 78.62చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 440చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క మొదటి అంతస్తు పై షాపు నం.6&7 మొత్తం. **షాపు నం.6&7 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: షాపు నం.8, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: కారిడార్.

ఆస్తి నం.9: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 30.22చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 223.36చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 1250చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క మొదటి అంతస్తు పై షాపు నం.13,14,17&18 యొక్క పాక్షిక నిర్మాణ గదుల స్పేస్. **షాపు నం.13,14,17&18 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: కొంత విస్తీర్ణంతో గది పోర్షన్ & కొంత విస్తీర్ణంతో కారిడార్, తూర్పు: కొంత విస్తీర్ణంతో గది పోర్షన్ & కొంత విస్తీర్ణంతో కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.

ఆస్తి నం.10: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 32.40చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 239.44చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా 1340చ.అ.ల ప్లింత్ ఏరియా) **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన (5 షాపుల మొత్తం (340+220+220+340 కొరకు) బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క రెండవ అంతస్తు పై షాపు నం.లు1,2,3,4,5 యొక్క స్పేస్‌లో పాక్షిక గదుల నిర్మాణం. **షాపు నం.1,2,3,4&5 సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: కారిడార్, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: రోడ్డు.
ఎస్ఆర్ఓ బంజారాహిల్స్ వద్ద అటార్నీ డాక్యుమెంట్ నం.2597/2017, తేది: 29.04.2017 యొక్క డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ మరియు ఇర్రివోకేబుల్ జెనరల్ పవ ర్ ఆఫ్ అటార్నీ యొక్క రిజిస్టర్డు డీడ్ యొక్క కాపీ. **గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.445266, 78.449164.**

ఆస్తి నం.11: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 10.64చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 78.62చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన (పూర్తిగా 2షాపులు (220+220)440చ.అ.ల ప్లింత్ ఏరియా) కొరకు బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క రెండవ అంతస్తు పై షాపు నం.6&7 యొక్క పాక్షిక నిర్మాణ గదుల స్పేస్. **షాపు నం.6&7 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: కొంత విస్తీర్ణంతో గది పోర్షన్, తూర్పు: ఓపెను టు స్కై, పడమర: కారిడారు.

ఆస్తి నం.11: పూర్తిగా 707.54చ.గ.లకుగాను 20.07చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు ఉమ్మడి ఏరియా& 148.31చ.అ.ల పార్కింగ్ ఏరియాతోసహా **మెసర్స్ లక్ష్మి వెంకటరమణ కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రతినిధి శ్రీ వాదకట్టు కొండల్‌రాజ్** కు చెందిన (పూర్తిగా 3షాపులు (200+330+300)830చ.అ.ల ప్లింత్ ఏరియా) కొరకు బల్కంపేట్ రోడ్, ప్రశాంత్ కాలనీ, బల్కంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 వద్దగల ఇ.నం.7-1-234 & 7-1-235లో సి+జి+5 పై అంతస్తులు నివాసిత మరియు కమర్షియల్ భవనము, **"లక్ష్మి వాదకట్టు సెంటర్"** యొక్క రెండవ అంతస్తు పై షాపు నం.16,17&18 యొక్క పాక్షిక నిర్మాణ గదుల స్పేస్. **షాపు నం.16,17&18 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: కొంత విస్తీర్ణంతో గది పోర్షన్, తూర్పు: కొంత విస్తీర్ణంతో గది పోర్షన్, పడమర: ఓపెన్ టు స్కై.

తేది: 27.10.2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

నవచిత్రం

రిలీజ్ కౌంట్‌డౌన్ స్టార్ట్



పూరి జగన్నాథ్, రామ్ పోతినేని కాంబో 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్‌లో బిజీగా ఉంది. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న చిత్రీకరణలో ప్రధాన తారాగణం పాల్గొంటుంది. బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ పవర్ ఫుల్ పాత్ర పోషిస్తున్న ఈ సినిమా విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. మార్చి 8, మహా శివరాత్రికి ప్రేక్షకుల ముందుకు రానుందంటూ విడుదల తేదీని స్పష్టం చేయడానికి మేకర్స్ వందరోజుల కౌంట్ డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, అతని వెనుక ఉన్న వెపన్స్ సినిమాలో మనం చూడబోతున్న మాస్, యాక్షన్ వైబ్‌ని పోస్టర్ సూచిస్తుంది. 'ఇస్మార్ట్ శంకర్'తో సహా పలు చిత్రాలలో పూరీ జగన్నాథ్‌కు సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన మణిశర్మ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

ఛాలెంజింగ్‌గా అనిపించింది


కార్తిక్ రాజు

క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో ఎన్నో చిత్రాలు వచ్చాయి. మొదటి సారిగా క్లూస్ టీమ్ ప్రాముఖ్యతను చూపించేలా 'అథర్వ' చిత్రాన్ని తెరకెక్కించారు. నూతల పాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా, సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో హీరో కార్తీక్ రాజు మీడియాతో మాట్లాడుతూ, 'దర్శకుడు మహేష్ రెడ్డి చెప్పిన కథ బాగా నచ్చింది. ఇందులో హీరో పాత్రకు ఆస్తమా ఉంటుంది. అందుకే పోలీస్ అవ్వాలనే కోరిక ఉన్నా కాలేకపోతాడు. చివరకు క్లూస్ టీంలో జాయిన్ అవుతాడు. నిర్మాతలు (శ్రీనివాస్, సుభాష్) ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. సినిమాకు సెట్లు కావాలంటే సెట్లు వేయించారు. మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఖర్చుకి ఎక్కడా వెనుకాడలేదు. క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్స్ అన్నీ కూడా ఒకే ఫార్మాట్‌లో ఉంటాయి. కానీ ఈ మూవీలో ఎలాంటి క్లూస్ లేని ఓ కేసుని ఎలా పరిష్కరించారు అనేది ఆసక్తిరకంగా ఉంటుంది. అదే ఈ సినిమాలో కొత్త పాయింట్. ఇలాంటి జోనర్లో నటించే టైంలో ఎక్స్‌ప్రెషన్స్ చాలా ఇంపార్టెంట్. మన నటన మీదే సినిమా అంతా ఆధారపడి ఉంటుంది. నాకు ఈ పాత్ర ఛాలెంజింగ్‌గా అనిపించింది. క్రైమ్ జర్నలిస్ట్(సిమ్రాన్ చౌదరి)గా ఒకరు, సినిమాలో సినిమా హీరోయిన్(ఐరా)గా మరొకరు నటించారు. రెండు పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. సిమ్రాన్ చౌదరి పాత్రకు, నా క్యారెక్టర్‌కు చిన్న ఫ్లాష్ బ్యాక్ సీన్ కూడా ఉంటుంది. క్లూస్ టీం కోసం స్పెషల్‌గా షో వేయించాం. మూవీ చూసి వారంతా సంతోషించారు. జనరల్‌గా వాళ్లు క్రైమ్ థ్రిల్లర్‌లను చూడరంట. కానీ మా చిత్రాన్ని చూసి మెచ్చుకున్నారు. క్లూస్ టీం ఆఫీసర్లు కార్తీక్ రాజు పాత్రలా ఉండాలని కాంప్లిమెంట్ ఇచ్చారు. డిసెంబర్ 7 నుంచి కొత్త సినిమాను ప్రారంభిస్తున్నాను. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఓ సినిమా కంప్లీట్ చేశాను. ఫుల్ ఎంటర్టైన్మెంట్ జోనర్‌లో అంటే ఈవీవీ సత్యనారాయణ స్టైల్లో ఓ సినిమా చేయాలని ఉంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలకు ప్రయారిటీ ఇస్తాను' అని అన్నారు.

కొత్త ప్రయత్నమిది


సుధీర్, డాలీషా

సుడిగాలి సుధీర్ నటించిన చిత్రం 'కాలింగ్ సహస్ర'. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.

ఈ చిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి జేడీ చక్రవర్తి, దర్శకుడు దశరథ్, బొమ్మరిల్లు భాస్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

సుడిగాలి సుధీర్ మాట్లాడుతూ, 'నాకు మంచి పాత్రను, సవాల్‌తో కూడుకున్న పాత్రను ఇచ్చిన అరుణ్‌కి థ్యాంక్స్. నాలోని ఇంకో కోణాన్ని చూపించే పాత్ర వచ్చింది. బెక్కెం వేణుగోపాల్ మంచి థియేటర్లలో సినిమాను రిలీజ్ చేసేలా హెల్ప్ చేశారు. మల్లెమాల టీం, జబర్దస్త్ లేకపోతే.. మీ అభిమానం నాకు దక్కేది కాదు. వాళ్ల వల్లే మీ అభిమానం దొరికింది. మీ అందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఎన్ని జన్మలు ఎత్తినా ఆ రుణం తీర్చుకోలేను. కొత్త సినిమా, కొత్త ప్రయత్నం చేశాం. మీకు నచ్చితే పది మందికి చెప్పండి' అని అన్నారు. 'మంచి కథను ఎంచుకుంటే, సుధీర్ లాంటి వారు ఉంటే సులభంగా సక్సెస్ వస్తుందని నమ్మాం. అరుణ్ విక్కిరాల చెప్పిన కథ మాకు నచ్చింది. మంచి సినిమా అని బడ్జెట్ ఎక్కువైనా పర్లేదని చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ ఆదరించండి' అని నిర్మాతలు చెప్పారు.

దర్శకుడు అరుణ్ విక్కిరాల మాట్లాడుతూ, 'రావణాసురుడిని సంహరించాకే రాముడు దేవుడయ్యాడు. సందర్భం వచ్చే వరకు ప్రతీ ఒక్కరూ సామాన్యులే. ఈ లైన్‌ను ఆధారం చేసుకునే ఈ మూవీని తీశాం. ప్రేక్షకులందరికీ ఈ సినిమా నచ్చుతుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో బెక్కెం వేణుగోపాల్ చాలా సాయమందిస్తున్నారు. జేడీ అన్నకు ఎంత థ్యాంక్స్ చెప్పినా తక్కువే. శివ బాలాజీ ఇప్పుడు న్యూజిలాండ్‌లో కన్నప్ప షూటింగ్‌లో ఉన్నారు. ఈ సినిమాకు ఆయన మెయిన్ పిల్లర్. ఈ సినిమాను అందరూ థియేటర్లో చూడండి' అని తెలిపారు.

అసలు సిసలైన సంక్రాంతి సినిమా


తేజ సజ్జ, ప్రశాంత్ వర్మ

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జ లీడ్ రోల్ నటించిన చిత్రం 'హను-మాన్' లేటెస్ట్‌గా ఈ చిత్రంలోని మూడవ సింగిల్ ఆవకాయ ఆంజనేయ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. హీరో తేజా సజ్జ మాట్లాడుతూ,'మనకి ఆపద వస్తే ఆంజనేయ స్వామి, ఆకలేస్తే ఆవకాయ..ఇది మన కల్చర్‌లో బలంగా మనందరిలో పాతుకుపోయి ఉంది. ఇదొక ఎమోషన్. అలాంటి కల్చర్‌ని కమర్షియల్ వేలో చాలా గొప్పగా చూపించడానికి ప్రశాంత్ ప్రయత్నించారు. దీనికి గ్రేట్ ట్యూన్ ఇచ్చిన అనుదీప్‌కి, మంచి లిరిక్స్ ఇచ్చిన సింహాకి, అద్భుతంగా పాడిన సాహితికి, హిందీలో పాడిన సునీధి చౌహాన్‌కి, మలయాళంలో పాడిన సితారకి, అద్భుతమైన ఆలోచనని అంతే అద్భుతంగా విజువలైజ్ చేసిన ప్రశాంత్‌కి థాంక్స్. ఈ సంక్రాంతికి మా సినిమా థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ పండక్కి మాసినిమాతో థియేటర్లో పండగ చేసుకుందాం' అని అన్నారు

"ఆవకాయ అంజనేయ' పాట చాలా ప్రత్యేకం. ఈ పాటతోనే ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టాం. టీజర్‌తో సినిమాకి చాలా మంచి హైప్ వచ్చింది. జనాల్ని చాలా ఆకట్టుకుంది. సినిమాపై చాలా అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా ఎలా ఉండబోతుంది?, ఏ జోనర్‌లలో ఉంటుంది?, పూర్తిగా మైథాలజికల్‌గా ఉంటుందా? సినిమాలో హనుమంతుడు ఉంటారా లేదా? ఇలా చాలా ఆసక్తిరమైన ప్రశ్నలు ఉన్నాయి. అయితే తర్వాత విడుదల చేస్తున్న ఒకొక్క ప్రమోషనల్ మెటీరియల్‌తో సినిమాలో ఏముంటుందో చెప్పే ప్రయత్నం చేస్తున్నాం. మొదటి పాట హనుమాన్ చాలీసా.. సినిమాలో చాలా ముఖ్యమైన భక్తి గీతం. తర్వాత విడుదల చేసిన సూపర్ హీరో పాటతో ఈ సినిమా చూసి చిన్నపిల్లలు ఎంత వినోదాన్ని పొందవచ్చో అర్థమై ఉంటుంది. ఇప్పుడు ఆవకాయ ఆంజనేయ ద్వారా సినిమాలో ఎంత మాస్, యాక్షన్, ఫన్ ఉండబోతుందో అర్థం చేసుకోవచ్చు. ఇది అసలు సిసలైన సంక్రాంతి సినిమా. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ చూడదగ్గ సినిమా' అని చెప్పారు.

'నన్ను బలంగా నమ్మి ఇంత పెద్ద భాద్యత ఇచ్చిన ప్రశాంత్‌కి ధన్యవాదాలు. ఎక్కడా రాజీపడకుండా ప్రతీదీ సమకూర్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు. ప్రశాంత్ చెప్పిన సందర్భం చాలా అద్భుతంగా అనిపించింది. పాట చేస్తున్నపుడు ఆయన చాలా హెల్ప్ చేశారు. నా మ్యూజిక్ టీం అందరికీ ధన్యవాదాలు' తెలిపారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రాన్ని చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. జనవరి 12 తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ సినిమాగా విడుదల కానుంది.







ముఖం మృదువుగా...

○ మృదువైన చర్మం కోసం టేబుల్ స్పూన్ పెసర పిండిలో టీస్పూన్ తేనె కలపాలి. దాన్ని మీ ముఖం మీద స్క్రబ్ చేసి కొద్దిసేపు అలాగే ఉంచాలి. పూర్తిగా ఎండిపోయిన తర్వాత ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీని వల్ల చర్మం మృదువుగా ఉంటుంది.

○ ముఖం మీద ఉండే మచ్చలు, మొటిమలను తొలగించడానికి రెండు టేబుల్ స్పూన్ల పెరుగు, పెసర పిండి కలిపి దానిని పేస్ట్ చేసుకుని ముఖానికి రాసుకోవాలి. 10 నిమిషాల తర్వాత కడిగేయాలి. దీనివల్ల చర్మం నిగనిగలాడుతుంది.

○ నాలుగు టీస్పూన్ల పెసర పిండి, రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి, కొన్ని పచ్చి పాలు కలపాలి. ప్రతిరోజూ ఈ ఫేస్ ప్యాక్ ఉపయోగిస్తే మొటిమలు వెంటనే మాయమవుతాయి.

○ చర్మంపై అవాంఛిత వెంట్రుకలను తొలగించడానికి కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. నాలుగు టీస్పూన్ల పెసర పిండిని నానబెట్టి మరుసటి రోజు రెండు టీస్పూన్లు ఆరెంజ్ పీల్ పౌడర్, రెండు టీస్పూన్ల గంధపు పొడి, కొద్దిగా పాలతో ఫేస్ ప్యాక్ తయారు చేయండి. దీనిని ఫేస్‌కు వేసుకుని 15 నిమిషాల తర్వాత కడుక్కోండి. దీనిని క్రమం తప్పకుండా చేస్తే ముఖం మీద ఉండే అవాంఛిత జుట్టు త్వరగా మాయమవుతుంది.

హ్యాండ్‌వాష్ లేకపోతే?

ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల చాలా మంది కి కాస్త శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఇప్పుడనే కాదు ఎప్పుడైనా



ఇలా పరిశుభ్రంగా ఉండడం మన ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు కూడానూ. ఏదైనా తినాలన్నా... బయటికి వెళ్లి వచ్చినప్పుడైనా... చేతులు కడుక్కోవడం మంచిది. ఎందుకంటే మనకు తెలియని ఎన్నో సూక్ష్మక్రిములు మన చేతులపై ఉంటాయి. చేతులను శుభ్రం చేసుకోవడం వల్ల బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు తొలగిపోయి ఎన్నో రకాల రోగాలు రాకుండా జాగ్రత్త పడొచ్చు. అయితే కొన్ని సందర్భాల్లో హ్యాండ్ వాష్ అందుబాటులో ఉండదు. చేతులు కేవలం హ్యాండ్ వాష్‌తోనే శుభ్రం చేసుకోవాలని ఏమీ లేదు. ఇంట్లో ఉన్న వస్తువులతోనే శుభ్రం చేసుకోవచ్చు.

○ నీటిలో కాస్త ఉప్పు వేసి చేతులను క్లీన్ చేసుకోవచ్చు.

○ కొన్ని నీటిని వేడి చేసి అందులో లవంగాలు వేసి మరిగించి ఆ నీటితో చేతులను క్లీన్ చేసుకోండి. లవంగాలలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు మీ చేతులను శుభ్రం చేస్తాయి.

○ నిమ్మచెక్కలతో బాగా రుద్దడం వల్ల కూడా చేతులు శుభ్రపడతాయి.

ఆహా..! ఏమి రుచి... తినరా మైమరచి... అని తెలుగులో వంకాయ గురించి ఓ పాట ఉంది. అవును మరి.. వంకాయను ఏ విధంగా చేసినా దాని రుచి అమోఘం. టమాటతో పులుసు కూర చేసినా, అల్లంవెల్లులి వేసి ఫ్రై చేసినా చాలా బాగుంటుంది. మసాలా నూరి, వంకాయలో కూరి, నూనెలో మగ్గించి వేడివేడి అన్నంతో కలిపి తింటుంటే.. అమోఘం... చదువుతుంటేనే నోరూరుతోంది కదూ! వేపుడూ, పచ్చడీ, పులుసూ... ఇలా వంకాయతో ఎన్ని రకాలు వండుకున్నా... గుత్తొంకాయ కూర రుచికి మరేది సాటిరాదు. ఆలస్యమెందుకు... గుత్తొంకాయ కూరను రకరకాలుగా ఎలా చేసుకోవాలో చూద్దాం..

తిందామా... గుత్తొంకాయ్!



భర్వా బైంగన్

కావాల్సిన పదార్థాలు : గుండ్రటి వంకాయలు - ఆరు, పచ్చిమిర్చి - రెండు, ఉల్లిపాయ - ఒకటి, నూనె - అరకప్పు, ఉప్పు - తగినంత, నిమ్మరసం- రెండు చెంచాలు

మసాలా కోసం : ధనియాలు - నాలుగు చెంచాలు, వాము - రెండు చెంచాలు, జీలకర్ర - చెంచా, మెంతులు - చెంచా, పసుపు- అర చెంచా.

తయారు చేసే విధానం : వంకాయలు విడిపోకుండా నాలుగు భాగాల్లా చీల్చుకుని ఉప్పు నీళ్లల్లో వేసుకోవాలి. తర్వాత మసాలా కోసం కడాయిలో పసుపు తప్ప మసాలా కోసం తీసుకున్న పదార్థాలన్నీ వేసి వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మిక్సీలో వేసుకుని మెత్తని పొడిలా చేసుకుని ఓ గిన్నెలోకి తీసుకుని పసుపు కలపాలి. అందులో తగినంత ఉప్పు, నిమ్మరసం, పచ్చిమిర్చి పేస్టు లేదా సన్నగా తరిగిన ముక్కలు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని వంకాయల్లో కూరాలి. కడాయిలో నూనె వేడి చేసి ముందు ఉల్లిపాయల్ని వేయించుకోవాలి. తర్వాత వంకాయలు వేసి మూత పెట్టేయాలి. మధ్య మధ్యలో కలుపుతూ అడుగంటకుండా 20 నిమిషాల పాటు మధ్యస్తంగా ఉండే మంట మీద ఉడికించుకోవాలి. మెత్తగా మగ్గాయో లేదో ఒకసారి చూసుకుని దించేసుకుంటే సరి.. నోరూరించే భర్వా బెంగన్ తయారు..

కందిపప్పు, బియ్యంతో..

కావాల్సిన పదార్థాలు : గుండ్రటి, చిన్న వంకాయలు - అర కిలో, ధనియాలూ, సెనగపప్పు, మినప్పప్పు, బియ్యం - రెండు చెంచాల చొప్పున, కందిపప్పు, జీలకర్ర - చెంచా, మెంతులు - అరచెంచా, వెల్లుల్లి - ఆరు దెబ్బలు, ఉప్పు - తగినంత, పసుపు - పావుచెంచా, ఎండుమిర్చి - ఎనిమిది నుంచి పది, నూనె- అరకప్పు

తయారు చేసే విధానం : కడాయిలో రెండు చెంచాల నూనె వేడి చేసి ఎండుమిర్చి ధనియాలూ, సెనగపప్పు, మినప్పప్పు, బియ్యం, కందిపప్పు, జీలకర్రా, మెంతులూ, వెల్లుల్లి రెబ్బలూ వేయించుకుని తీసుకోవాలి. తాలింపు చల్లారాక మిక్సీలోకి తీసుకుని తగినంత ఉప్పు వేసుకుని పొడిలా చేసుకోవాలి. దీన్ని నాలుగు భాగాల్లా చేసిన వంకాయల్లో కూరాలి. ఇప్పుడు కడాయిలో మిగిలిన నూనె వేసి వేడి చేసి అందులో ఈ వంకాయల్ని ఒక్కొక్కటిగా ఉంచాలి. మంట తగ్గించి మూత పెట్టేస్తే కాసేపటికి వంకాయలు మగ్గుతాయి. అప్పుడు దింపేయాలి. అంతే..



పంజాబీ తరహా..

కావాల్సిన పదార్థాలు: గుండ్రటి, చిన్న వంకాయలు - పది నుంచి పన్నెండు, జీలకర్ర - అర చెంచా, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు - పావు కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు, నూనె- మూడు చెంచాలు

మసాలా కోసం : మెంతులు - అరచెంచా, యాలకులు- రెండు, బిర్యానీ ఆకులు- రెండు, దాల్చినచెక్క - ఒకటి పెద్దది, ధనియాలు- పావుకప్పు, జీలకర్ర, అల్లం ముక్కలు చెంచా చొప్పున, ఉల్లిపాయ ముక్కలు - ముప్పావు కప్పు, పసుపు - అరచెంచా, ఎండుమిర్చి- ఐదారు (నానబెట్టుకోవాలి), ఆమ్‌చూర్‌పొడి - అరచెంచా, టొమాటో ముక్కలు - అర కప్పు, నూనె - పావుకప్పు కన్నా తక్కువగా, ఉప్పు- తగినంత.



తయారు చేసే విధానం : కడాయిలో నూనె వేసి వేడి చేసి ఉల్లిపాయ, టొమాటో ముక్కలూ, ఎండుమిర్చీ తప్ప మసాలా కోసం పెట్టుకున్న మిగిలిన పదార్థాలన్నీ వేసి వేయించుకుని మిక్సీలో తీసుకోవాలి. అందులో ఎండుమిర్చీ తగినంత ఉప్పూ, ఉల్లిపాయ, టొమాటో వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఇప్పుడు వంకాయలు విడిపోకుండా నాలుగు భాగాలుగా కోసి మిశ్రమాన్ని వాటిల్లో కూరాలి. కడాయిలో మిగిలిన నూనె వేసి వేడిచేసి జీలకర్ర వేయించాలి. అందులోనే ఉల్లిపాయ ముక్కలు వేయించి వంకాయల్ని ఒక్కొక్కటిగా ఉంచాలి. పైన మిగిలిన మసాలా కూడా వేసి ఐదు నిమిషాలు ఆగాక పావు కప్పు నీళ్లు పోసి మంట తగ్గించాలి. వంకాయ విడి పోకుండా మధ్యమధ్య కలుపుతూ ఉంటే కాసేపటికి మగ్గుతుంది. దింపేసి కొత్తిమీర తరుగు వేస్తే చాలు, నోరూరించే వంకాయ కూర తయారు. ఇది అన్నంలోకే కాదు. రోటీల్లోకి బాగుంటుంది.

షాహీ బైంగన్

కావాల్సిన పదార్థాలు: పొడుగు వంకాయలు - అరకేజీ (గుండ్రటి వంకాయల తరహాలో ముక్కలు విడిపోకుండా కట్ చేసుకోవాలి), నెయ్యి - నాలుగు చెంచాలు, ఉల్లిపాయలు - రెండు (సన్నగా తరగాలి), జీడిపప్పు, ఎండుద్రాక్ష- పావుకప్పు చొప్పున, టొమాటోలు - రెండు, అల్లం, వెల్లుల్లి పేస్టు- చెంచా చొప్పున, ధనియాల పొడి- రెండు చెంచాలు, జీలకర్ర పొడి - చెంచా, గరం మసాలా - చెంచా, పసుపు - అర చెంచా, కారం - అర చెంచా, ఉప్పు - తగినంత

తయారు చేసే విధానం : కడాయిలో చెంచా నెయ్యి వేసి కరిగించి జీడిపప్పూ, ఎండుద్రాక్ష వేయించుకుని పక్కకు పెట్టుకోవాలి. అదే కడాయిలో మరో రెండు చెంచాల నెయ్యి కరిగించి ఉల్లిపాయ ముక్కల్ని వేయించుకోవాలి. రెండు మూడు నిమిషాల తర్వాత అల్లం వెల్లుల్లి పేస్టు వేసుకోవాలి. అది కూడా వేగాక టొమాటో ముక్కలు వేసేయాలి. టొమాటో ముక్కలు మెత్తగా అయ్యాక ధనియాలపొడి, జీలకర్రపొడి, గరంమసాలా, తగినంత ఉప్పూ కారం, పసుపు వేయాలి. నెయ్యి పైకి తేలాక వంకాయల్ని వేసి, కొద్దిగా నీళ్లు చల్లి మూత పెట్టేయాలి. వంకాయలు మెత్తగా మగ్గి, కూర తయారయ్యాక జీడిపప్పూ ఎండుద్రాక్ష పలుకులు వేసి దింపేయాలి. అంతే నోరూరించే షాహీ బైంగన్ కూర తయారు. ఇది అన్నం కన్నా రొట్టెల్లోకి బాగుంటుంది.



దహీ బైంగన్



కావాల్సిన పదార్థాలు : గుండ్రటి వంకాయలు - ఎనిమిది, నూనె - పావు కప్పు కన్నా కొద్దిగా ఎక్కువగా, ఉప్పు - తగినంత, పెరుగు- రెండు కప్పులు, యాలకులు - నాలుగు, వాము - అర చెంచా, శొంఠి పొడి - అర చెంచా, కారం - రెండు చెంచాలు.

తయారు చేసే విధానం : ముందుగా పెరుగులో తగినంత ఉప్పు వేసి అది క్రీంలా మారే వరకూ గిలకొట్టి పెట్టుకోవాలి. కడాయిలో రెండు చెంచాలు తప్ప మిగిలిన నూనెను వేడిచేసి వంకాయల్ని వేయించుకుని తీసుకోవాలి. అదే కడాయిలో మిగిలిన నూనె వేడిచేసి వాము, యాలకులూ వేయించుకుని శొంఠిపొడీ, కారం వేసేసి స్టవ్ ఆపేయాలి. ఈ తాలింపును పెరుగులో వేసి ఆ గిన్నెను పొయ్యిమీద పెట్టాలి. నిమిషం తర్వాత వేయించిన వంకాయల్ని కూడా వేసేయాలి. స్టవ్ తగ్గించి మధ్యమధ్య కలిపుతూ ఐదారు నిమిషాల తర్వాత దింపేస్తే చాలు. ఈ కూర అన్నంలోకి చాలా బాగుంటుంది.

పులుసు కూర

కావాల్సిన పదార్థాలు : గుండ్రటి చిన్న వంకాయలు - అరకిలో, ఉల్లిపాయ ముక్కలు - అరకప్పు, ఉప్పు - తగినంత, సాంబారు పొడి - రెండున్నర చెంచాలు, చింతపండు - చిన్న నిమ్మకాయ సైజంత, బెల్లం - చెంచా, నూనె- పావుకప్పు, ఆవాలు - పావుచెంచా, మినప్పప్పు - చెంచా, సెనగపప్పు - రెండు చెంచాలు, కరివేపాకు - ఒక రెబ్బ, ఇంగువ - చిటికెడు.

తయారు చేసే విధానం : వంకాయల్ని ముక్కల్లా కాకుండా నాలుగు భాగాలుగా కోసుకుని నీళ్లల్లో వేసుకోవాలి. మరో గిన్నెలో సాంబారు పొడి, బెల్లం, ఉల్లిపాయ ముక్కలు, చెంచా చిక్కటి చింతపండు గుజ్జు, తగినంత ఉప్పు వేసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని వంకాయల్లో కూరాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసి వేడిచేసి మినప్పప్పు, సెనగపప్పూ, ఆవాలూ, ఇంగువా వేసివేయించాలి. తర్వాత కరివేపాకు కూడా వేయాలి. నిమిషమయ్యాక వంకాయల్ని కడాయిలో ఉంచాలి. మిగిలిన చింతపండు గుజ్జులో నీళ్లు పోసి రసంలా తీసుకోవాలి. అది పల్చగా, ఓ కప్పు వచ్చేలా తీసుకుని కడాయిలో వేసి మూత పెట్టేయాలి. దీనిని మధ్య మధ్యలో కలుపుకుంటూ వంకాయలు పూర్తిగా ఉడికి, కూర దగ్గరకు అయ్యాక దింపేయాలి.



గవర్నర్ ఏం చేస్తున్నారు?

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ శాసనసభ ఆమోదించిన ఎనిమిది బిల్లులను సుదీర్ఘకాలం పాటు ఆమోదించనందుకు గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌పై అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. రెండేండ్లుగా బిల్లులు ఎందుకు ఆమోదించలేదని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను ప్రశ్నించింది. గవర్నర్ మంగళవారం రాష్ట్రపతికి ఏడు బిల్లులను పంపినట్టు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగానే గవర్నర్‌పై ప్రధాన న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. "రెండేండ్లుగా గవర్నర్ ఏం చేస్తున్నారు? బిల్లులు ఎందుకు ఆపారు?. మీరు ఎక్కువ కాలం బిల్లులు ఉంచడానికి ఎలాంటి కారణం చెప్పలేరు. ఈ చర్యను కోర్టు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. ఈ వ్యవహారంలో కోర్టు జోక్యం చేసుకోవడంతో బిల్లులను రాష్ట్రపతికి పంపారు. చట్టాలను రూపొందించే శాసనసభల అధికారాల్లో జోక్యం చేసుకునే విధంగా గవర్నర్ అధికారాలను దుర్వినియోగం చేయరాదు. గవర్నర్‌కు రాజ్యాంగ బాధ్యత ఉంది. అది నెరవేరలేదని తెలితే కోర్టు జోక్యం చేసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే ప్రజలే మనల్ని అడుగుతారు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ అమోదించిన బిల్లులకు అంగీకారం తెలపకుండా గవర్నర్ ఉద్దేశపూర్వక జాప్యాన్ని సవాల్ చేస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం, బిల్లులపై గవర్నర్లు నిర్ణయాలు తీసుకునే విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలన్న డిమాండ్‌ను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు హామీ ఇచ్చింది.

గవర్నర్ తీరులో మార్పు రాకుంటే ఆదేశాలివ్వటానికి వెనుకాడం

గవర్నర్ తీరులో మార్పు రాకుంటే ఆదేశాలు జారీ చేసేందుకు వెనుకాడమని ధర్మాసనం హెచ్చరించింది. ప్రస్తుత పిటిషన్‌లో అలాంటి జోక్యమేమీ కుదరదు కాబట్టి పిటిషన్‌కు అవసరమైన సవరణలు సమర్పించాలని కేరళను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ చర్యను అటార్నీ జనరల్ తీవ్రంగా వ్యతిరేకించినా ఫలితం లేకుండా పోయింది. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా పనులు సాగడాన్ని కోర్టు అంగీకరించదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

గవర్నర్ ప్రతికూల వైఖరికి ప్రజలే బలిపశువులు: కేకే వేణుగోపాల్

కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాజ్యాంగ నిపుణుడు, మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ గట్టి వాదనలు వినిపించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఏళ్ల తరబడి నిలుపుదల చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అంతిమంగా గవర్నర్ ప్రతికూల వైఖరికి ప్రజలే బలిపశువులయ్యారని అన్నారు. నిబంధనలు పాటించకుండానే గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారని పేర్కొన్నారు. బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపడానికి గవర్నర్ ఎలాంటి కారణం చెప్పలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో మూడు బిల్లులు ఆర్డినెన్స్‌గా రాగానే గవర్నర్ సంతకం చేశారని తెలిపారు. మరో ఎనిమిది బిల్లులు గవర్నర్ పరిశీలనలో ఉన్నాయని అన్నారు. వీటిలో మనీ బిల్లు ఒకటి అని కేకే వేణుగోపాల్ వివరించారు. దీంతో వెంటనే మనీ బిల్లుపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్‌ను ఆదేశిస్తానని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని మధ్యంతర ఉత్తర్వుల్లో నమోదు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

వాతావరణ మార్పులపై నేతల చర్చలు

- గ్లోబల్ వార్మింగ్ అదుపే లక్ష్యం
- నేటి నుండే కాప్ 28 !

దుబాయ్ : ఈనాడు భూగోళం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సవాళ్లలో ఒకటైన గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను పరిష్కరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం నుండి రెండు వారాల పాటు ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న కాప్ 28 సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా 70వేల మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు. కాప్ 28 అంటే వాతావరణ మార్పులపై ఐక్యరాజ్య సమితి ఒప్పంద చట్రపరిధి (యుఎన్ఎఫ్‌సిసిసి)లోని పక్షాల 28వ సమావేశం. రియో సదస్సు జరిగి, యుఎన్ఎఫ్‌సిసిసి ప్రారంభించిన మూడు దశాబ్దాల కాలంలో ప్రతి ఏటా ఈ పక్షాలన్నీ సమావేశమై వాతావరణ మార్పులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, లక్ష్యాలపై చర్చిస్తుంది.

ఆమెకు వేధింపులు

న్యూఢిల్లీ : ప్రపంచంలో మహిళకు భద్రత కరువైంది. ప్రాంతమేదైనా వారికి వేధింపులు మాత్రం తప్పటం లేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో దాదాపు ఒకరు తమ జీవితకాలంలో శారీరక, లైంగిక హింసను అనుభవిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) తెలిపింది.

డబ్ల్యూహెచ్‌ఓ సమాచారం ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 33 శాతం మంది మహిళలు శారీరక లేదా లైంగిక హింసకు గురవుతున్నారు. ఆగ్నేయాసియా ప్రాంతం (ఎస్ఈఏఆర్ఓ) ఈ విషయంలో రెండవ అత్యధికంగా ఉన్నది. డబ్ల్యూహెచ్‌ఓ ఎస్ఈఏఆర్ఓ ప్రాంతీయ డైరెక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్ మాట్లాడుతూ.. చాలా మంది మహిళలు తమతో నివసించే వ్యక్తులచే వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉన్నది. ఇందులో ఎక్కువ భాగం సన్నిహిత భాగస్వామి హింస రూపంలో ఉంటాయని ఆమె చెప్పారు.

మహిళలపై హింస, ముఖ్యంగా సన్నిహిత భాగస్వామి హింస, తక్షణ, దీర్ఘకాలికంగా తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగి ఉంటుంది. ఇవి గాయాలతో పాటు తీవ్రమైన శారీరక, మానసిక, లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్య సమస్యలను కలిగి ఉంటాయని హెచ్చరించారు.

2021లోనూ డబ్ల్యూహెచ్‌ఓ అదే సంఖ్యలను హైలైట్ చేస్తూ ఇదే విధమైన నివేదికను విడుదల చేసింది. గత దశాబ్ద కాలంగా ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని పేర్కొనటం గమనార్హం. ప్రభుత్వాలు, సంఘాలు, వ్యక్తుల ప్రయత్నాలతోనే ఈ హింసపై పోరాడగలమని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు.

2016లో ప్రచురించబడిన యూఎన్ ఉమెన్ నివేదిక ప్రకారం.. హింసను అనుభవించని స్త్రీల కంటే హింసను అనుభవించే మహిళలు 60 శాతం తక్కువ సంపాదిస్తారు. మహిళలపై హింసకు అయ్యే ఖర్చు ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)లో దాదాపు రెండు శాతం వరకు ఉంటుంది. ఇది కెనడా ఆర్థిక వ్యవస్థ పరిమాణం సుమారుగా 1.5 ట్రిలియన్లకు సమానం.

కాగా, భారత్‌లో 27 శాతం మంది మహిళలు మాత్రమే వర్క్ ఫోర్స్‌లో ఉన్నారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ది ఇండియన్ ఎకానమీ(సీఎంఐఈ) 2022లో కేవలం 10 శాతం మంది వర్కింగ్-వయస్సు గల భారతీయ మహిళలు ఉద్యోగాల కోసం వెతుకుతున్నారని తెలిపింది. అంటే దీని ప్రకారం.. 3.9 కోట్ల మంది మహిళలు మాత్రమే వర్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నారు. పురుషులలో ఇది 36.1 కోట్ల మందిగా ఉండటం గమనార్హం.

ఉన్నత విద్యలో ముస్లింలు వెనుకంజ

న్యూఢిల్లీ : భారతదేశంలో ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడంలో వెనుకబడుతున్నట్లు నివేదికలు స్పష్టం చేశాయి. ఏడాదికేడాదికి ఉన్నత విద్యను చదివే వారిసంఖ్య గణనీయంగా పడిపోతుందని ఇండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ)యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్ఈపీ) లు విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. 18-23 సంవత్సరాల వయస్సు గల ముస్లిం విద్యార్థుల విద్యపై విశ్లేషణ జరిపి సేకరించిన ఆధారాల ప్రకారం 2020-21లో గత ఏడాది కంటే 8.5 శాతం తగ్గింది. 2019-20లో 21 లక్షల మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్య కోసం దరఖాస్తు చేసుకోగా, 2020-21 నాటికి వారి సంఖ్య 19.21 లక్షలకు పడిపోయింది.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మాజీ ప్రొఫెసర్ అరుణ్ సి.మెహతా "భారతదేశంలో ముస్లిం విద్య స్థితి" అనే నివేదికను రూపొందించారు. 2016-17లో 17,39,218 మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యలో చేరగా, 2020-21 నాటికి వారి సంఖ్య 19,21,713కి పెరిగింది. అయితే 2019-20లో 21,00,860 మందికి చేరగా, 2020-21లో 19,21,713 మందికి పడిపోయింది. ఉన్నత విద్యలో షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగల కంటే ముస్లింలు వెనుకబడి ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న మొత్తం విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే ఉన్నత విద్యలో చేరిన ముస్లిం విద్యార్థుల శాతం కూడా స్వల్పంగా తగ్గింది, ఇది 2016-17లో 4.87 నుండి 2020-21లో 4.64కి పడిపోయింది. మొత్తం నమోదు చేసుకున్న 6.67 కోట్ల మంది ముస్లిం విద్యార్థులలో ఎగువ ప్రాథమిక స్థాయిలో (6-8వ తరగతి) దాదాపు 14.42శాతం ఉండగా, ద్వితీయ స్థాయిలో (9-10వ తరగతి) 12.62శాతం, ఉన్నత మాధ్యమిక స్థాయిలో (11-12వ తరగతి) స్వల్పంగా తగ్గి 10.76 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది.సెకండరీ లెవల్‌లో చేరిన ముస్లిం విద్యార్థుల్లో 18.64 శాతం మంది విద్యకు దూరమవుతున్నారని, మొత్తం విద్యార్థుల్లో వీరి డ్రాపౌట్ రేటు 12.6 శాతం కంటే ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. అస్సాం (29.52శాతం), పశ్చిమ బెంగాల్ (23.22 శాతం) ముస్లిం విద్యార్థులలో అధిక డ్రాపౌట్ రేటు నమోదు కాగా, జమ్మూ మరియు కాశ్మీర్‌లో 5.1 శాతం మరియు కేరళలో 11.91శాతం నమోదయ్యాయి."సమగ్ర విధానాలను అమలు చేయడం ద్వారా అంతరాలను తగ్గించడంలో , అందరికీ సమాన విద్యా అవకాశాలను అందించడంలో సహాయపడుతుంది" అని నివేదిక స్పష్టం చేసింది. తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు కావడంతో ఉన్నత విద్యకు ఖర్చును భరించలేకపోతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికి .. అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాల్సి వుందని పేర్కొంది. ముస్లిం విద్యార్థుల కోసం కేటాయించిన స్కాలర్‌షిప్‌లు, గ్రాంట్లు , ఆర్థిక సహాయ అవకాశాల సంఖ్యను గణనీయంగా పెంచాల్సి వుందని తెలిపింది. దీంతో అర్హులైన అధిక శాతం మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవకాశం కలుగుతుందని నివేదిక సూచించింది.

హరీశ్ తప్పుగా మాట్లాడితే...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుబంధు విషయంలో మంత్రి హరీశ్‌రావు తప్పుగా మాట్లాడినా.. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా ఆయనకే నోటీసులివ్వాలి..? ఆయనపైన్నే చర్యలు తీసుకోవాలి కదా...? అందుకు భిన్నంగా రైతుబంధును ఆపి, అన్నదాతలను శిక్షిస్తే ఎలా...?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ 88 సీట్లతో అధికారంలోకి రాబోతోందనీ, కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాత్రికేయులతో కేటీఆర్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పీసీసీ చీఫ్ రేవంత్ పోటీ చేసిన రెండు చోట్లా (కొడంగల్, కామారెడ్డి) ఓడిపోబోతున్నారని ఈ సందర్భంగా చెప్పారు. తన నియోజకవర్గమైన సిరిసిల్లలో ఎన్నిక చాలా క్లిష్టంగా ఉందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని విమర్శించారు. ఏ పార్టీకైనా అధికారంలోకి రావటానికి 51 శాతం ఓట్లు చాలని అన్నారు. రకరకాల కారణాల రీత్యా మిగతా 49 శాతం ఓట్లు పడకపోయినా ఫరవాలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ పార్టీ 51 శాతం ఓట్లతో అధికారంలోకి రాబోతున్నదని చెప్పారు. అనేక స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శించారు. అందుకే గోషా మహల్‌తోపాటు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్ బలహీన అభ్యర్థులను నిలబెట్టిందని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో రోడ్ షో చేపట్టిన రాహుల్ గాంధీ... పక్కనే ఉన్న గోషా మహల్‌కు ఎందుకు వెళ్లలేకపోయారని ప్రశ్నించారు. కరీంనగర్, కోరుట్లలో రాహుల్‌తోపాటు రేవంత్ కూడా ప్రచారం చేయలేదని గుర్తు చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి తాను విసిరిన సవాల్‌కు కాంగ్రెస్ నేతలెవ్వరూ ఇప్పటి వరకూ సమాధానం చెప్పలేదని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ తెలంగాణలో చేసిన ఎన్నికల ప్రచారమంతా... రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసమేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయినా గత ఎన్నికల్లో 108 సీట్లలో డిపాజిట్ కోల్పోయిన బీజేపీకి... ఈసారి 110 స్థానాల్లో ధరావతు గల్లంతు కానుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా సైలెంట్ ఓటు (తటస్థులు) బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉందనీ, హైదరాబాద్‌లో సైతం తమ పార్టీ గాలి వీయనుందని వివరించారు. మ్యానిఫెస్టోలు, గ్యారెంటీలు, హామీలపై కాకుండా తెలంగాణ ప్రజలకు కేసీఆర్‌పై విశ్వాసముందనీ, అదే ఈ ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించబోతోందని చెప్పారు. 'కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ ఉంది.. కానీ కాంగ్రెస్‌కు మాత్రం వ్యాక్సిన్ అనేదే లేదు...' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.



అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు


(మొదటిపేజి తరువాయి)

రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారంటీలను అమలు చేస్తామని ప్రమాణం చేసినట్టు తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామంటూ సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ప్రతి నెల రూ. 2,500, వంట గ్యాస్ రూ. 500లకే ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి హామీలు సోనియాగాంధీ ఇచ్చారని తెలిపారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, వరి పంటకు రూ. 500ల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ 5 లక్షలు, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్టు తెలిపారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ చేయూత పథకం కింద నెలకు రూ 4వేల పెన్షన్, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య బీమా లాంటి పథకాలను అమలు చేస్తామన్నారు.ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఈ ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేసిందన్నారు.

అడ్డుకున్న పోలీసులు

చార్మినార్ వద్దనున్న బాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. బుధవారం ఉదయం 10.30 గంటలకు కాంగ్రెస్ నాయకలతోపాటు కార్యకర్తలు, నాయకులు గాంధీభవన్‌కు తరలించారు. 144 సెక్షన్ ఉన్నందున గాంధీభవన్ నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దేవాలయానికి వెళ్లి పూజలు చేయడానికి అవకాశం ఇవ్వరా అంటూ పోలీసులను ప్రశ్నించారు. ఎక్కువ మంది ర్యాలీగా వెళ్లడానికి వీలులేదంటూ పోలీసులు వాదించారు. దీంతో పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం కొనసాగింది. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం బాగ్యలక్ష్మి దేవాలయానికి కాకుండా బిర్లా టెంపుల్, నాంపల్లి దర్గా వద్దకు వెళ్లేందుకు కొద్ది మందికి అవకాశం ఇచ్చారు.

పల్లెకు పోదాం..ఓటేద్దాం



(మొదటిపేజి తరువాయి)

వెళుతుంటాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మరో వెయ్యి అదనపు బస్సులను ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. అయినా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణీకుల రద్దీ కొనసాగుతూనే ఉంది.

కిక్కిరిసిన రహదారులు

గురువారం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవులు ప్రకటించడంతో సొంత కార్లు, ఇతర వాహనాలు ఉన్నవారు కూడా గ్రామాలకు బయల్దేరారు. ఒకేసారి కార్లు అన్ని రోడ్లపైకి రావడంతో నగరంలో పలు చోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహబూబ్ నగర్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్ జిల్లాలకు వెళ్లేందు బస్టాండ్లలో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉంది. ఫలితంగా విజయవాడ, బెంగుళూరు హైవేలతో పాటు రాజీవ్ రహదారిపై కిలోమీటర్ల కొద్ది వాహనాలు బారులు తీరాయి. కాగా హైదరాబాద్‌లో ఉన్న ఓటర్లకు ర్యాపిడో బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఓటర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రకటన విడుదల చేసింది. హైదరాబాదీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఓట్లు వేసేందుకు నగర వాసులు సొంతూళ్లకు వెళ్లిపోతుండటంతో భాగ్యనగరం బోసిపోయింది.



పోలింగ్ సామాగ్రి కేంద్రంలో వసతుల లేమీ..

ఇబ్రహీంపట్నంలో

2 వేల మంది సిబ్బంది..

- మూడు బాత్రూములు
- మహిళా ఉద్యోగుల ఇక్కట్లు
- ప్రమాదకరంగా విద్యుత్ కనెక్షన్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద కనీస వసతులు మరిచారు. సుమారు 2000 మంది ఉద్యోగులకు 3 మరుగుదొడ్లు మాత్రమే ఏర్పాటు చేశారు. వాటిలో రెండు మరుగుదొడ్లు పురుషులకు కేటాయించగా, ఒక్కటి మాత్రమే మహిళలకు కేటాయించారు. మహిళా ఉద్యోగులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళపల్లి సమీపంలో ఉన్న సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రికెట్ మైదానంలో ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2000 మందికి పైగా ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. వీరిలో సుమారు 200 మందికి పైగా పోలీసు సిబ్బంది ఉన్నారు. వీరిలో మహిళా కానిస్టేబుల్స్ ఉన్నారు. సుమారు 500 నుంచి 600 మందికి పైగా మహిళా ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. వీరందరికీ ఎన్నికల అధికారులు కనీస ఏర్పాట్లు చేయలేదు. ప్రధానంగా మహిళా ఉద్యోగులకు ఒకే మరుగుదొడ్డి కేటాయించడంతో ఇబ్బందులు పడ్డారు. బయట పరిసరాలకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే ఓ ఉద్యోగి సొమ్మసిల్లి పడిపోయాడు.

ప్రమాదకరంగా విద్యుత్ కనెక్షన్

పంపిణీ కేంద్రానికి అమర్చిన విద్యుత్ కనెక్షన్ ప్రమాదకరంగా ఉంది. అతుకుల కలెక్షన్లతో షాకు తలిగే ప్రమాదం పొంచి ఉంది. అతుకుల కనెక్షన్‌కు టేపును బిగించకుండా ప్లాస్టిక్ కవర్ చుట్టారు. ప్లాస్టిక్ కవర్ కాలి పొగలు వస్తుండటంతో పోలీసులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే నిర్వాహకులకు సమాచారం ఇచ్చినా లైట్‌గా తీసుకున్నారు.

భోజనం వసతులు అంతంతే..

ఎంతో దూరం నుంచి ఉదయం 10 గంటలకే ఎన్నికల సిబ్బంది పరికరాల పంపిణీ కేంద్రానికి చేరుకున్నారు. మధ్యాహ్నంలో పప్పు కర్రీ, ఎగ్ కర్రీ, మజ్జిగ, సాంబార్ ఏర్పాటు చేసినా సంగం మందికే సరిపోయింది. మిగతావారు పప్పుతోనే సరిపుచ్చుకున్నారు. దీంతో ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు.

ఇక్కడ 4 గంటల వరకే పోలింగ్

సమస్యాత్మక ప్రాంతాల్లో..



నవతెలంగాణ- కొత్తగూడెం

ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో సమస్యాత్మక నియోజకవర్గాలను గుర్తించింది. శుక్రవారం జరుగనున్న ఎన్నికల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని 13 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అవి సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాలు. మిగిలిన చోట ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. సమస్యాత్మక నియోజకవర్గాలపై పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. ఓటర్లు సమయాన్ని గుర్తించి నిర్దేశించిన సమయంలోనే ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు.

ఓటేసేందుకు అమెరికా నుంచి తెల్దారుపల్లికి..



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన యల్లంపల్లి సందీప్ అమెరికాలోని చికాగోలో ఉంటున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు తెల్దారుపల్లికి వచ్చాడు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. అమెరికాలో ఎన్నో ముఖ్యమైన పనులు ఉన్నా ఐదేండ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంత ఊరికి ప్రత్యేకంగా వచ్చినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సందీప్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సందీప్‌ను అభినందించారు.

మహిళల నిర్వహణ పోలింగ్ కేంద్రం

మోడల్ పోలింగ్ కేంద్రాలు రఘునాథపల్లి మండల గూడెం గ్రామంలో..



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అసెంబ్లీ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా ఎన్నికల కమిషన్ సరికొత్త విధానాలకు శ్రీకారం చుట్టింది. ఓటర్లను ఆకర్షించేలా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో 12మోడల్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. గత ఎన్నికల్లో మహిళలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా, ఈసారి యువత, దివ్యాంగులకు సైతం ఏర్పాటు చేస్తున్నారు. రఘునాథపల్లి మండలం గూడెం గ్రామంలో మహిళలే నిర్వహించే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఆయా కేటగిరీల్లో ఎక్కువ మంది ఓటర్లు కలిగిన కేంద్రాలను మోడల్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే ఆయా కేంద్రాల వివరాలను సిద్ధం చేసిన అధికార యంత్రాంగం మౌలిక వసతులు కల్పించి, ఆకర్షణీయమైన హంగులతో, సరికొత్త శైలితో ఓటరు నమోదు శాతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు ఆసక్తి చూపుతున్నారు.

ఓటర్ స్లిప్ ఇంకా అందలేదా?



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మీకు ఇంకా ఓటర్ స్లిప్ అందలేదా? మీరు ఓటు ఎక్కడ వేయాలో తెలియడం లేదా?, మీ చేతిలో ఓటర్ గుర్తింపు కార్డు ఉన్నా.. ఏం చేయాలో అర్థం కావడంలేదా? మీ పోలింగ్ సెంటర్ ఎక్కడుందో తెలియక కన్‌ఫ్యూజ్ అవుతున్నారా? అయితే ఆందోళన పడకండి. ఈ అంశాలు అవగాహన చేసుకోండి.. ముందుకు సాగిపోండి ఇలా..

నిజానికి ఎన్నికల ముందు ఓటర్లకు స్లిప్‌లు పంపిణీ చేయడం ఎన్నికల సంఘానికి చెందిన బ్లాక్ లెవల్ ఆఫీసర్(బీఎల్‌వో)ల పని. కానీ ఇప్పటిదాకా చాలా చోట్ల ఓటర్ స్లిప్‌ల పంపిణీ ఇంకా పూర్తికాలేదు. దీంతో సహజంగానే ఓటర్లు అయోమయానికి, ఆందోళనకు గురవుతుంటారు. ఏ ఓటింగ్ కేంద్రానికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమస్యలు ఉత్పన్నంకాకుండా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. అది ఎలాగో..చూడండి.

ఇలా చేయండి



ఓటర్ స్లిప్‌లు ఇంకా అధికారులు అందించకపోతే ఆన్‌లైన్ ద్వారా గానీ, మొబైల్ యాప్ ద్వారా గానీ, హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా గానీ, ఎస్ఎంఎస్ ద్వారా పొందడానికి ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది.

- అయినా మీకు ఓటర్ స్లిప్ అందకపోతే నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి చెక్ చేసుకోవచ్చు.
- పోలింగ్ కేంద్రంలో మీ పేరు ఉన్నట్టయితే గుర్తింపు కార్డు చూపించి ఓటు వేయొచ్చు

పై పద్ధతుల్లో ఓటర్ స్లిప్‌ను పొందవచ్చు. ఒకవేళ ఆ విధంగా కూడా రాకపోతే మాత్రం ఈ కింది పద్దతులను పాటించండి. మెసేజ్‌తో ఇలా..

- మీ చేతిలో ఫోన్ ఉంటే.. ఒక్క మెసేజ్‌తో పోలింగ్ బూత్ వివరాలను ఇంట్లో నుంచే తెలుసుకోవచ్చు. మీ దగ్గర గుర్తింపు కార్డు ఉంటే ఓ ఓటర్ నెంబర్ టైప్ చేసి 1950 లేదా 92117 28082 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పెడితే బూత్ వివరాలు వెంటనే వస్తాయి.

టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా..

ఎన్నికల సంఘం దగ్గర 24 గంటలూ పని చేసే టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంది. 1950కి ఫోన్ చేసి పోలింగ్ కేంద్రం, బూత్, నెంబర్, తదితర వివరాలు తెలుసుకోవచ్చు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.